ఆంధ్రప్రదేశ్

సంపుటి: 10 జనవరి, 1966

సంచిక : 3 పుష్యము - మాఘం 1887 శకం

ప్రధాన సంపాదకులు సంపాదకులు

వి. రామచంద్రరావు కప్పగంతుల లక్ష్మణశాస్త్రి

ఈ సంచికలో

నూతన సంవత్సర సందర్భాన

పాఠకులకు

ప్రధాన సంపాదకుల

శుభాకాంక్షలు

ముఖచిత్రం

విద్యుద్వల్లి లతో ద్గతాగ్నికుసుమం దృష్ట్వా భయోద్వేజితాం
బాలాం ప్రౌఢవధూయుగం కలయతే ప్రీత్యుత్సవైః దర్శనైః॥

—లతవంటి బాణసంచునుండి పుట్టిన అగ్నికుసుమమును చూచి భయోద్విగ్నురాలైన బాలికను, ప్రౌఢురాండ్రైన ఈ ఇరువురు కాంతలు ప్రీతిచేత వేడుకగొన్న చూపులతో ఆనందించుచు చూచుచున్నారు

మూడవ చిత్రం :

జయం జయపురస్యేదం గోపురం సూచయత్యలం,

—జయపురముయొక్క విజయసూచకముగా ఈ గోపురం మిక్కిలి శోభిల్లు చున్నది

నాల్గవ చిత్రం :

సువర్ణపుష్ప పృథివీజననీ రక్షణం పరం
తస్మై మ్మ వ్యర్థం చలం స్వర్ణం
త్యజ్యతాం భారతాత్మ జైః॥

సర్వదా బంగారమును పూచు మాతృభూమి రక్షణమే అన్నిటికన్న మించిన కర్తవ్యము దానికొరకు భారత పుత్రు లందరు నిరుపయోగము, అతిచంచలమునైన బంగారమును త్యాగము చేయవలెను

ఈ సంచికలోని రచయితల అభిప్రాయాలు ప్రభుత్వానికి సంబంధించినవి కావు



1965 కు వీడ్కోలు
1966 కు స్వాగతం

పందొమ్మిది వందల అరవై అయిదును గతంగాడిలో పిడిచి 1966 వ ప్రాంగణంలోకి అడుగు పెట్టబోతున్నాం మనం. అనేక విషయాలను బట్టిచూస్తే గడచిన సంవత్సరం మనకు చాలా ముఖ్యమైనది. మనకే కాదు, అనేక ప్రపంచరాజ్యాలకు కూడా అత్యంత ప్రధానమైనది. కొన్ని దేశాలు తమ కలల పంటను పండించుకున్నాయి. మరికొన్ని దేశాలు సంక్షోభానికి గురయ్యాయి. అందుకు సంబంధించిన కొన్ని ప్రత్యేక సంఘటనలను గూర్చి, విషయాలను గూర్చి యిక్కడ చర్చిద్దాం.

1959 లో రష్యా తొలిసారి విజయవంతంగా అంతరిక్షంలోకి 'లైకా'ను పంపి కొత్తచరిత్రను సృష్టించిననాటినుండీ అమెరికా, రష్యాలు రెండూ బాహ్య వాతావరణాన్ని జయించడానికి ఒక దానితో ఒకటి పోటీపడుతూ వస్తున్నాయి. తమ లక్ష్యసాధనలో యీ దేశాలు రెండూ అనేక అడ్డంకులను ఎప్పటికప్పుడు అధిగమించేంత ముందుకు వెళ్ళిపోయాయి. శాస్త్రీయ విజ్ఞానాన్ని అంతగా అవి అభివృద్ధి పరచుకుని విజయపరంపరలను పొందుతూ వస్తున్నాయి. అంతరిక్షంలోకి మనుషులతో వ్యోమనౌకను పంపి అనేక రోజులు పరిభ్రమణం చేయించి విజయవంతంగా దింపగల సమర్థతను సంతరించుకున్నాయి. అయితే 1965 జూన్ 17న మాత్రం అత్యద్భుతమైన వింత ఒకటి జరిగింది. సోవియట్ రష్యా పంపించిన వ్యోమనౌక వోస్టాడ్ II నుండి చోదకుడు బాహ్య వాతావరణంలోకి వచ్చి గాలిలో యీదగలిగాడు. ఆకాశంలో గంధర్వుడి మాదిరిగా తొలిసారి విహారం చెయ్యగలిగిన ఘనత అలెగ్జీ లియనోవ్‌కు దక్కింది. ఆ తర్వాత కొద్ది రోజులకు — అంటే 65 జూలై 3న — అమెరికా కూడా అత్యద్భుతమైన యీ విజయాన్ని సాధించగలిగింది. అమెరికా వ్యోమగామి జెమినీ IV నుండి బైటికి వచ్చి ఆకాశంలో తేలిఆడాడు.

చంద్రుడిని ఛేదించడంలో జరుగుతున్న కృషిలో యీ యిరు దేశాలూ అద్భుతాలను సృష్టిస్తున్నాయి. 1965 జూలై 31 న అమెరికా ప్రయోగించిన రేంజర్ VII వ్యోమనౌక చంద్రుడి ఉపరితలానికి అతి సన్నిహితంగా వెళ్ళి ఫొటో గ్రాఫులను తీసింది. 1959 లో రష్యాకూడా చంద్రుడి వెనుకవైపు భాగాన్ని ఫొటో తీయగలిగింది. ఇక తీసుకోవలసినచర్య — అక్కడ చంద్రుడి ఉపరితలం వాస్తవస్థితిగతులను గురించి పరిశోధించడం. ఈ రెండుదేశాలూ చంద్రుడికి సుమారు రెండున్నరలక్షల మైళ్ళ దూరంలో భూమిమీద తమతమ దేశాలనుండి వ్యోమనౌకలను చంద్రుడిమీద దిగేటందుకై పంపించాయి. ఈ ప్రయోగాలలో కొన్ని ప్రయత్నాలు విజయవంతమైనా యింకా అనేక విజయాలను సాధించాల్సివుంది. వైజ్ఞానికరంగంలో అద్వితీయ విజయాలుగా భాసిల్లగల మరికొన్ని విజయాలను సాధించవలసివుంది. వీరి ప్రయోగాలవల్ల తేలిన అంశం ఏమంటే చంద్రుడి ఉపరితలంమీద అనేక అడుగుల మందంగా ధూళి చేరివుందని, అయితే మానవ చోదిత వ్యోమనౌక అక్కడ సురక్షితంగా వాలడానికిగానీ, చంద్ర మండలాన్ని పరిశోధించడానికిగానీ వీరిప్రయత్నాలు యింతవరకు ఒక మార్గాన్ని స్పష్టీకరించకపోయినా యీ యిరుదేశాల శాస్త్ర వేత్తలూ తమ లక్ష్యసాధనకు అనవరతము కృషి కొనసాగిస్తూనే వున్నారు.

అద్భుత విజయాలు

భూగోళంచుట్టూ బయటివాతావరణంలో విడివిడిగా అతిశీఘ్రంగా పరిభ్రమిస్తోన్న రెండు వ్యోమనౌకల్ని ఒకటిగా జతచేర్చిన ఘనత అమెరికా యిటీవల సంపాదించుకుంది. ఈ విజయంలో ఒక ప్రత్యేకతవున్నది. ముందుముందు చంద్రమండలానికి గాని, మరో గ్రహానికిగాని ప్రయాణం తలపెట్టినప్పుడు వ్యోమగామి తన వ్యోమ

నౌకనుండి బయటికొచ్చి ఆ యా గ్రహాలను చేరి, ఆ తర్వాత వెనక్కువచ్చి వాతావరణంలోనే ఎప్పటికీ వుండిపోయి పరిభ్రమణలు చేయడంకన్న, మొదట తను విడిచిపెట్టిన నౌకను చేరుకోవడానికి యిది అవకాశం కలిగిస్తుంది

ఈ అద్భుత విజయాలకుతోడు 'ఎర్లీబర్డ్' అన్న కృత్రిమ గ్రహాన్ని ఆకాశంలోకి అమెరికా ప్రయోగించింది దీనివల్ల ప్రపంచంలోని ఏ ప్రాంతంలోని వార్తలనుగానీ, ఫొటోలనుగానీ గ్రహించి వాటిని మరే యితర ప్రాంతానికైనా పంపించడానికి వీలవుతుంది

బాహ్య వాతావరణాన్ని జయించాలన్న మానవ ఆశయసాధనకు 1965 ఒకవిధంగా మైలురాయి

ఒకవైపు మానవసమాజ సౌభాగ్యానికై యీ విధంగా గగనతలానికి కూడా మానవుడు దారుల్ని వేసుకొంటూ వుండగా మరోవైపు భూమిమీద తన ఆటవిక ప్రవృత్తినీ, ఈర్ష్యాసూయలనూ, పగా విద్వేషాలనూ, హింసా దౌర్జన్యాలనూ అరికట్టుకోలేక పోతున్నాడు మానవ మారణహోమం రగుల్కొంటోంది గత ఏడాది అనేక విప్లవాలు ప్రజ్వరిల్లాయి లాటిన్ అమెరికాలో, ఆల్జీరియాలో, ఇండోనేసియాలో — ఈ మాత్రం ఉదాహరణలు చాలు యు ఏ ఆర్.లో కూడా నాసర్‌ను పడద్రోయాలన్న ప్రయత్నం ఒకటి జరిగింది అయితే వీటిలో ఏవీ చాలావరకు ఫలించలేదు

వియత్నాం పరిస్థితి

వియత్నాంలో ఇప్పుడున్న దురదృష్టకర పరిస్థితిని గమనించండి ఈ పరిస్థితికి కారణం పైపేరాలో పేర్కొన్న విషయమే వియత్నాం చిన్నదేశం అది దురదృష్టవశాత్తూ, శక్తివంతమైన పొరుగువారి కబంధహస్తాల్లో చిక్కిపోయింది రెండుగా విభజించబడింది ఇలా విడదీయబడిన తర్వాతనన్నా యీ రెండు భాగాలూ సమైక్యభావంతో జీవించడంపోయి, ఒకదానితో ఒకటి పోరాటం కొనసాగిస్తూ, ఇప్పుడు మరీ విషాదకరమైన పరిస్థితుల్లో, దెబ్బలతో శోషపోయిన స్థితిలో వున్నాయి కనీసం 1966 అయినా శాంతిని నెలకొల్పుతుందేమో నని ఆశిద్దాం

ప్రపంచానికి ఇప్పుడు రొడీషియా సమస్య ఒక కొరకరాని కొయ్యగా తయారయ్యింది అల్పసంఖ్యాక శ్వేత జాతీయప్రభుత్వం ఆఫ్రికా ఖండాన్ని క్లిష్ట పరిస్థితుల్లోకి పడద్రోసి, వర్ణ సంఘర్షణని లేవనెత్తింది ఈ రొడీషియా సమస్యవల్ల భవిష్యత్తులో ఎలాంటి విషమపరిణామాలురానున్నవో ఊహించలేనంత శీఘ్రంగా అక్కడి పరిస్థితులు పరిణామ మందుతూ వస్తున్నాయి

అమెరికాలో జరిగిన సంఘటన దీనికి విరుద్ధం సువిశాల భూఖండమైన అమెరికా ప్రజాస్వామ్యానికి కట్టుబడి తమదేశంలోని నీగ్రోలకు పౌరహక్కుల్ని ప్రసాదించి తమ ప్రియతమ పుత్రుడైన అబ్రహాంలింకన్ కన్న కలలకు వాస్తవ రూపకల్పన చేసింది ఈలాంటి ఒక గొప్పవిషయం సంధికాలంలో జరుగుతున్నప్పుడు చెదురు చెదురుగా ఏవోకొన్ని ఎదురుదెబ్బలు తగలకపోవు తీవ్రంగా ప్రతిఘటించి కొద్దిపాటి రక్తపాతాన్ని సృష్టించిగాని అధికసంఖ్యాకులైన శ్వేతజాతీయులు నల్లవారికి హక్కులను ప్రసాదించలేదు అయితే నల్లవారు అపారమైన సహనాన్ని ప్రదర్శించారు కొత్తగా సంక్రమించిన హక్కులతో మత్తెక్కి ప్రవర్తించలేదు గాంధేయ సిద్ధాంతాన్ని అనుసరించి సహనాన్ని ప్రదర్శించారు వారి ఈచర్య మన విధానానికి ఒక గొప్ప విజయమేగాక ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో సంఘర్షణలు, విచ్ఛిన్నకరధోరణులు నెలకొన్నచోట సమస్యల శాంతియుత పరిష్కారానికూడా ఒకమార్గంగా భావించవచ్చు

వ్యోమతలంపై మానవుని విజయాన్ని ప్రకటించే కృషిలో రష్యా, అమెరికాలు ఆలస్యంగానైనా, తమతమ విభేదాలను విస్మరించి సన్నిహితంగా వస్తున్నారు శాంతియుత సహజీవనంపై రష్యా తన విశ్వాసాన్ని ప్రకటించింది ప్రపంచశాంతికి అంతరాయాన్ని గలిగిస్తున్నది చైనాయేగాని రష్యా కాదన్న సత్యాన్ని అమెరికా గుర్తించినట్టు కన్పిస్తున్నది. అభిప్రాయభేదాలను విస్మరించి ప్రపంచంలో శాంతిని ప్రతిష్ఠించి, బడుగుదేశాల అభివృద్ధికి కలిసి కృషిచేయడానికి యీ రెండు దేశాలకు ఎంత కాలంపడుతుందో మరి, పరిస్థితులు యీ విధంగా శాంతిపథంలోకి మళ్ళుతూవుండగా చైనా తన తొలిఅణ్వస్త్ర ప్రయోగాన్ని జరిపి యీ శాంతి యాత్రాగమనంలో అడ్డుపుల్ల వేసింది మారణ దారుణ అణ్వస్త్రాలూ, సైనిక పరికరాలూ, ఆయుధాలూకూడిన అపారసేనా వాహిని తమకు కలదన్న మత్తులో విర్రవీగి కుత్సితబుద్ధితో, మోసంతో, వంచనతో బలహీనదేశాలను బాధించేందుకు వీలయినన్ని ప్రయత్నాలు చేస్తోంది చైనా బహుశా చైనా ఉద్దేశ్యం ప్రపంచాన్ని అణుయుద్ధమారణహోమంలోకిపడదోయాలనిగాబోలు

క్లిష్టమైన సమస్య

ఇక మనగురించి మాట్లాడుకుందాం భారతదేశ చరిత్రలో 1965 చాలా క్లిష్టమైన సంవత్సరం స్వాతంత్ర్యాన్ని సాధించిన అనంతరం ప్రపంచంలోని యితరదేశాలన్నిటితోపాటు సామాన్యుని స్థాయిని పెంచాలనీ, శాంతి సౌభాగ్యాలు నెలకొనే జీవితాన్ని దేశంలో ప్రతిష్ఠించాలనీ మనం అనవరతమూ కృషిచేస్తూ వస్తున్నాం అంతవరకు మనదేశంలో అంతర్భాగంగా వుంటూవచ్చిన పాకిస్తాను, చైనా రహస్య చెలిమితో గత ఏప్రిలునెలలో మొదటిసారి కచ్‌లోని రాణ్ ప్రాంతంపై దురాక్రమణకు ఒడికట్టింది తిరిగి నాలుగునెలల తర్వాత ప్రశాంత కాశ్మీరు లోయలో భారీ ఎత్తున దురాక్రమణ చేసింది అటు చైనా, యిటు పాకిస్తానులు రెండూ మనపై దురాక్రమణకు తలపడ్డాయి అయితే మన ప్రియతమ ప్రధాని శ్రీ లాల్ బహదూర్‌జీ సమర్థవంతమైన నాయకత్వంక్రింద దేశం యావత్తూ ఒకటై నిలిచి, దురాక్రమణదారునికి చిరకాలం గుర్తుండిపోయే సమాధానంచెప్పింది మన సాయుధ దళాలు, వైమానికబలం చాలా సమర్థవంతంగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాయి శత్రువు కాలికి బుద్ధిచెప్పేట్టు చేశాయి అనేక విషమపరిస్థితులను ఎదుర్కొనికూడా మన బలాలు ప్రదర్శించిన

అపూర్వ ధైర్యస్థైర్యాలు ప్రపంచ సైనిక శ్రేణిలో అగ్రపీఠాన్ని వేశాయి మనకు నిజమైన మిత్రులెవరో, నిజమైన శత్రువులెవరో తెలుసుకోవడానికి యీ సంఘర్షణ చక్కటి అవకాశాన్ని కల్పించింది. ఒక కొత్త చైతన్యంతో పరిశుద్ధతతో పునరుజ్జీవితం పొందినట్టయ్యింది దేశం ఈనాడు దేశంలో అనన్యమైన సమైక్యత నెలకొనివున్నది దీనిని ప్రపంచంలోని ఏ శక్తీ విచ్ఛిన్నం చేయజాలదు శ్రీ లాల్‌బహదూర్‌జీ పూర్తి వ్యక్తిత్వం తేటతెల్లమై ప్రపంచప్రముఖవ్యక్తిగా భాసించారు

అగ్రరాజ్యాలు, ఐక్యరాజ్యసమితి జోక్యంవల్ల సంఘర్షణలు చల్లారాయి అయితే నిరంతరంగా 'పిండి' యుద్ధవిరమణ ఒప్పందాన్ని అతిక్రమించడంవల్ల యుద్ధవిరమణ కేవలం ఆటకాయితనంగా తయారయ్యింది పాకిస్తాను, చైనా – రెండూ రోజురోజుకూ మరింతగా యుద్ధధోరణిని వ్యక్తంచేస్తూ ఏ క్షణంలోనైనా మనపై వెన్నుపోటు పొడవాలని చూస్తున్నాయి చైనా–పాకిస్తాను ఒడంబడికలోని వాస్తవ స్థితిగతులను యిప్పుడిప్పుడు ప్రపంచ రాజ్యాలు గుర్తించ గలుగుతున్నాయి మన ప్రధాని నుడివినట్టు దేశం నిత్యజాగరూకతతో మెలగాలి నేడుగాని, భవిష్యత్తులోగాని ఏ క్షణంలోనైనా ఎదురు పడనున్న శత్రుముప్పును ఎదుర్కోవడానికి అప్రమత్తులమై వుండాలి మన స్వాతంత్ర్యానికి ఏలాంటి ప్రమాదమూ వాటిల్లకుండా మనం స్వయం శక్తినీ, స్వయం సమృద్ధినీ సాధించడానికి మనం మన సమైక్యతను, మన దృఢనిశ్చయాన్నీ అటువైపుగా మళ్ళించాలి

మనదేశంలో సంభవించిన మరో సంఘటన – విదేశీయ సహాయంలేకుండా మనవారు అయిదుసార్లు ఎవరెస్టు శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించడం అపూర్వమైన యీ సంఘటన ద్వారా వీరు ఒక కొత్త ప్రపంచ రికార్డునే స్థాపించారు ప్రపంచములోకెల్లా అత్యున్నతమైన యీ గిరిశిఖరాన్ని అధిరోహించడం– మానవ ప్రయత్నానికీ, ధైర్యానికీ, సాహసానికీ నిదర్శనం అయిదుసార్లు యీ సమున్నత శిఖరాన్ని మనవారు అధిరోహించారంటే మనవారి శక్తిసామర్థ్యాలు ఎట్టివో, ఏ పాళ్ళలో మన హృదయాలు నిర్మితమయ్యాయో అర్థం చేసుకోవచ్చు

ఘనవిజయాలు

ఇంకా సన్నిహితంగా – మన రాష్ట్రాన్నిగూర్చి–మాట్లాడదాం అభివృద్ధిపథంలో ముఖ్యమైన అనేక రంగాలలో మన రాష్ట్రం గత ఏడాది అనేకమయిన ఘన విజయాలను సాధించింది సింథటిక్ మందుల కర్మాగారం, భారీ విద్యుత్పరికరాల కర్మాగారం హెచ్ ఎం టి వంటి భారీ కర్మాగారాలు పైలట్ ప్లాంట్లతో గతఏడాది పనిచేయడం ప్రారంభించాయి రాష్ట్రం పారిశ్రామికీకరణవైపు పురోగమిస్తున్న యాత్రకు యివి నాందిపలికాయి ప్రయివేటురంగం క్రింద ఏర్పాటయిన ఇండియన్ డిటోనేటర్ల కర్మాగారం కూడా పని ప్రారంభించింది రామగుండంలోని విద్యుదుత్పాదక కేంద్రంలో 200 మె వా థర్మల్ పవర్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు, డా జయంతి ధర్మతేజతో చేసుకున్న ఒప్పందం కార్యాచరణలోకి దిగింది దీనిని కొత్తగూడెం బెల్టుతో జతపర్చడంతో యీ ప్రాంతం విద్యుదుత్పాదనకు కేంద్రస్థానమై వెలుగొందగలదు నెల్లూరులో 30 మె వా థర్మల్ స్టేషన్‌ను ప్రారంభించడం, నాగార్జునసాగర్ జలాలను గుర్రపు నాడాకారం మళ్ళింపు కాలువద్వారా మళ్ళించడం – యివి రాష్ట్రంలో ప్రగతికృషికి దర్పణాలు సికింద్రాబాదు ప్రధాన కార్యస్థానంగా, ఆంధ్రప్రదేశ్ అంతటినీ ఆవరిస్తూ ఒక దక్షిణకేంద్ర రైల్వేమండలాన్ని రైల్వే బోర్డు రూపొందించింది దీనితో ఆంధ్రప్రదేశ్ కన్న కలల్లో ఒకటి నెరవేరినట్టయ్యింది రాజమండ్రివద్ద గోదావరీనదిపై రైలువంతెన, రోడ్డు – రెండూగల రోడ్డు, రైలువంతెనను నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించింది దీని ప్రాముఖ్యతని గురించి నేను ప్రత్యేకంగా చెప్పపనిలేదు గత ఏడాది గోదావరిమీద భద్రాచలంలో ఒక రోడ్డువంతెనకు ప్రారంభోత్సవం జరుపబడింది దీని వల్ల ఇంతవరకూ సంబంధ బాంధవ్యాలు ఏర్పడని కొన్నికొన్ని ఏజన్సీప్రాంతాలకు నేరుగా రవాణా, వార్తా సౌకర్యాలను కలిగించడంతోపాటు భద్రాచలంలోని పుణ్యదేవాలయానికి భక్తుల రాకపోకలకు ఒకమార్గాన్ని తెరచినట్టయ్యింది

పబ్లిక్‌రంగంక్రింద ఏర్పాటు చేయబడే అయిదవ ఉక్కు–ఫ్యాక్టరీకి స్థలాన్ని నిర్ణయించే నిమిత్తం ఏర్పాటుచేయబడిన ఆంగ్లో–అమెరికన్ పరిశీలక బృందం విశాఖను అనువైన స్థలంగా తేల్చి చెప్పడం–గత ఏడాది జరిగిన అత్యంత ప్రధానమైన సంఘటన ఈ కర్మాగారం అనేకవిధాల ప్రత్యేకతను గలిగివుంది రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పారిశ్రామిక అసమానత లోటును యీ కర్మాగారం భర్తీ చేస్తుందని నిస్సంశయంగా చెప్పవచ్చు ఆ పరిశీలక బృందం నివేదికను భారత ప్రభుత్వం మన్నించి అధికారికంగా ప్రకటించగలదని విశ్వసించవచ్చు

1965 మనకూ, మరికొన్ని దేశాలకూ కష్టకాలంక్రిందే లెక్క– అయితే మనిషి స్వతహాగా ఆశావాది కావున, రానున్న సంవత్సరం మనకూ, ప్రపంచ మానవాళికీ శాంతినీ, సౌభాగ్యాన్నీ ప్రసాదించగలదన్న కొండంత ఆశతో ఎదురు చూద్దాం

కొత్తసంవత్సర ప్రాంగణంలో అడుగుపెడుతున్న ఈ శుభ సమయంలో ఆంధ్రప్రదేశ్ పాఠకులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు అందజేస్తున్నాను.

భవదీయుడు,




ముఖ్యమంత్రి

నిమిషానికి

~~20,000~~ 22,000

కంటే

యెక్కువ సార్లు...



(కు మించి)

ఇపుడు ప్రతి నెల ~~సుమారు~~ తొంబై కోట్ల చార్మినార్ సిగరెట్లు అమ్మకమగుచున్నవి! అవును, నిజంగా ఇండియాలో ప్రజాదరణ పొందిన సిగరెట్ చార్మినారే—ఎక్కువగా కూడా! ఎందుచేత? ఎందుకనగా, చార్మినార్ యొక్క అసమానమైన సువాసన, అద్వితీయమైన రుచితో ఇతర సిగరెట్టేదియు పోటిరాదు. వజీరు సుల్తాను టుబాకో కంపెనీవారు దానిని యేవిధముగా చేయుచున్నారో తెలుసా! నాణ్యమైన పొగాకుతో, ప్రత్యేకమైన పద్ధతులతో, నిపుణులైనవారు ప్రావీణ్యతతో తయారు చేయుటవలననే! ఈ ఫేక్టరీ ఆగ్నేయాసియాలో చాలా పెద్దది.

ప్రవీణులు చార్మినార్ కోసం ప్రత్యేకంగా పండించిన నాణ్యమైన పొగాకును యెంచుకొనెదరు నేర్పరులైన పనివారు ఆకులను తీయుదురు. కాని జాలు లేబరేటరీలో ప్రతి పెండెను పరిశీలించెదరు. త్రిపక్వమొనరించిన పొగాకును నిపుణులు మిశ్రమం చేయుదురు తరువాత, ప్రత్యేకముగా చార్మినార్‌కు మాత్రమే నియమించబడిన అదనపు విధానము జరిపించెదరు అటు పిమ్మట, నిమిషానికి ~~20,000~~ (22,000) కు మించిన సిగరెట్లు కావలసి యున్న ఆగత్యమును పూరించేనిమిత్తం...అత్యంత వేగముగా సిగరెట్లను తయారుచేసే ఆటోమేటిక్ యంత్రాలలోనికి ఆ పొగాకునంతా పంపెదరు.

చార్మినార్ వంటిది వేరొకటి లేదు—భారతదేశంలో ఘనమైన సిగరెట్.

ది వజీరు సుల్తాను టుబాకో కంపెనీ లిమిటెడ్

భారతదేశమందు ఘనత వహించిన సిగరెట్ నిర్మాతలు!

CPWS-7-A B

ఆసియాలో శాంతి ఉంటేనే అంతర్జాతీయ శాంతి

— ప్రధానమంత్రి

ఆంధ్రప్రదేశ్‌లో రెండురోజులు పర్యటించడానికి విచ్చేసిన సందర్భంలో డిశంబరు 11న హైదరాబాదులోని ఫతే మైదానంలో బ్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఉపన్యసించారు అనేక కారణాలచేత యీ బహిరంగసభ అపూర్వమైనది బహిరంగ సభలో ప్రధాని ప్రసంగం వివరాలను యిక్కడ పొందుపరుస్తున్నాము

"ఇక్కడ నేను హిందీలో ప్రసంగించాలనుకుంటున్నాను ఇటీవల నేను మద్రాసు వెళ్ళినప్పుడు ఇంగ్లీషులో మాట్లాడక తప్పలేదు హైదరాబాదులోనయితే ఇంగ్లీషులో మాట్లాడాలనుకోవడం లేదు నేను ఉత్తర, దక్షిణాల సంగమస్థానం హైదరాబాదు అనేక అంశాల దృష్ట్యా హైదరాబాదుకు దేశంలో ప్రత్యేక స్థానం వున్నది వివిధ భాషలవారు, వివిధ మతాలవారు, వివిధ జీవన పద్ధతులకు చెందిన మనుషులు సమైక్యతతో కలిసి ఒక్కటిగా జీవిస్తున్న నగర మిది దేశంలో సమైక్యతకు చిహ్నం యీ నగరం, హైదరాబాదు ప్రజలను నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను "

"దేశంలో ఒకకొత్త చైతన్యాన్ని ఒకకొత్త వాతావరణాన్ని, ఒకకొత్త ఉత్సాహాన్ని కలిగించిన దేమిటి? ప్రజలలో ఒకకొత్త చైతన్యం ప్రభవించింది 1962లో చైనా మనపై దురాక్రమణ కావించింది మరో దురాక్రమణ మనపై కొనసాగనున్నదనీ, దానిని స్థిరసంకల్పంతో ఎదుర్కోవలసి వస్తుందన్న భావం నెలకొనడమే యిందుకు కారణం "

"మనపై పాకిస్తాను దురాక్రమణ చేసిందన్న సత్యాన్ని ఒక్క చైనా పాకిస్తానులుతప్ప మిగిలినవారంతా అంగీకరిస్తున్నారు మనమే పాకిస్తానుపై దురాక్రమణ చేస్తే కాశ్మీరులోకి చొచ్చుకొని వచ్చిన దుండగులవద్ద పాకిస్తాను ఆయుధాలు ఎందుకువున్నాయి? వారికి పాకిస్తాను సైనికాధికారుల శిక్షణ ఎందుకు వుంటుంది? తేలిగ్గా ప్రవేశించ వీలులేని ఛాంబ్ రంగంలోకి — మన టాంకుల్ని నడపడానికి కష్టపడవలసిన ఆ ఛాంబ్ రంగంలోకి — దురాక్రమణ ఉద్దేశంతో ఎందుకు మనం ప్రయత్నిస్తాం? ఆ ప్రదేశంలోకి పాకిస్తాను చాలా తేలిగ్గా ప్రవేశించగలదు మనం తేలిగ్గా పోరాడశక్యంకాని ప్రదేశంలోకి దుండగులను పంపేందుకుమనకేమైనా పిచ్చిపట్టిందా? ఐక్యరాజ్యసమితి పరిశీలక బృందం నాయకుడు జనరల్ నిమ్మో సమితి ప్రధాన కార్యదర్శికి పంపిన నివేదికలో పాకిస్తానే కాశ్మీరులోకి దుండగులను పంపించడం ద్వారానూ, ఛాంబ్‌రంగంలో సైన్యాన్ని టాంకుల్ని పంపడంద్వారానూ, దురాక్రమణకు పూనుకుంది అని తెలియజేశారు మనం దురాక్రమణ చేయలేదు కనీసం ఆఆలోచనైనా మనకులేదు "

1947–48లో పాకిస్తానుచేసిన దురాక్రమణను గూర్చి ప్రధాని ప్రస్తావించారు ఆ తర్వాత "ఎనిమిది, తొమ్మిది నెలల కిందట పాకిస్తాను మళ్ళీ కచ్ లోని రాణ్ ప్రాంతంపై దురాక్రమణ చేసింది అయినా మనం శాంతిమార్గాన్నే అంటిపెట్టికుని వున్నాం అయితే కచ్ యుద్ధవిరమణ ఒప్పందం జరిగిన నెలరోజుల్లోపలే మళ్ళీ పాకిస్తాను పెద్ద ఎత్తున దురాక్రమణకు పూనుకుంది పాకిస్తాను పన్నాగాలు స్పష్టంగా మనకుఅర్థమవుతూనే వున్నాయి బలప్రయోగంతో కాశ్మీరును కబళించి, ఆ తర్వాత కాశ్మీరుపై దాని ఆధిపత్యానికి మనం ఒప్పుకునేట్టు చేద్దామని పాకిస్తాను భావిస్తోంది ఈ పరిస్థితుల్లో లాహోరు, సియాల్‌కోట రంగాలలో, మన సైనికుల్ని ప్రవేశపెట్టవలసి వచ్చింది దురాక్రమణను నిరోధించడానికి ఆ చర్య తీసుకోక తప్పలేదు అది వినా మరో గత్యంతరం మనకు లేదు ఈ పరిస్థితిని చాలా దృఢచిత్తంతో ఎదుర్కొన్నాం పాకిస్తాను దురాక్రమణకు మనం చెప్పిన సమాధానం అంతా మెచ్చుకున్నారు ప్రపంచానికి మనపై గౌరవభావం కలిగింది మన ప్రజల నైతికస్థాయి పెరిగింది ఈ కారణం చేతనే నేను ఎక్కడకు వెళ్ళినా లక్షలాది ప్రజలు గుమిగూడుతున్నారు "

"అయితే యుద్ధవిరమణ జరిగింది కాని యిప్పటికీ యుద్ధవిరమణ ఒప్పందాన్ని అతిక్రమిస్తున్న సంఘటనలూ, దురాక్రమణలూ కొనసాగుతూనే వున్నాయి దీనివల్ల మన శాంతి కృషికి అంతరాయం ఏర్పడుతున్నది ఏమైనా మనపై ఎప్పుడు ఎక్కడ ఏ రూపంలో దురాక్రమణ జరిగినా దానిని ఎదుర్కొని తీరుతాం."

"నిజంగానే తాష్కెంట్ సమావేశాన్ని జరపాలని పాకిస్తాను హృదయపూర్వకంగా వాంఛిస్తూ వుంటే అది యుద్ధవిరమణ ఉల్లంఘనకు స్వస్తి చెప్పి, ఆ ఒప్పందానికి మనసావాచాకర్మణా కట్టుబడి వుండాలి ఒకవైపు పాకిస్తాను తుపాకులూ, మర తుపాకులూ మోగుతూ వుంటే మరోవైపు యీ చర్చలవల్ల ప్రయోజనం లేదు తాష్కెంట్‌కు వెళ్ళి, మన గౌరవానికి, హుందాకు భంగం వాటిల్లనిరీతిని ఒక పరిష్కారానికి రావటానికి నేను అంగీకరించాను అయితే ప్రస్తుత పరిస్థితులు చాలా విషమంగా వున్నాయి ఈ వాతావరణంలో సమస్యలు పరిష్కరించుకోవడం తేలికేమీ కాదు అక్కడకు వెళ్ళి, సమావేశమై, చర్చలు జరిపినంత మాత్రాన సమస్యలు పరిష్కరింపబడవు అటు పాకిస్తానూ యిటు మనమూ యిందుకు చాలా చిత్తశుద్ధితో, విశ్వాసంతో కృషిచేయాలి "

"మనకు సంబంధించినంతవరకు మనం స్పష్టంగా అన్ని విషయాలూ చెప్పాం రష్యా ప్రధాని కోసిగిన్‌కూ, ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శికీ, పాకిస్తాను అధ్యక్షుడికీ మన అభిప్రాయాలను స్పష్ట పరిచాము ఇవి ప్రాతిపదికగానే చర్చలు జరగవలసి వుంటుంది "

'శాంతికీ, సమస్యల పరిష్కారానికీ ఒకబాట వేయడం జరుగుతుందన్న విశ్వాసంతోనే నేను తాష్కెంట్ వెళ్తున్నాను ఇది సాధ్యంకాకపోతే మనమంతా దేశంలోని ప్రతి ఒక్కరూ, మనసైన్యమూ— చాలా స్థిరసంకల్పంతో, అచంచల విశ్వాసంతో, రానున్న పరిణామాలను ఎదుర్కోవడానికి సంసిద్ధులమై వుండాలి "

"మన జవాన్లు, అధికారులు – గాయపడి ఆసుపత్రులలో కోలుకుంటున్న వారితో సహా – వారంతా చాలా ఉత్సాహంగా కనిపించారు నిజానికి వారు ఏ యుద్ధాన్ని ఎదుర్కోవడానికైనా సరే కృతనిశ్చయులై వున్నారు దేశంకొరకు ఏ త్యాగాన్నయినా చేయడానికి సిద్ధంగా వున్నారు ఇది చాలా గొప్పవిషయం వారి యీ ఉన్నత నైతిక స్థాయిని నేను చాలా అభినందిస్తున్నాను ''

"సైన్యంలో చాలామంది మూడుపదుల వయసులోవారే 22–23 సం, 25–30 సంవత్సరాల గ్రూపులో వారే వారంతా టెక్నీషియన్లూ, జూనియర్ కమిషన్డ్ అధికారులు – వీరంతా దేశంలో యువకుల ఉత్సాహానికి ప్రతినిధులు దేశస్వాతంత్ర్య పరిరక్షణకై తమప్రాణాల్నే తృణప్రాయంగా అర్పించ సిద్ధంగా వున్న వీర కుమారులు "

"సైనికులు జాగరూకులై వున్నారన్నంత మాత్రంచేత మనకు ఏ బాధ్యతలూ లేవని అనుకోవడానికి వీలులేదు నిజానికి, మన రక్షణకృషిలో మనమీద గురుతరమైన బాధ్యతలున్నాయి విజయం ఎప్పుడూ మనదేనని భావించడం కూడా పొరపాటు "

"చైనా సైనికులు లోపలికి చొచ్చుకొని వచ్చి, ఆ తర్వాత వెనక్కు వెళ్ళిపోతున్నారు ఈ దాగుడుమూతలాటకు వారు ఎలాంటి ప్రాంతాన్ని ఎన్నుకున్నారో ' ఏమైనప్పటికీ అక్కడ చైనా ప్రమాదం పొంచివుంది పాకిస్తాను, చైనాలు రెండూ భుజాలు రాసుకు తిరగడం వల్ల మనశాంతి పరిరక్షణ, దేశరక్షణ కార్యక్రమాలు ఏమంత తేలికగా జరిగేవికావు యుద్ధతంత్ర దృష్ట్యా మనప్రభుత్వమూ, సైన్యమూ ఎప్పుడు, ఎక్కడ, ఏ విధంగా ఏదుర్కోవాలి అన్న అంశాలను నిర్ణయించినప్పుడు మనవిధానాలు సుస్పష్టంగా వుంటాయి చైనా ధ్యేయం ఏమైనప్పటికీ చైనా దురాక్రమణను మనం సహించేదిలేదు మళ్ళీ మనమీద చైనా దండెత్తితే మన ప్రాదేశిక సమగ్రతకు, స్వాతంత్ర్యానికి చైనావల్ల ప్రమాదంవాటిల్లనివ్వకుండా చేయడం ఎలాగో మనకు దృఢంగా తెలుసు "

"గతకొన్ని నెలలుగా చైనా కొనసాగిస్తున్న చర్యలను గురించీ, మనం చేస్తున్న ప్రయత్నాలను గురించీ ఒకసారి చైనా పునరాలోచించుకుంటే మంచిది చైనాకు వ్యతిరేకంగా మనమేమీ చేయలేదు మనం దురాక్రమణ చేస్తున్నామని నిందలు మోపుతోందిచైనా మనం చైనా భూభాగంలో కొన్ని కట్టడాలను నిర్మించామనీ, వాటిని తొలగించాలనీ మూడునెలల కిందట మనపై అభాండాలు వేసింది ఇదేదో చూద్దామని మనం చైనా భూభాగంలోకి అడుగుపెడితే అప్పుడు మనపై దురాక్రమణ ప్రయత్నాన్ని రుద్దవచ్చని చైనా అభిప్రాయం అందుకే మనం, ఆవిధంగా మనం నిర్మించామని చైనా చెప్పుతున్న నిర్మాణాలను చైనాయే ఎందుకు పడగొట్టకూడదని ప్రశ్నించాం అందుకు మా అభ్యంతరంకూడా లేదన్నాం. చైనామనకు అల్టిమేటం ఇచ్చింది వాళ్ళ ఎనభై గొర్రెల్నీ మనం ఎత్తుకుపోయామట, వాటిని వెంటనే తిరిగి అప్పగించాలట "

''అల్టిమేటం యివ్వడానికిగానీ, యుద్ధాన్ని రేకెత్తించడానికిగానిఇది ఒక కారణమేనా? స్నేహ పురస్సరంగా వాళ్ళు అడిగితే ఎనభైకాదు నూటఎనభై గొర్రెల్ని బహూకరించే వాళ్ళం "

ఇతరుల భూభాగంలో ఒక్క అంగుళమైనా భారతదేశానికి అక్కరలేదు. పొరుగు వారితో శాంతిగా మెలగడమే మనం వాంఛిస్తున్నాం అయితే చైనా, పాకిస్తానుదేశాల ధోరణులు మాత్రం ఇందుకు చాలా విరుద్ధంగా వున్నాయి సిద్ధాంత విషయకంగానూ, ప్రభుత్వ వ్యవస్థావిధానంలోనూ, దాని పద్ధతులు, కార్యక్రమాల్లోనూ ఒకదాని కొకటి పొసగక సాంప్రదాయంగా విభేదాలు ఉంటూ వస్తోన్న అమెరికా, రష్యాలు ఈనాడు శాంతియుత సహజీవనాన్ని విశ్వశిస్తున్నాయి అమెరికా, రష్యాలు రెండూ ప్రపంచశాంతినే కాంక్షిస్తున్నాయి ఈ విధంగా యివి రెండూ కలుసుకోవడం చాలా ఆనందదాయకం కాని పాకిస్తాను, చైనాలు మాత్రం బలప్రయోగాన్నే కాంక్షిస్తున్నాయి బలప్రయోగంద్వారా చైనా తన దాహాలను తీర్చుకోవాలని చూస్తుంటే, పాకిస్తాను, 'కాశ్మీరును మీరు విభజించి అప్పగించకపోతే, మా బలంతో దాన్ని స్వాధీనం చేసుకుంటాం," అంటోంది

"ఈనాడు ఆసియాకు కావలసిందల్లా శాంతి నెలకొనడమే ఆసియాలోని దేశాలు కొలది సంవత్సరాల క్రిందటే స్వాతంత్ర్యం పొందాయి చైనాకూడా బీదతనము, వినియోగ వస్తువుల కొరతవంటి సమస్యలను ఎదుర్కొంటున్నది పాకిస్తానూ, మనమూ కూడా అవే యిబ్బందులను ఎదుర్కొంటున్నాం ఈనాడు చైనా, భారతదేశం, పాకిస్తాను, మలేషియా, ఇండోనీషియా తదితర ఆసియాదేశాలకు ఇప్పుడు కావల

సిందల్లా శాంతీ, పొరుగురాజ్యాలతో సుహృద్భావమూను అయితే ఆసియాదేశాలు ఒకదానితో నొకటి పోట్లాడుకుంటూ, తమ తమ ఆర్థిక ప్రగతికి అంతరాయాలు కల్పించుకోవడం ఎందుకో నాకర్థంకాదు "

"ఆసియాదేశాలన్నీకలిసి ఒకచోటకూడి శాంతియుత మార్గంలో జీవించడం ఎలాగో ఆలోచించేరోజు వస్తుంది తన సిద్ధాంతాలను తాను ఏర్పరచుకోవడానికి చైనాకు స్వేచ్ఛ వుంది ఐతే వాటినిమనమీద బలవంతంగా రుద్దే అధికారం దానికిలేదు చైనాకేకాదు ఎవరికీలేదు అభిప్రాయభేదాలు ఎన్ని వున్నప్పటికీ ఆసియాదేశాల అభివృద్ధి దృష్ట్యా. శాంతి నెలకొనవలసిన అవసరం దృష్ట్యా తమతమ బాధ్యతలు ఎంతగొప్పవో గుర్తించి ఆసియా దేశాలన్నీ కలిసి సమావేశం కావాలి ఈనాడు ఆసియాలో శాంతి అంటే ప్రపంచములోనే శాంతి అన్నమాట ఈ ప్రాంతంలో చెలరేగే ఏ ఘర్షణైనా త్వరలోనే ప్రపంచసంఘర్షణక్రిందమారవచ్చు "

"మన ఆసియాదేశాల భుజస్కంధాలపై ముఖ్యంగా ఇండియా, చైనా పాకిస్తానులపైవారుశాంతితోను, సౌభ్రాతృత్వంతోనూ ప్రవర్తించవలసిన గురుతర బాధ్యత వున్నది మనం శాంతిని కాంక్షిస్తున్నా. మన ప్రాదేశిక సమగ్రతకూ స్వాతంత్ర్యానికీ భంగం వాటిల్లే యితరుల జోక్యాన్ని దేనినీ మనం సహించేదిలేదు ''

అంతకు ముందు ముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మనందరెడ్డి, ఉక్కుకర్మాగారాన్ని గురించి చేసిన ప్రస్తావన విషయంలో మాట్లాడుతూ "బ్రహ్మండమైన యీ సభలో సభికులకు నచ్చని విషయమేదైనా చెప్పడం చాలా కష్టమైన పనే ఈ విషయంలో గట్టిగా నేనేమీ చెప్పలేక పోయినా ముఖ్యమంత్రిగారి ఆశలు చిగురిస్తాయనే భావిద్దాం శ్రీ బ్రహ్మనందరెడ్డి మాటల ప్రభావం నామీద తప్పక వుండితీరుతుంది "

"ఈ ఉక్కు కర్మాగారం నెలకొల్పవలసిన స్థలం నిర్ణయం గురించి కొంత కాలంగా పరిశీలిస్తున్నాం దీనికి మరికొంత కాలం పట్టవచ్చు ఇంతపెద్ద దేశాన్ని దృష్టిలో వుంచుకుని అనేకానేక విషయాలను బట్టి ఒక నిర్ణయానికి రావలసివుంటుంది ఈ విషయమై కొంత ఆలస్యం జరిగింది అయితే ఒకనిర్ణయానికి రావడానికి యిక ఆట్టే ఆలస్యం అవుతుందనుకోను "

"విదేశీయ సహాయం నిలుపువల (విదేశ మారకద్రవ్యం కొరత)-ఇది మనకుసంబంధించిన విషయం దీని కారణంగా కొన్ని కర్మాగారాలలో ఉత్పత్తితగ్గింది మరికొన్ని కర్మాగారాలు అనుకున్నంతగా ఉత్పత్తి చేయలేకపోతున్నాయి విదేశీసహాయం వుంటేనూ, అదిలేకుంటేనూ మన ప్రణాళికల స్వరూప స్వభావాల్ని గూర్చి మనం ఊహించుకోవాలి చాలా పెద్దసమస్యనే మనం ఎదుర్కొంటున్నాం ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకునే ఒక నిర్ణయానికి రావలసివుంది "

"ఇప్పుడు నేను చెప్పగలిగేదల్లా ఒకటే. మీరు నిరుత్సాహపడవలసిన పనిగానీ, బాధపడవలసిన అవసరంగానిలేదు కాగా భవిష్యత్తుపై ఆశను నిలుపుకోవడం చాలామంచిది ఆంధ్ర ప్రదేశ్ ప్రజలంటేనూ, హైదరాబాదు పౌరులంటేను నాకు ప్రత్యేకమైన అభిమానం. మీ విషయంలో నేను చేయగలిగే దేమైనా నా అందుబాటులోవుంటే తప్పకుండా చేస్తాను.''

బంగారం విరాళాలు

"దేశంలో ఏరాష్ట్రమూ యివ్వనంత పెద్ద మొత్తం యీ రాష్ట్రంలో లభించింది" తిరుమల తిరుపతి దేవస్థానం తరఫున 1 25 లక్షల గ్రాములబంగారం ప్రధానికి అందజేయ బడింది "ఏడుకొండలవాడు మరింత బంగారాన్ని యిస్తాడని నేను ఆశిస్తున్నాను ఆయన యివ్వకపోయినా నేనే వెళ్ళి అడుగుతాను'' అన్నారు నవ్వుతూ ఇతర దేవాలయాలు కూడా దేశంకొరకు మరింతగా బంగారాన్నిపెట్టుబడి పెట్టాలని అన్నారు

హైదరాబాదులో నిజాం బంగారు బాండ్లలో పెట్టుబడి పెట్టిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఇది (4 25 లక్షలగ్రాములు) సుమారు 50 లక్షల రూపాయల విలువ చేస్తుందనీ, ఇందులో కొన్ని పురాతన మొహర్ నాణాలు కూడా ఉన్నాయనీ, అవి చాలా విలువచేస్తాయనీ అన్నారు


"ఈ నాణాలను కరిగించాలనుకోవడం లేదు విదేశాలలో వీటిని అమ్మి, తద్వారా ఎక్కువ విదేశీమారకాన్ని సంపాదించాలని చూస్తున్నాం అందుచేత యాభైలక్షల రూపాయలు ఖరీదుచేసే బంగారంవల్ల మనకు కోటిరూపాయల విలువగల విదేశీ మారకం లభిస్తుంది "

"దేశం స్వశక్తిమీద ఆధారపడడానికై ప్రతిఒక్కరు పొదుపుచేయాలని నేనువిజ్ఞప్తి చేస్తున్నాను స్వయంశక్తి అన్నదే నా నినాదం కొన్ని రోజులకో,కొన్ని నెలలకో సంబంధించిన విషయంకాదిది రానున్న పది సంవత్సరాలూ మనకు చాలా ముఖ్యమైనవి ప్రతిఒక్కరూ సంయమనంతో మాతృదేశ భక్తిని ప్రకటించుకొంటూ, దేశానికి అవసరమైన ఏ త్యాగానికైనా వెనుదీయరాదు "


ఈ సందర్భంలో, ప్రజలందరూ సమైక్యతతో ముఖ్యంగా హైదరాబాదు ప్రజలు మతసామరస్యాన్ని కాపాడుతూ వ్యవహరించాలనీ ప్రధాని విజ్ఞప్తిచేశారు

'జై జవాన్ - జై కిసాన్, జైహింద్' అన్న ప్రధాని నినాదాలను సభికులు ఉత్సాహంతో పునరుచ్చరించడంతో నాటి బహిరంగసభ ముగిసింది ★

జయగంటలు



నవంబరు 21న, రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ప్రత్యేక ఉత్సవంలో సైనిక బలాధిపతి జనరల్ జె.యన్. చౌధరీకి రాష్ట్రపతి 'పద్మవిభూషణ్' బహూకరించారు




వైమానిక బలాధిపతి ఏర్ మార్షల్ అర్జన్‌సింగ్‌కు రాష్ట్రపతి 'పద్మవిభూషణ్' బహూకరించారు



మాజీ భారత సైనికాధిపతి, సైప్రస్‌లోని ఐక్యరాజ్యసమితి శాంతిబలం కమాండరు జనరల్ కె. యస్. తిమ్మయ్య (59) డిసెంబరు 18న నికోసియాలో మరణించారు.

''వివిధ పదవులలో దేశానికి, అంతర్జాతీయ రంగానికి [illegible] ప్రశంసనీయంగా సేవచేశారు.''

—డాక్టర్ రాధాకృష్ణ.



బ్రిగేడియర్ ఆర్. డి. హీరా (మహావీర్ చక్ర), క్యాప్టెన్ బల్వంత్‌సింగ్–రెండవ గర్వాల్ రైఫిల్‌కు చెందిన స్వర్గీయ క్యాప్టెన్ చందర్‌నారాయణ్ సింగ్ తండ్రి (మహావీర్‌చక్ర, మరణానంతర బహూకృతి)



20వ లాన్సర్స్‌కు చెందిన మేజర్ భాస్కర్‌రాయ్; మేజర్ జనరల్ హర్‌క్రిషన్‌సిబాల్; (మహావీర్‌చక్ర)



మేజర్‌జనరల్ జోగిందర్‌సింగ్, (విశిష్ట సేవాపతకం – మొదటి తరగతి), గ్రూప్‌క్యాప్టెన్ జి.కె.కె. జాన్ (విశిష్ట సేవాపతకం – మొదటి తరగతి)



మేజర్‌జనరల్ గుర్‌బక్ష్‌సింగ్; బ్రిగేడియర్ ఖేమ్‌కరన్‌సింగ్; (మహావీర్ చక్ర)

ప్రత్యేక బహూమతి ప్రదానోత్సవం



మూడవ మహార్‌కుచెందిన లెఫ్టినెంట్ కల్నల్ గుర్బచన్స్ సింగ్‌సంఘా, వింగ్ కమాండర్ డబ్ల్యు. యమ్. గుడ్‌మన్ (మహావీర్ చక్ర)



గ్రూప్ కాప్టెన్ డబ్ల్యు. వి. ఏ. లాయడ్ (విశిష్ట సేవా పతకం — మొదటి తరగతి). మేజర్ జనరల్ రాజిందర్ సింగ్, యమ్. వి. సి; (బార్‌టు మహావీరచక్ర)




మూడవ జాట్‌కుచెందిన లెఫ్టినెంట్ కల్నల్ డెస్మాండ్ హెడ్ (మహావీరచక్ర), రెండవ సిఖ్‌కు చెందిన స్వర్గీయ లెఫ్టినెంట్ కల్నల్ యన్. యన్. ఖన్నా (మరణానంతర మహావీర్ చక్ర) సతీమణి శ్రీమతి సావిత్రిఖన్నా.




వింగ్ కమాండర్ పి. పి. సింగ్ (మహావీర్ చక్ర) జి. డి. పైలట్; స్క్వాడ్రన్‌లీడర్ పద్మనాభగౌతమ్ (మహావీరచక్ర) జి. డి. పైలట్.



నాలుగవ మద్రాసుకుచెందిన స్వర్గీయ లెఫ్టినెంట్ కల్నల్ హార్బచన్స్ లాల్ మెహతా (మరణానంతర మహావీర్ చక్ర) సతీమణి శ్రీమతి ఇంద్రామెహతా, మూడవ కావల్రీకి చెందిన లెఫ్టినెంట్ కల్నల్ సలీమ్ కాలెబ్ (మహావీర్ చక్ర).




నాలుగవ హార్స్‌కు చెందిన మేజర్ భూపిందర్‌సింగ్ (మహావీర్ చక్ర) సతీమణి శ్రీమతి సోహిందర్ కౌర్, మూడవ జాట్‌కు చెందిన మేజర్ అసారామ్ త్యాగి (మరణానంతర మహావీర్ చక్ర) సతీమణి శ్రీమతి కవితా త్యాగి.



మాచర్ల వరదల సందర్భాన ఉత్తమకృషి జరిపినందుకు గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారికి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ పట్టం థానుపిళ్ళె రాష్ట్ర రెడ్‌క్రాస్ సువర్ణ పతకాన్ని బహూకరించారు.


సాయుధ బలాలు చేసిన ప్రశంసనీయమైన సేవలకు పతాక దినంనాడు సమస్తజాతి కృతజ్ఞతాంజలిని సమర్పించింది.




పతాక దిన నిధికి గవర్నర్ విరాళం ఇచ్చారు




ఒక మహిళా క్యాడెట్ ముఖ్యమంత్రికి పతాకాన్ని సమర్పించుతున్న దృశ్యం




...బ్రిగేడియర్ జి. యమ్. సయాద్‌కు




డిసెంబర్ 7న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పతాక సమర్పణ



నవంబర్ 26న శాసన సభలో, శ్రీ ఆర్.పి. రావు రచించిన "ఆంధ్ర ఉక్కు" అను పుస్తకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు



డిసెంబరు 10న, మైసూరు నీటిపారుదల, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ ముఖ్యమంత్రిని కలుసుకున్నారు



నిజామాబాద్, డిచ్‌పల్లి లోని విక్టరీ కుష్ఠువ్యాధి వైద్యశాల స్వర్ణోత్సవాల సందర్భాన ఉపన్యసించుతున్న ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ పట్టం థాను పిళ్లే




డిసెంబరు 4 న శ్రీమతి యస్. నాగరత్నమ్మా సంజీవరెడ్డి 94.500 గ్రాముల బంగారాన్ని బంగారు బాండ్లలో, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదులో, మదుపు చేశారు.




డిసెంబర్ 6 న రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో భారతదేశం లోని బ్రిటిష్ డిప్యూటి హైకమిషనర్ శ్రీ సి. బి. హీత్‌కోట్_స్మిత్



డిసెంబరు 6న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో డిప్యూటి హైకమిషనర్



ముఖ్య మంత్రితో డిప్యూటి హైకమిషనర్



డిసెంబరు 6 న రిట్జ్ హోటల్‌లో జరిగిన ఒక విందులో ప్రసంగిస్తున్న డిప్యూటి హైకమిషనర్

భాగ్యచక్రం

ఆరెకపూడి కౌసల్యాదేవి

సీరియల్ నవల

3

"ఏమేవ్, అబ్బాయి దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది ఒక్క పొలికేక పెట్టాడు శ్రీపతి వంటింట్లో పనిచేసుకుంటూన్న భార్య లక్ష్మి, గదిలో చదువుకొంటూన్న జయశ్రీకూడ ఆత్రంగా పరుగెత్తుకొచ్చారు

"ఏం వ్రాశాడండీ? కులాసాగా వున్నాడా? ఇప్పటికి వాడు వెళ్ళి ఆరునెలలైంది ఒక్క ఉత్తరంలోనూ వస్తానన్న మాట వ్రాయడు ఇందులోనైనా వస్తూన్నట్లు వ్రాశాడా?" ప్రశ్నపరంపర కురిపించింది లక్ష్మి

"ఏమో, ఏం ఏడిశాడో' నువ్వే చదువుకో వాడక్కడికి వెళ్లాక యిది నలభై రెండో ఉత్తరం, చూస్తూనేవున్నాను, లెక్కపెడుతూనే వున్నాను అన్నీ నీకే వ్రాస్తాడేం? 'అయ్యో కనిపెంచిన తండ్రే — నన్నింతవాడిని చేశాడే,' అన్న విశ్వాసం ఏకోశాన్నైనా వుంటే ఒక్కటి — ఒక్కటంటే ఒక్క ఉత్తరమైనా నాకు వ్రాయడూ? తండ్రి చచ్చిపోయినట్టు అన్నీ తల్లికే రాసుకుంటాడే?" కోపంగా శ్రీపతి విసిరేసిన ఉత్తరం పోయి లక్ష్మి పాదాల చెంత పడింది

వంగి ఆ ఉత్తరంతీస్తూ లక్ష్మి అన్నది "మీ కుమారుడేగా? మీ పట్టుదల, అభిమానం వాడికిమాత్రం వుండవా? వాడు వెళ్ళేప్పుడూ యిదేవరస, తిట్టి తిట్టి పంపించినవాళ్ళకి వాడు మాత్రం ఏ ముఖంతో వ్రాస్తాడు?"

"అహాఁ, అలాగా?'' పౌరుషంగా చూచాడు శ్రీపతి "కోప్పడ్డానే అనుకో, అహఁ, పోనీ అనుకో ఏం, అంత మాత్రాన వాడి సొమ్మేం పోయింది? ఏం, తండ్రిని నాకామాత్రం అధికారం లేదంటావా?''

జయశ్రీనవ్వింది, ''నువ్వూ, అన్నయ్యా యిద్దరూ చిత్రమైన మనుషులే నాన్నా. ఊరికే మా ముందు అట్టహాసానికి అలా మాట్లాడుతారంతే అంత కోపమైతే మరి ప్రతి రోజూ అలా వీధి గుమ్మంలో కాపలావేసి ఉత్తరం కోసం ఎదురు చూస్తావెందుకూ? చిన్నన్నయ్య అసలే నిన్ను మించినవాడు, పై అడ్రస్ అయితే అమ్మ పేరట వ్రాస్తాడు కాని, ప్రతి ఉత్తరంలోనూ నాన్నగారికి క్షమాపణలూ, నమస్కారాలూ' వ్రాస్తున్నాడాలేదా?

"బాగా చెప్పావమ్మా,'' కూతుర్ని మెచ్చుకుంది లక్ష్మి పైపై పట్టుదలలేకాని అంతర్గతమైన ప్రేమలు ఏనాడూ తగ్గలేదు, వాడు వ్రాయకపోతే పోయె — చిన్నవాడు, పోనీ, ఈయన ఎప్పుడైనా స్వయంగా ఢిల్లీ ఒక్క ఉత్తరమైనా వ్రాశారా'"

దోషిలాగా మౌనంగా ఊరుకున్నాడు శ్రీపతి

''ఉండండి, ఇంతకూ ఉత్తరం చదవకుండా తర్కం పెట్టకున్నాం మనం," అంటూ లేఖ విప్పి చదువుతూనే జయశ్రీ

జరిగిన కథ

క్రొత్తగా వైద్యశాస్త్రపరీక్షలో ఉత్తీర్ణుడైన శ్రీనగేష్‌కు తన ఊరిలోనే వైద్యశాలను పెట్టి అక్కడి బీదప్రజలకు వైద్యసౌకర్యాలు కలిగించాలని ఉంటుంది యువకుడైన శ్రీనగేష్ ఆదర్శం అతని మామయ్య శ్రీపతికీ, కుమార్తె జయశ్రీకి నచ్చదు వారి ఉద్దేశంప్రకారం వైద్యవిద్యను ధనార్జనకే ఉపయోగించాలని ఈ అభిప్రాయ భేదంవల్ల శ్రీనగేష్ వివాహం ఆగిపోతుంది తన ఆదర్శంకోసం శ్రీనగేష్ ఒక వైద్యశాలను నిర్మిస్తాడు దీని ప్రారంభోత్సవంతరువాత శ్రీపతి కుటుంబమునకు, శ్రీనగేష్‌కు వాదన జరుగుతుంది కాలపరిస్థితులవలన శ్రీనగేష్ సైన్యంలో వైద్యాధికారిగా చేరుతాడు ఇతని ఆదర్శం భంగం అయిందని శ్రీపతి సంతోషిస్తాడు కాని ఆ శ్రీపతే, తన కుమారుడు శ్రీహరి సైన్యంలో ప్రవేశించుటకు తనని అనుమతి కోరగా చాల దుఃఖపడుతాడు శ్రీహరి సైన్యంలో చేరుటకు ఢిల్లీ వెళతాడు



ఆనందంతో గంతులు వేస్తూ నృత్యం ప్రారంభించింది.

"ఛ, చంటిపిల్లలాగ, ఎంత వయసు వచ్చినా ఇంతకూ ఉత్తరంలో ఏంవ్రాశాడే? లక్ష్మి కూతురిపై విసుక్కుంది

"అన్నయ్య త్వరలో అమెరికా వెళ్తాడటమ్మా. అమెరికా! విమానాలు నడపడంలో మంచి ట్రైనింగ్ అయ్యాడట!"

"ఆ!!!!" ఏదో మరణవార్త విన్నంత దిగులుతో సోఫాలో కూలబడిపోయాడు శ్రీపతి. ఉత్తరం తాను స్వయంగా తీసుకు చదువుకుని, తోక తెగిన కోతిలాగా చిందులు త్రొక్కడం ప్రారంభించాడు

"గవర్నమెంట్ స్వంతఖర్చుపై ట్రైనింగుకు పంపిస్తోందట, ఎక్కడికో ఎగిరిపోమ్మని వీడు ఎగిరిపోతున్నాడట దేశాలు తెగించి పెద్ద ఘనకార్యం చేస్తున్నట్టు వ్రాశాడు చచ్చేవెధవలు చస్తామని తయారౌతుంటే, పంపించే వాడికేం — హాయిగా పంపిస్తాడు, త్వరగా చావమని ఏదో ఉద్యోగము ఏడుస్తానని వెళ్ళిన వెధవ — మళ్ళీ విమానంలోకి ఎందుకు వెళ్ళినట్టు? విమానాల్లో పనిచేసేవాడు ఏ క్షణాన్నైనా ఠఫీమని చావవచ్చు."

"అవేం అపశకునం మాటలండీ, 'శుభమా'అని పెద్దలు దీవించేదట్టేపోయి?"

భార్యమాటలు అగ్నిలో ఆజ్యం పోసినంతపని చేశాయి శ్రీపతి విషయంలో. "ఛా నోర్మూయ్, అసలు నీ పెంపకం వల్లే వాడిలా తయారయ్యాడు. ప్రతిదానికీ నా మాట కాదని వెనకేసుకొచ్చావే!" అంతలో అతడి దృష్టి, ప్రక్కనే నిల్చున్న కుమార్తె జయశ్రీపై పడింది "ఇంకా చదివితే, నువ్వూ యిలాగే చెప్పిన మాట వినవు—ఇక చదువు మానెయ్యి ఆ కట్టించిన బిల్డింగ్ హాయిగా ఏ ఏడుకొండలవాడికో ధర్మసత్తరువుగా వ్రాసిపారేస్తాను

"విదేశాలు వెళ్తాడట విదేశాలు! విదేశాలు వెళ్ళినవాడి బుద్ధి తగలడడానికి ఒక్క ఘడియ చాలు, విమాన మెక్కినవాడి ఆయుష్షు మూడడానికి అయిదు నిమిషాలు చాలు చూస్తాను, వాడు ఎలా ఎక్కడికి వెళ్తాడో! లేకుంటే నా పేరు శ్రీపతేకాదు"

నాల్గురోజుల అనంతరం శ్రీహరి వచ్చేవరకూ అతడి ఆ దూకుడు అలా నిరాఘా

టంగా సాగిపోతూనేవున్నది

"స్వదేశంలోనే దూరానికి పంపడం యిష్టంలేని తండ్రికి విదేశాలు వెళ్తాన్నానని వ్రాయడంలోగల నీ సాహస మేమిటోయ్?'' శ్రీహరిని గుమ్మంలోనే నిలవేసి శ్రీపతి వేసిన మొదటిప్రశ్న అది

''అయ్యో, కాస్త లోపలికి రానివ్వండీ ఆదేం ప్రవర్తన వా డంతదూరాన్నుండి వస్తే?" భార్య లక్ష్మి కలగజేసుకుంది

"నువ్వు నోర్మూయ్ '' భార్యను కసురుకున్నాడు

"ఊరికే ఎగిరిపడకు నాన్నా. నేను చెప్పేది సాంతం విను " లోపలికి వచ్చి ఒక కుర్చీలో కూర్చుని బూట్లు విప్పుతూ నచ్చ జెప్పసాగాడు శ్రీపతి

"ఇండియా మొత్తంమీద సెలెక్టయిన ముగ్గురిలో నే నొకడిని నాన్నా ఇటువంటి అవకాశం లభించడం సామాన్యవిషయం కాదు ఇంతటి సదవకాశాన్ని విద్యావంతులూ, వివేకవంతులూ కాలదన్నుకోరు నేను ఎటువంటి చెడు అలవాట్లకూ లోబడనని ప్రమాణం చేస్తున్నాను ఆ ట్రెయినింగు పూర్తయివస్తే కొన్నివేలజీతంతో గొప్ప హోదాలో వుండవచ్చు "

"ఒరేయ్, ఏదో మూర్ఖుడికి చెప్పినట్టు నువ్వు నా కింతగా నచ్చజెప్ప నక్కరలేదు, అవన్నీ నాకూ తెల్సు కొన్నివేలజీతమంటే నేను ఆశతో ఒప్పుకోగల ననుకుంటున్నావేమో! నువ్వు బ్రహ్మాండమంతా తెచ్చినానెత్తిన పెడతానని అన్నా సరే అంగీకరించేదిలేదు విమానం_విదేశం_వినాశనానికి కారణాలు మనుష్యుల నాశనానికి మారణాయుధాలకంటె ప్రమాదకరమైన వవి "

''అలా తీర్మానం చేయకు నాన్నా " ఓర్పుగా, శాంతంగా అన్నాడు శ్రీహరి, తిరిగి నచ్చజెప్ప జూస్తూ "విదేశాలకు వెళ్ళి సురక్షితంగా తిరిగివచ్చినవా రెందరు లేరు?'' అంటూ ఉదాహరణాత్మకంగా చూపించాడు ''విమానా లెక్కకుండా వున్నవా రంతా చనిపోకుండా బ్రతికిలేరు, మృత్యువు ఆసన్నమైతే కులాసాగా నిక్షేపంగా నడుస్తూన్నవాడు నిమిషంలో ఎగిరిపోవచ్చు, హాయిగా తిని తిరుగుతున్నవాడు కూడా ఒక్క క్షణంలో చస్తాడు మనిషిని మృత్యువునుండి కాపాడడం ఎవరి తరమూ కాదు ''

అయినా శ్రీపతి మంకుపట్టు వదలలేదు "ఒరేయ్ ఒక్కటే చెప్తున్నాను విను నేను బ్రతికుండగా నా కొడుకు లెవరూ అంతంత దూరాలు వెళ్ళలేరు అంతగా మొండితనంగా వెళ్ళితే అక్కడ విమానం లేచే సమయానికే ఇక్కడ తండ్రి శవం కూడా లేవగలదు అంతే "

''నాన్నా!''

"ఇక నాన్నా లేదు, అమ్మా లేదు నీకు రేపటివరకూ టైమిచ్చాను, ఆలోచించుకో నామాట కాదని ఢిల్లీ ఉద్యోగానికి వెళ్ళితే వూరుకున్నట్టే యిప్పుడూ వూరుకుంటా ననుకున్నావేమో! అదివేరు, ఇదివేరు నువ్వలా విదేశాలకూ, నే నిలా వల్లకాటికీ ఒక్కసారే,'' అంటూనే అక్కడినుండి వడివడిగా నిష్క్రమించాడు శ్రీపతి

లక్ష్మి కుమారుని చేతులు పట్టుకుని ఘొల్లుమన్నది ''ఆయన అన్నంతపనీ చేసితీరే రకం నాయనా! నువ్వైనా కాస్త నీ పట్టుదల వదలిపెట్టు "

''అమ్మా!'' దీనంగా అన్నాడు శ్రీహరి ''నీ వంటి తల్లులందరికీ తల్లి అయిన తల్లి భారతి యిలాగే కన్నీరు కురిపిస్తున్నది నేడు ఎవరి బిడ్డలను వారు యింట క్షేమంగా దాచుకొని కన్నీరు తుడుచుకుంటారు మీరు కాని ఆ అమ్మ కన్నీరు తుడిచేవా రెవరు? ఆ పని మనమంతా స్త్రీ పురుషులందరూ చేయాలి లేనినాడు ఆ కన్నీటి కాల్వలలో మన మందరమూ, మన జాతి సమూలంగా కొట్టుకుపోయి, నామరూపాలు లేకుండా నశించిపోతాం పిరికిపందల మనే బిరుదును ప్రసాదించి, శత్రువులు యధేచ్ఛగా ఈ గడ్డపై తమ బావుటాల నెగరవేస్తారు దానికి మన మందరం తలవంచి బానిసత్వం చేయాలి చెప్పు ఏది మంచిదో? కొందరం నశించినా, జాతి, గడ్డ సుఖంగావుంటే అదే చాలు కదమ్మా? దేశం కోసం పాటుపడినవాడు బ్రతికినా మరణించినాకూడా యశస్వే మన నగేష్‌బావ చూడు_ ఆర్మీలో డాక్టరై ఎంత వన్నెకెక్కినదీ రోజూ నువ్వు దినపత్రికలలో చూడడంలేదా?''

''హుఁ! దేశం! దేశంకోసం ఉమ్మడిగా పాటుపడేవా శ్కొందరైనా వుంటారు, కాని ఒక్క కుటుంబంకోసం పాటుపడేవారూ కన్నీళ్ళు తుడిచేవారూ కన్నవారు తప్పితే ఇం కెవరుంటారయ్యా?'' కన్నీటితో ప్రశ్నించింది లక్ష్మి

''అయితే, అలాగే ప్రతీ తల్లీ తండ్రీ అనుకున్ననాడు?" ఎదురు ప్రశ్నించాడు శ్రీహరి,

''ఏమో నాయనా! అజ్ఞానురాలిని, నా యిల్లూ, నా పిల్లలూ, నా భర్తా మినహా మరోలోకం తెలియని యిల్లాల్ని, అహోరాత్రాలు కట్టుకున్నవారికోసం, కడుపున పుట్టినవారికోసం క్షేమం ఆకాంక్షిస్తూ సేవలు చేయడం మినహా నా కిం కేమీ తెలియదు ఏం చేస్తారో చెయ్యండి కుటుంబంలో నలుగురి నడుమా నలుగుతూ, నోరు మూసుకు అనుభవించడమే ఆడదాని వంతు,'' కన్ను వొత్తుకుంటూ, నిష్ఠురంగా అనేసి వెళ్ళిపోయిన తల్లి దెస చూస్తూ నిస్పృహాయంగా నిట్టూర్చాడు శ్రీహరి తనలో తాను అనుకున్నాడు 'అవును ఆమెమాటా నిజమే! భారతస్త్రీ లందరికీ ప్రతినిధిగా పల్కిన పల్కులు ఆమెవి!"

ఆ మర్నాడు ఉదయం ఖిన్నవదనంతో ఒకచోట కూర్చున్న కుమారుని అయిదారు నిమిషాలసేపు మౌనంగా తిలకించాడు శ్రీపతి "ఏం నిశ్చయించుకున్నావోయ్?" కడకు ప్రశ్నించాడు

మందస్వరంతో జవాబిచ్చాడు శ్రీహరి "నన్ను క్షమించు నాన్నా ఈ వయసులో మీకు చాలాబాధ కలిగించాను మీ అనుజ్ఞ లేనిదే ఎక్కడికీ వెళ్ళనని ప్రమాణం చేస్తున్నాను,'' కంఠం వణికింది

అది కలో నిజమో తెలియక చూపరులు అచేతనులే అయిపోయారు ఇక శ్రీపతి స్థితి వర్ణనాతీతం. ఆవేశానందోద్వేగాలతో కుమారుని ఆలింగనం చేసుకొని ఆనంద బాష్పాలు రాల్చాడు

"ఇంతతేలికగా నీ పట్టుదల వదలిపెడతావని అనుకోలేదు బాబూ !" అంటూ తల్లి శ్రీహరి చెంపలు నిమురుతూ కన్నీరు కార్చింది

"మారాలని నేనూ అనుకోలేదమ్మా కాని, తెల్లవారురూమున నా కొక భయంకర స్వప్నం వచ్చింది నన్నెవరో ఎక్కడికో బలవంతంగా లాక్కుపోతూన్నట్టూ, మీరంతా నాకోసం ఏడుస్తూన్నట్టూ – ఏమేమిటో వివరంగా చెప్పలేను అదే పలవరిస్తూ లేచాను మనస్సంతా పాడైపోయింది ఇందర్ని వుసురుబెట్టి వెళ్ళకపోతే నేమన్పించింది." అన్నాడు ప్రసన్నవదనంతోనే

"పోనీ నాయనా దైవం అనుగ్రహించాడు" ఆనందంతో కళ్లొత్తుకున్నది లక్ష్మి

"అబ్బే, పోవాలనుకుంటే మేంమాత్రం పోలేమట్రా. ఆమాత్రం సాహసించి ఎవరమైనా అమ్మా నాన్నలమీద గౌరవం వుంటే ఇలా ఇక్కడే కలసివుండిపోవడం." అన్నారు పెద్దవాళ్ళు శ్రీరాం, శ్రీనాథ్ లిద్దరూ

కాని ఆశాభంగంతో శ్రీహరి ముఖం ఎంతగా చిన్నబోయిందో ఎవరూ గమనించలేదు

ఆపూట భోజనాలవద్ద–"అయితే తమరి ఢిల్లీ ప్రయాణ మెప్పుడు?" అని హాస్యంగా అడిగాడు శ్రీపతి శ్రీహరిని

"మీరెప్పుడంటే అప్పుడే చెప్పానుగా–మీ కిష్టంలేనిచోటికి వెళ్ళనని?" శ్రీహరి సమాధానం

మనస్ఫూర్తిగా నిండుగా నవ్వాడు శ్రీపతి "వెళ్ళరా, వెళ్ళు అప్పుడేవో అన్నానని అదే పెట్టుకుంటావా మనస్సులో? ఢిల్లీ కేం? నిక్షేపంగా వెళ్ళు కాని ఉత్తరాలన్నీ మీ అమ్మ కేకాదు, నాకుకూడా వ్రాస్తూండు, ఒకటీ అరా నూ! ఊఁ?" భార్యనూ కుమారునీ మార్చి మార్చి చూచాడు

అందరూ నవ్వేశారు తేలికగా

"ఎంతసేపూ ఆ గొడవలేనా, కాస్త పిల్లల పెళ్ళిళ్ళమాట ఏమైనా తలపెట్టేదుందా?" తెచ్చిపెట్టుకున్న కోపంతో అన్నది లక్ష్మి

"ఉండు మరీ, అదీ చెప్తాను అయితే పిల్ల ఎలా వుండా లంటావోయ్?" అనడిగాడు కుమారుని

"అన్నయ్యకు అమెరికన్ లేడీ కావాలి నాన్నా," జయశ్రీ హాస్యంగా అన్నది

"ఏమైనా జయవంటి పెంకెపిల్లమాత్రం వద్దు బాబూ!" లక్ష్మి తీర్మానం

"అద్గదీ!" శ్రీహరి చెల్లెలి నెత్తిన ఒక్కటి మొట్టుతూ నవ్వేశాడు

ఇల్లు ఎప్పటిలాగా హాస ప్రతిహాసాలతో కళకళ లాడింది ఆసాయంత్రం తిరుగు ప్రయాణం పెట్టుకున్న శ్రీహరిని వద్దని వాదించాడు శ్రీపతి. "ఇక ఈసారి నిన్ను ఒంటిగా పంపదలుచుకోలేదు ఊళ్ళోనే ఒక మంచి సంబంధం వుంది ఈ మధ్యనే యిక్కడి కొచ్చారు"

వింటూన్నవారిలో పెద్దకొడుకు శ్రీరాం ప్రశ్నించాడు. "కట్నం ఎంతిస్తారు?"

శ్రీహరి చటుక్కున అన్నాడు "నాకు కట్నం ప్రధానం కాదు నాన్నా. చదువుకున్న పిల్ల కావాలి"

'అదంతా నాకు వదిలేయవోయ్ పిల్ల మెడిసిన్ చదువుతూంది, బంగారపు బొమ్మలాగుంటుంది. చాలా?" శ్రీపతి సూటిగా అడిగాడు

తృప్తిగా చిరునవ్వు నవ్వి ఊరుకున్నాడు శ్రీహరి

"అలా అసలు విషయం దాటవేస్తే ఎలాగా?" రెండవ కుమారుడు శ్రీనాథ్ కలుగజేసుకున్నాడు, "మీ పెద్దకోడళ్ళిద్దరూ లక్షలక్ష కట్నం తెచ్చారు, మరి మూడవ కోడలుకూడా ఇందు కేమాత్రమూ తీసిపోకూడదు తేడా వస్తే గౌరవం తగ్గుతుంది"

"కట్నం కోసం చూచుకుంటే సరైన పిల్ల దొరకదు, అదీగాక .. .."

"ఆగవోయ్," శ్రీహరి మాటలను మధ్యలోనే త్రుంచేశాడు తండ్రి శ్రీపతి "నీకు నచ్చవలసింది పిల్లా, పిల్ల విద్యా, అంతే మరి నువ్వు పైవాటిలో కలుగజేసుకోకూడదు పిల్లల యిష్టాలు పిల్లలవి–తీర్చవలసిందే పెద్దవాళ్ళ ఆనవాయితీలు పెద్దవాళ్ళవి కుఱ్ఱవాళ్ళజోక్యం అనవసరం మేం మాట్లాడుకోవాలి, నువ్విక యిక్కడి నుంచి వెళ్ళు." ఆజ్ఞాపించాడు

కిక్కురు మనకుండా తలవంచుకొని వెళ్ళిపోయాడు శ్రీహరి

శ్రీపతీ, పెద్దకుమారులూ సమాలోచనలు ప్రారంభించారు

"అబ్బాయిలూ, ఈ శ్రీపతి అంత వెఱ్ఱివాడు కాదోయ్ డబ్బుకూ ప్రాణాలకూ లంకె, పిల్ల ఎంత ఘనురాలైనా డబ్బు తూకంగా పడితేనే నేను మాట్లాడేది ఓడెబ్బయి అయిదువేలు చేసే పొలం పిల్ల పేరన వుండనేఉన్నది, ఆపై పాతికవేలూ రొక్కం యిస్తారు అదికాక ఆడబిడ్డ లాంఛనాలూ వగైరా దండిగానేవుంటాయి. మొత్తంమీద లక్షపైమాటే కాని తక్కువ కాదు"

బాగానే వుందికాని పొలం పిల్లపేర వెయ్యడ మేమిటి? ఖరాగా రొఖ్ఖం లక్ష మన చేతిలో పడవలసిందే పిల్లవాడి చదువు ఖర్చు, ఆసుపత్రి పెట్టుబడీ–అన్నీ అందులోకూడ రావద్దా? పొలం అమ్మేసి పెళ్ళినాటికి డబ్బు ఖరాగా పూరాగా మనకు అందివ్వాలని కబురు చెయ్యండి" శ్రీరాం అన్నాడు

"అవును నాన్నా" శ్రీనాథ్ అన్నను బలపరచాడు "రొక్కంగా మనకు అంతా ముందే అందిపోవాలి మరి యిప్పుడు కట్నాలు పెళ్ళిసమయంలో ప్రత్యక్షంగా పుచ్చుకుంటే నేరంకదా! అకాస్త పెళ్ళి

కానిచ్చేసి తర్వాత యిస్తాం అదిగో యిదిగో అంటే మనం చేయగలిగే దేమీ వుండదు అదీకాక మనకు ప్రస్తుతం డబ్బు చాలా అవసరంకూడ మా కట్నాల డబ్బు, ఇంట్లో డబ్బు, పొలాల ఆదాయం అంతా వడ్డీవ్యాపారస్థుల దగ్గరా అక్కడా యిక్కడా వుంది ఇప్పుడు అంతా సిద్ధంగా మనకు ఒక్కసారి పోగుపడదు జయశ్రీ పెళ్ళి కుదిరితే దానికి లక్షో, పైనో యివ్వవలసి వుంటుందా? ఈ డబ్బు అలా రెడీగా దానికి కట్నంగా యిచ్చేయొచ్చు ''

''అవును అవన్నీ నేనూ ఆలోచించాను ఇప్పుడే ఆ విషయం కబురు చేస్తాను, అన్నీ కుదిరితే లగ్నాలు పైవారంలోనే వున్నాయి ఇవాళ వెళ్ళి పిల్లను చూచి వద్దాం ''

''వద్దు '' శ్రీనాధ్, శ్రీరాం లిద్దరూ ఒకేసారి అన్నారు "పెళ్ళిచూపు లంటూ మొదలు పెడితే – మనవా డసలే తలతిక్క వెధవ, ఏమైనా వంకలుపెట్టి చెడగొట్టినా చెడగొట్టగలడు లేదా, అవతల కూడా చదువుకున్న పిల్ల అంటున్నారు ఆవిడకు నచ్చకపోయినా చెడిపోతుంది మళ్ళీ మన కింత కట్నం యిచ్చేవాళ్ళు, మనకు తగ్గ వాళ్ళూ దొరకడం చాలా కష్టం కావలసిన డబ్బిచ్చేటప్పుడు ఎలా వుంటే ఏమిటి? ఏదో విధంగా మభ్యపెట్టేద్దాం, మనం డైరెక్టుగా పెళ్ళికే తరలివెళ్ళేది అంతే, అంతే ఈలోగా వాళ్ళిద్దరూ ఒకళ్ళ నొకళ్ళు చూచుకోవడమనేది జరగరాదు "

"అయితే ఉండండి, ఆలోచించ నివ్వండి '' శ్రీపతి కాస్సేపు ధ్యానముద్ర పట్టాడు "ఆఁ ఒక అయిడియా తోచింది," చిటికలేస్తూ అన్నాడు "ఆపిల్ల ఊళ్ళో లేదని చెప్పి మనవాడిని జోకొడదాం అబ్బాయి చూడక్కరలే దంటున్నాడనీ, ఎక్కడో ఏ రోడ్డుమీదో కాలేజీలోనో యిది వరకే చూశాడనీ వాళ్ళకు కబురంపుదాం ఎంతైనా ఆడపిల్లవాళ్ళు కదా! మగపెళ్ళి వారే కాదన్నది వాళ్ళు కావాలని పట్టు బట్టరుకదా ?"

''అద్భుతమైన అయిడియా అయితే యింతకూ పెళ్లికూతు రెవరు" ప్రశ్నించాడు శ్రీనాధ్

"ఇప్పటికా పెండ్లికూతురి వివరం అడగడం ?" విరగబడి నవ్వింది, అంతా వింటూన్న జయశ్రీ

"అవును అంతే మరి మనకు ముఖ్య విషయాలన్నీ అనుకూలపడితే – కాని, పిల్ల ఎవరైతే ఎందుకు? ఎవరు నాన్నా అమ్మాయి ?"

''అమ్మాయిపేరు శ్రీలక్ష్మి, రిటైర్డు జడ్జీ శ్రీనివాసరావుగారమ్మాయి ఈ పిల్లకాక మరోపిల్లా, పిల్లాడూ చిన్నవా ళ్ళున్నారు "

"ఓహో ! జడ్జీయా?" తలపంకించాడు "జడ్జీలతో, ప్లీడర్లతో అసలే జాగ్రత్తగా వుండాలి మనం తరలి వెళ్ళేముందే కట్నం రెండోకంటివాడికి తెలియకుండా మన యింటికి జేరాలని కబురంపండి,"

''ఓ! అయితే ఆ అమ్మాయి నాకుతెల్సు నాన్నా, నా క్లాస్‌మేటే ! కాని చాలా గర్వం, అహంకారం, మగవాళ్ళు కూడా జడుస్తారు ఆమెను చూచి "

పకపకా నవ్వాడు శ్రీరాం "ఎంతటి దానైనా పెళ్ళవ్వగానే మగవాడు అవలీలగా దార్లోకి తెస్తాడు అత్తవారింట్లో ఏ ఆడదానికైనా గర్వం, అహంకారం అవశ్యం అణగి పోవలసిందే అదో సమస్యకాదు మనకి "

అందరూ గర్వంగా నవ్వేసుకున్నారు

* * *

"కంగ్రాచ్యులేషన్సోయ్ చిన్న బావా, ఏమిటి యింత అర్జంటుగా పెళ్లి చేసేసు కుంటున్నావ్ ?" విడిదిలో కూర్చున్న శ్రీహరిని నవ్వుతూ పలుకరిస్తూ, ఉత్సాహంగా ప్రవేశించి కరచాలనం చేశాడు శ్రీనగేష్,

"చాలా సంతోషం బావా నువ్విలా రావడం నీకు సెలవు దొరుకుతుందో లేదో అనుకుని భయపడ్డాను " శ్రీహరి ఆనందంగా అన్నాడు

"అమ్మను చూడడానికి సెలవుమీద వచ్చాను, మళ్ళీ నాల్గురోజులలో వెళ్ళి పోవాలి అదృష్టవశాత్తు నీ పెళ్లి యిప్పుడే కలసి వచ్చింది అందుకే రాగలిగాను అయితే నువ్వూ మంచి ఉద్యోగంలో జేరావట ! నాకు చాలా సంతోషమైంది శక్త్యానుసారం యువతీ యువకులు దేశసేవ చేయ గలిగినప్పుడే జన్మలకు సార్థకతయ్యా."

అంతలో జయశ్రీ ప్రవేశించింది "ఓహో ! త్యాగమూర్తిగారా ? ఎప్పుడు రావడం ? ఏమిటి విశేషాలు ? ఎందరు ముఖ జోన్ముఖులను ఉద్ధరించి జీవం పోశారు ? ఎన్ని ఘనకార్యాలు చేసి దేశమాత నుద్ధరించారు ?" అంటూ తన మాటలకు తానే కిలకిలా నవ్వుకొంది,

శ్రీనగేష్ మాట్లాడలేదు చిరునవ్వుతో ఒక్కసారి ఆమెను నఖశిఖ పర్యంతం చూచి ఊరుకున్నాడు.

"ఏం బావా, మాట్లాడవేం ? లెక పల్లెటూరి ప్రాక్టీస్ నుంచీ ప్రగల్భాలనుంచీ పారిపోయినట్టే, ఆర్మీలోనుంచికూడా పారిపోయి వచ్చావా ?"

శ్రీనగేష్ ఆ చెణుకులకు తొణకలేదు నిరసనగా నవ్వి ఊరుకున్నాడు

"ఏం, కోపం వచ్చిందా ?" జయశ్రీ తిరిగి ప్రశ్నించింది

''లేదు, ఆరోజుకారోజు ఎదిగిపోతున్న నీ మేధాపరిజ్ఞానాలకు విస్తుపోతున్నాను!''

అందలి శ్లేషను గ్రహించి, తట్టుకొని జయశ్రీ తిరిగి మాట్లాడేలోగా శ్రీనగేష్ ప్రసంగధోరణిని మార్చివేశాడు శ్రీహరిని ఉద్దేశించి ''అయితే నువ్వు అఖండుడివే, మెడిసన్ చదివే పిల్లనే ఎంచుకున్నావ్, ఎలా పరిచయమైంది ? నీ క్లాస్‌మేటా, లేక జూనియరా ?"

శ్రీహరి ముఖం యిబ్బందిగా పెట్టాడు కొన్ని క్షణాలు ఏమీ చెప్పలేకపోయాడు కడకు సిగ్గిలుతూ చెప్పలేక చెప్పలేక

చెప్పాడు "ఏమీ కాదు, ఆ మాటకొస్తే అస లింతవరకూ నేను చూడలేదుకూడా పూర్తి అపరిచిత ఇది మా నాన్నకు నచ్చిన సంబంధమే నేను నాన్నను పొర పాటుగా అంచనా వేసుకున్నాను కాని, పాపం మంచివాడు! చిన్నవాళ్ళ కోర్కెలు తెలుసు!"

"హుఁ!" కనుబొమలు ముడివేస్తూ ఆలోచనా పూర్వకంగా, నిర్లక్ష్యంగా నవ్వాడు శ్రీనగేష్ "మీ నాన్నకు నచ్చిన సంబంధమంటే తెలుస్తూనే వుందిగా? బాగా కనకవర్షం కురిపించే కట్న — కన్యాదాతలన్నమాట! ఎంతేమిటి కట్నం?"

సమాధానం జయశ్రీ నుండి సగర్వ స్వరంతో వచ్చింది, "కట్నం, కానుకలూ మొత్తం లక్షపాతిక వేలు!"

"ఛఛఛ, శ్రీహరీ! నువ్వుకూడా యిలాగైపోయావేమిటోయ్? కట్నం దండిగా లభిస్తున్నదని, కన్యను కండ్లతో చూడనుకూడా చూడకుండా కళ్యాణానికి సిద్ధపడిపోయావన్నమాట! ఛ, ఎవరో అజ్ఞానులూ, మూర్ఖులూ చేస్తూన్న పనిని మనం — విద్యావంతులం, వివేకవంతులం కూడా చేయడమా?"

"బావా," జయశ్రీ కలుగజేసుకొంది "నీ నీతిపాఠాలు చూస్తే నాకు ఒళ్ళుమంట. ఇచ్చేవాళ్ళిస్తారు పుచ్చుకొనేవాళ్ళు పుచ్చుకొంటారు ఇందులో ఛీత్కరించుకోవలసిం దేముంది? ఇది అనాదిగా వస్తూన్నపద్ధతే"

"అవును కట్నం ఇచ్చి వరుడిని కొనుక్కోవడ మనేది నీ లాంటి చదువుకున్న ఆడదానికే అపసవ్యంగా—అక్రమంగా కన్పించనప్పుడు యిక ఎవ రేం చేయగలరు? ఆ పిల్లకూడా నీలాటిదేకాబోలు లేకుంటే అంత చదువుకుని ప్రయోజకురాలవ్వబోతున్న ఆమెకూడా యిలా కట్నమిచ్చి పెళ్ళి చేసుకోదు"

"ఈ నీతి పాఠాలన్నీ వల్లించడానికి బాగానే వుంటాయి కాని, బావగారూ—ఒక్క విషయం చెప్పండి — రేపు ఈ డాక్టరమ్మగారూ, డాక్టరుగారూ ప్రాక్టీస్ పెట్టడానికెంతడబ్బు కావాలి? కాస్త హోదాకు తగ్గట్టు బ్రతకడానికెంత వ్యయమౌతుంది? అమ్మాయి తెచ్చుకున్న డబ్బు తనకూ, తన భర్తకూ, తన సంసారానికే—అంతేనా? ఆమె ఎంత తెచ్చుకుంటే అంతా ఆమెకే సుఖం ఎంత తన కూతురైనా, పని కాస్తా జరిగిపోతే ఇక కుమార్తెకు ఏమీ యివ్వ బుద్ధికాదు కన్యాదాతకు భారం వదలిపోయిందని చేతులు దులుపుకుంటాడు అందుకే తప్పనిసరిగా ఈ పెళ్ళి సమయంలో వసూలు చేయమన్నారు స్త్రీ ధనం స్త్రీకే అందగా వుంటుంది ఏమీ తెచ్చుకోకుండా వచ్చి, రేపు అడుగడుగునా తన అవసరాలకు భర్తనూ, అత్తవారినీ ముష్టెత్తుతూ, వారిచేత లేదనిపించుకుంటూ, ఆత్మాభిమానం లేకుండా బ్రతకడంకంటె తన తండ్రి ధనం తాను చక్కగా తెచ్చుకోవడంలో ఎంత ఘనతా గౌరవా లున్నాయి ఆడదానికి!"

"నువ్వు చెప్పినవన్నీ నిజమే జయా, ఒకప్పుడు! కాని యిప్పుడు కాదు ఇన్ని తెలిసిన నీకు యిది మాత్రం తెలియదా? ఇప్పుడు ఆడపిల్లలకుకూడా ఆస్తిలో సమాన హక్కులు వచ్చాయికదా! ఎప్పుడైనా పుట్టింటిలో తమ వాటాను తాము నిక్కచ్చిగా పంచితెచ్చుకోవచ్చు కళ్యాణ సమయంలోనే నిక్కచ్చిగా కన్యాదాతనుంచి ముక్కుపిండి వసూలు జేయడం దేనికి? ఇది చాలా చెడు పద్ధతి"

"నిజమే బావ!" శ్రీహరి అన్నాడు "కాని ఎవరికోసమనో అడుగడుగునా కన్నవారితో కయ్యం మాడడం దేనికి చెప్పు మనం? శక్తివున్నవారే వియ్యమందుతారు, మధ్యన మన కెందుకు, పెద్దవాళ్ళూ పెద్దవాళ్ళూ చూచుకుంటారు నా ఉద్యోగ విషయంలోనే నాన్నతో పెద్ద దెబ్బలాట జరిగింది చాలా బాధపడ్డాను ఇక ఈ విషయంలో కూడా నేను కలుగజేసుకోవడం దేనికి? మన మేమీ ఎవరినీ నిర్బంధించడం లేదు శక్తివున్నవాళ్లే ఇస్తారు లేదా..."

"లేదు శ్రీహరీ' చాలా పొరబడుతున్నావ్ చదువుకున్న వాళ్ళం, యువకులం — మనమే ఇంత అజ్ఞానంతో అడ్డదిడ్డంగా వాదిస్తూంటే ఇక ప్రభుత్వం ఎన్ని ప్రణాళికలు వేసి ఏం ప్రయోజనం? అమ్మ బాగా వుండమని మంచి మాటలూ, నీతులూ, చెప్తుంది అందుకు ఏర్పాట్లు చేసింది కాని బిడ్డలు వినక కావాలని గోతిలో దిగితే ఏం చేయగలదు? అలా వుంది నేటి మన స్థితి, ప్రభుత్వం మనకు తల్లి, తండ్రి ప్రజా ప్రభుత్వం మనది. మనమే మరి యింత అజ్ఞానంతో వుంటే ప్రగతి ఎక్కడ? అన్నీ తెలిసుండీ, నువ్వు ప్రభుత్వోద్యోగివై వుండీ కళ్ళు మూసుకుని యిటువంటి పని చేయడం న్యాయమేనా?"

పకపకా నవ్వింది జయ "భేష్ బావా, నీ వాదన చాలా బాగుంది కాని ఏదీ చూపించు, 'నేను కట్నం తీసుకోలేదు, తీసుకోను, నా కుమారునికి కట్నం తీసుకోలేదు నా కుమార్తెకు కట్నం యివ్వడం లేదు,' అని సగర్వంగా చెప్పగల ఒక్క ఉద్యోగిని చూపించు ఎక్కడయినా ప్రణాళికలకేం? ఎన్నయినా వేయవచ్చు, ఆచరించి చూపమను, చూద్దాం"

"సవాలు చెయ్యకు జయా డాక్టర్ చెప్పిన మందు వాడడమే రోగికి విధికాని, ప్రతిమందూ డాక్టర్‌కూడా మందు మ్రింగుతున్నాడా లేదా అని చూస్తే అది రోగికీ, వైద్యునికీకూడా అరిష్టమే ఔతుంది నేను చెప్తున్నానుకదా — ప్రజే ప్రభుత్వం, ప్రభుత్వమే ప్రజ అని' జాతి వర్గ కుల మత లింగభేదాలు లేకుండా బలహీనతలు సర్వసామాన్యంగా అందరినీఆవరించేవుంటాయి ప్రణాళికలు వేసిన వారూ, పాలకులూ అనుసరిస్తున్నారా — అంటే ఏమో? వారిలోనూ బలహీనతలు వుండవచ్చు లేదా వారు అనుసరిస్తూనే వుండవచ్చు ఎవరింట్లో వాళ్ళం కూర్చున్న మనకు ఎక్కడేం జరుగుతున్నదో ఏం తెలుస్తుంది?"

మాటలు స్పష్టం చేశాయి "పోనీలేవోయ్ బావా! మేం స్వార్థపరులం, వదిలేయి. మిగిలిన అందరూ – నీవంటి బుద్ధిమంతులు ప్రణాళికల ప్రకారం నడచుకొంటే సరిపోతుందిగా! సముద్రంలో ఒక్క నీటి బిందువులాగా మావంటి వాళ్ళలెఖ్ఖ ఏముంటుంది?"

శ్రీనగేష్ కూడా నిష్ఠురంగానే జవాబు చెప్పాడు "వెనకటి కో మహారాజు ప్రజలందర్నీ తలొక శేరు పాలూ తెమ్మంటే. 'అందరిలో తా నొక్కడు నీళ్ళు తీసుకెడితే ఏ'మనుకొన్నాడట ప్రతిప్రబుద్ధుడూ కడకు గంగాళం నిండా నీళ్లేకాని ఒక్క చుక్కైనా పాలుపడ్డ ఆనవాలు లేక రాజు విస్తుపోయాడట అలాగుంది. ఈనాటి మన ఆత్మవంచన. ఎవరిమట్టుకు వాళ్ళే తమకు మినహాయింపుగా ఆలోచించి సమయానుకూలంగా బ్రతికేస్తూంటే పూర్తిగా ఒక జాతికి జాతి, అనగా స్త్రీజాతే దెబ్బతింటోందన్న సంగతి గుర్తుంచుకో శ్రీహరీ అడిగిన కట్నాలిచ్చి పెళ్ళి చేసుకోలేని యువతులలాగే వుండిపోతున్నారు, నలుగురి విమర్శలకూ గురి ఔతూ నిగ్రహంలేని వాళ్లైతే నైతికంగా దిగజారిపోయి నానా చెత్తబ్రతుకూ బ్రతుకుతున్నారు ఇక ఇచ్చిచేసేవాళ్లు పూర్తిగా శక్తి వుండి ఆ కట్నాలిచ్చుకోవడంలేదు మూడువంతులమంది కేవలం పరిస్థితులకు తలఒగ్గి మాత్రమే

"బీదవాడికైనా చేసేద్దామనే రోజులు పోయాయి ఇప్పుడు వాడుకూడా ఏమున్నా లేకున్నా కట్నం విషయంలో తాటిచెట్టెక్కడము నేర్చుకున్నాడు ఎదిగిన పిల్లను కళ్ళెదుట త్రిప్పుకోలేక ఉన్నదంతా మూటగట్టి కట్నంరూపేణా యిచ్చేసుకుని, మిగిలిన పిల్లలకు తిన్ననైన చదువూ, తిండీ, గుడ్డాకూడా లేకుండా బాధపడే సంసారాలు అనేకం మూడోపెళ్ళివాడికి రెండోపెళ్ళివాడికీ నిక్షేపంలాంటి కన్యలను కట్టబెట్టి, బాధ్యత వదిలించుకునేవారు కొందరు! కోరికలు తీరని ఆ స్త్రీలు ఆ పైన అనేక విధంగా దిగజారిపోవటం, ముందు ముప్పు గడిస్తే తర్వాత ఎలాగో తీర్చుకోవచ్చనే ధీమాతో అప్పులతో పెళ్ళిళ్ళు చేసేసి, ఆ తర్వాత ఆ అప్పులు తీర్చలేక నగుబాట్లుపాలయ్యేవారూ, అభిమానంతో, బెంగతో దిగ్రుళ్ళి మరణించేవారూ ఎందరో! చూశావా, ఒక్కరి బాగుకై ఎందరు ఉసురు పడతారో!"

"మహాశయా, ఓ నమస్కారం!" విసుగ్గా లేచిపోయింది జయశ్రీ "ఎక్కడైనా ఓ పాఠశాల పెట్టుకుని ఈ నీతులన్నీ బోధించు అణాపైసా లేని ఓ బిచ్చగత్తెనెవర్నైనా ఉద్ధరించి వివాహం చేసుకొని లోకానికి ఆదర్శంగా నిలబడు అంతేకాని మా మీద ఈ నీతులన్నీ రుద్దకు, ఏదో సాధారణ మానవులం"

"పోనీలే, అర్థం కాని వాళ్ళకు అసలింతవరకూనైనా చెప్పి విసిగించటం నాదే బుద్ధి పొరపాటు"

అంతలో పెండ్లికుమారుడు మంగళస్నానాదికాలు కావించాలంటూ పౌరోహితులు ప్రవేశించి ఆదేశించడంతో పెండ్లికుమారునితోపాటు తప్పనిసరిగా అందరూ లేచి తమతమ పనులు చూచుకోవడంలో నిమగ్నులయ్యారు

* * *

కళ్యాణ ఘడియలు సమీపిస్తున్నాయి విడిదినుండి అట్టహాసంగా ఊరేగింపుతో బయల్దేరి, ఊరంతా బాణసంచాలతో ప్రతిధ్వనింపజేసి కన్యాదాత గృహానికి వచ్చాడు వరుడు శ్రీహరి కారునుండి సగౌరవంగా దింపి, లాంఛనప్రాయపు ఎదురుకోలలూ వగైరా తంతు ముగించినపిమ్మట కళ్యాణవేదికను సమీపిస్తూన్న శ్రీహరితోపాటు పందిరినిండా పరివేష్టితులై వున్న ఆహూతులందరూ, ఒక్కసారిగా వినవచ్చిన గర్జనతో ఉలికిపడి అటు చూచారు

"ఏమిటోయ్ ఈ ఊరేగింపూ. ఈ రావడమూను? ఎవడినడిగి వచ్చావ్?" రౌద్రమూర్తియై తాండవమాడుతున్న శ్రీపతిని చూచిన శ్రీహరికి వణకు పట్టుకుంది

"మేం లేకుండా అసలు ఊరేగింపుకెలా బయల్దేరావ్? ఏమిటీ స్వతంత్రం?" తండ్రికి మద్దత్తుగా నిప్పులు కురిపించారు శ్రీరామ్, శ్రీనాథ్‌లు శ్రీహరి విషయమేమిటో అర్థంగాక నిరుత్తరుడై నిలబడ్డాడు

"అయ్యా, ఇంకా చాలా తంతు జరగాలి, ముహూర్తం సమీపిస్తోంది పెండ్లికుమారుడిని పెండ్లిపీటలమీద కూర్చోబెట్టండి నాయనా ముందు కుడికాలు పెట్టు కుడికాలు"

"నోర్ముయ్యండి," భూన బోనాంతరాళాలు దద్దరిల్లేటట్టు ఉరిమాడు శ్రీపతి ముందుకు వస్తూన్న శ్రీహరి కుడిపాదం చలనరహితమైపోయింది.

"అయ్యా, ముహూర్తం" బ్రాహ్మణులు తిరిగి వివరించ ప్రయత్నించారు

"నోర్ముయ్యండి దాని అబ్బల్లాంటి ముహూర్తాలు యింకా అనేకం ఒరేయ్, నువ్వు తిరిగి తిన్నగా విడిదికి పో"

"నాన్నా!!" శ్రీహరి ఆశ్చర్యం

"నాన్నా లేదు అమ్మాలేదు పోరా పో ముందు యిక్కడ వ్యవహారం తేలాలి అంతవఱకూ పెళ్ళిలేదు ముహూర్తమూ లేదు"

పెండ్లికుమారిత కూడ వివాహవేదిక కడకు తీసుకురాబడింది సహజంగా వధువులందరూ వచ్చినట్లే అవనత వదనంతో వచ్చిన ఆమె, పందిట్లో జరుగుతూన్న గలభా విని, ఒక్కసారిగా సిగ్గునుత్రోసిరాజని, తలెత్తి పరిసరాలు పరీక్షగా పరికించింది

పెళ్ళిపీటకు అడుగు దూరంలో శిలాప్రతిమలా నిలబడి వున్నాడు పెండ్లికుమారుడు పెండ్లికుమార్తె తండ్రి శ్రీనివాసరావు వరుని తండ్రినీ అన్నలనూ చేతులు పట్టుకు బ్రతిమిలాడుతున్నాడు బంధువులూ, ఆహూతులూ కొందరు వేడుకగా, కొందరు జాలిగా, మరికొందరు నిర్లిప్తంగా తిల

కిస్తున్నారు దృశ్యాన్ని. క్షణకాలం అంతా అయోమయంగా కన్పట్టింది వధువు శ్రీలక్ష్మికి.

"పెద్ద మనుషుల మంటూ ఇదటయ్యా వ్యవహారం నడిపేపద్ధతి?" శ్రీపతి ఎగిరెగిరి పడ్తున్నాడు కన్యాదాతపై.

"ఏమిటి నాన్నగారూ అది?" మెల్లగా తండ్రిదగ్గఱకు వెళ్ళి ప్రశ్నించింది శ్రీలక్ష్మి. శ్రీనివాసరావు వదనంలో అనేక రంగులు మారాయి. సిగ్గు, బాధ, అవమానం, దుఃఖం అన్నీ ఒక్కసారిగా ఆయనలో మూర్తీభవించాయి. "ఏంలేదు తల్లీ, ఏంలేదు. నువ్వు లోపలికి వెళ్ళు." అన్నాడు దుఃఖభారమైన కంఠస్వరంతో.

కళకళలాడుతున్న కళ్యాణవేదిక వెలవెలబోతున్నా, కావలసిన కళ్యాణం అనుమాన సందిగ్ధాలకు లోనైనా, వియ్యమందవలసిన వ్యక్తులు కయ్యం రేపుతున్నా, సరస పరిస్థితులు విరసంలోకి దిగినా, చలించని చూపరులంతా, వధువు అలా ధీరమతియై తలెత్తి తండ్రిని ప్రశ్నించడంతో మాత్రం ఏదో జరగరాని మహా విడ్డూరం, విపరీతం జరిగినట్టు కళ్ళు కదలిస్తూ, నోరు వెళ్ళబెడుతూ, ప్రక్కవారి చెవులు కొరుకుతూ బాధపడిపోసాగారు.

ఇంకా కొందరు నిర్భయంగా, నిర్మొహమాటంగా పైకే మాటలు విసరసాగారు :

"ఛఛ. ఎంత సిగ్గులేనితనం! ఆడదానికి – అందునా పెళ్ళికూతురికి సిగ్గు సింగారంగాని. ఛ, ఖరోడాలాగా ఎలా తలెత్తి ధైర్యంగా మాట్లాడ్తూందో!'' ఒక ముత్తైదువ బుగ్గలు నొక్కుకుంది.

"మరే! ఎంత చదువుకుంటే మాత్రం అంత విరగబాటా? ఆడదికాదూ?'' ఒక నడివయస్కుడు ఉవాచ.

"ఓ ప్రక్కన పెళ్ళి అనుమానంలో పడింది. సిగ్గుపడి సగం చచ్చినట్టు ఏడవక తగుదునమ్మా అంటూ తలెత్తి ఎంత సిగ్గు లేకుండా మాట్లాడ్తూంది?" మరోయౌవనదశ దాటినవాడి ఆశ్చర్యంతో కూడిన రిమార్కు.

"ఛ, చదువుకున్న ఆడదంటే ఇందుకే అందరికీ అలుసు. తానెంతటిదైతే మాత్రం – అడదానికి అణకువ అందం!" మిడిమిడి జ్ఞానంతో మిడిసిపడే ఒక యువక రత్నం అమూల్యాభిప్రాయం అది.

"ఏం, చదువుకుంటే మాత్రం, చదువుకోకుంటే మాత్రం. ఆడపిల్ల ఏం తీసిపోయిందని అణిగిపడి వుండాలి?" ఇంకా ఈ లోకంలోని కుళ్ళు కృత్రిమాలూ, అసూయాద్వేషాలతో అంతగా పరిచయం లేని ఒక పదహారేళ్ళ అమాయిక బాలిక ఎదురుసవాలు అది!

అన్నీ విన్పించీ విన్పించనట్టే సరకు జేయకుండా నిలబడింది శ్రీలక్ష్మి. "విషయం ఏమిటో నాకు చెప్పండి నాన్నగారూ. ఎందుకు సందేహిస్తారు? నేనేమీ పసిపిల్లనూ, అజ్ఞానురాలినీకాను. ప్రాజ్ఞ వయస్కను, విద్యావతిని. ఎన్నో విషయాలలో మీకు ఆలోచనలు చెప్తున్నాను. మీనోటితో మీరే ఎన్నోసార్లు 'నాకు ఎదిగి అంది వచ్చిన కుమారుడు లేకపోయినా నువ్వే ఆ కొఱత తీరుస్తావు. నువ్వు నాకు కూతురివి కాదు కొడుకువే.' అన్నారు. అటువంటి నాకు, ఈనాడు పీటలవఱకూ వచ్చిన నా పెళ్ళికి ఈ రభస జరుగుతూన్న కారణమేమిటో తెల్సుకునే అర్హతలేదా?''

శ్రీనివాసరావు కరగిపోయాడు. కుమార్తెను అక్కున జేర్చుకుంటూ చెప్పలేక చెప్పాడు: "ఉందితల్లీ; అర్హత నీకువుంది, కాని నాకే తెలివియోగ్యతా లేవు. అన్నిటా నీ సహాయం తీసుకునే నేను, ఈ ముఖ్య విషయంలో మాత్రం నీ సలహా సంప్రదింపులు లేకుండా విషయం రహస్య గోపనంగా వుంచాను. అందుకే ఈ శిక్ష." ముఖం కొట్టుకున్నాడు.

అంతా చూస్తున్న శ్రీపతి అసహనంతో మండిపడ్డాడు: "ఏమిటయ్యా ఈ తాత్సారం? అవునో కాదో – ఒక్కముక్క చెప్తే మేం వుండేదో పోయేదో తేల్చుకుంటాం."

"ఏమిటి మామయ్యా విషయమేమిటి?" శ్రీనగేష్ కూడా రంగంలోకి దూకాడు.

"ఏమిటా?" క్రూరంగా చూచాడు శ్రీపతి, "చూడు ఈపెద్దమనిషి. మహా జిల్లా జడ్జీ చేశాడట. ఇలాగే చేశాడు కాబోలు! పెళ్ళికి ముందే లక్ష పాతికవేలూ రొఖ్ఖంగా తెచ్చి నాయింట్లో పెడతానన్నాడు. నమ్మాను. ఒక్క పాతిక మాత్రం యిచ్చాడు. మిగిలినది తరలివచ్చాక యిస్తాను, ఇంకా పొలం అమ్ముడుకాలేదు– అంటూ బ్రతిమాలాడు. అదీ నమ్మాను, వచ్చాం. తీరా వచ్చాక చూడూ – ''ఇంకా అమ్ముడు కాలేదు. తర్వాత యిస్తానూ,'' అంటున్నాడు, ఈ నక్కజిత్తులు నాకు తెలియవా? ఇంక తర్వాతేం యిస్తాడు?"

శ్రీనగేష్ నీళ్ళుకారిపోయాడు మాట్లాడలేక.

"ఆమాట నిజమే అబ్బాయిగారూ," శ్రీపతిచేతులు వదిలేసి శ్రీనివాసరావు, శ్రీనగేష్ చేతులు పట్టుకున్నాడు." మీరెవరో నాకు తెలియదుకాని ముఖ్యులులా గున్నారు, కాస్త మీరైనా నచ్చజెప్పండి బాబూ. పోనీ నోటు రాయించుకోమనండి. అంతే కాని రసాభాస చెయ్యొద్దు; ఆడపిల్ల బ్రతుకు నవ్వులపాలు చెయ్యొద్దు."


''హె, నోటెందుకండీ? నాలుక గీసుకోనా? మీరు డబ్బు సమకూర్చండీ, అన్నీ కుదిరితేనే మళ్ళీ తరలివస్తాం." అంటూ కంయ్యిన అరచాడు శ్రీరాం.

"అంతే. నడవరా శ్రీహరీ పోదాం," శ్రీపతి స్థిరంగా అంటూ అడుగు ముందుకు వేస్తూంటే, కదలనీయకుండా పట్టుకుని శ్రీనివాసరావు యింకా బ్రతిమాల్తూనేవున్నాడు.

"శ్రీనగేష్‌కు పరిస్థితి అంతా చాలా అసహ్యాకరంగా కన్పించింది. "ఛీ ఛీ, ఏమిటిరా శ్రీహరీ యిదంతా? ఇంత వ్యక్తిత్వం లేని అప్రయోజకుడివా నువ్వు? సరసంగా కావలసిన కళ్యాణానికి అడవి మూర్ఖులలాగా యింత రసాభాస చేసుకోవడానికి సిగ్గులేదా?'' (సశేషం)

ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానమంత్రి పర్యటన


బేగంపేట విమానాశ్రయంలో ఘన స్వాగతం



డిసెంబరు 11న ప్రధానమంత్రికి ముఖ్యమంత్రి సుస్వాగతం



విమానాశ్రయంలో శ్రీమతి లలితాశాస్త్రికి పూలదండలు వేస్తున్న హైదరాబాద్ మేయర్ శ్రీమతి సరోజినీదేవి పుల్లారెడ్డి



హెచ్. ఇ. హెచ్. ది హైదరాబాద్ నిజాంతో కరచాలనం చేస్తున్న ప్రధాన మంత్రి



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎన్. అనంతరామన్, ఐ.సి.యస్., ను ప్రధాన మంత్రికి ముఖ్యమంత్రి పరిచయంచేస్తున్నారు.




కారులో, విమానాశ్రయంలో, ప్రధాన మంత్రి

బంగారం విరాళాలలో
ఆంధ్రప్రదేశ్‌దే అగ్రస్థానం


ఇటీవల భారత-పాక్ సంఘర్షణ తరువాత ప్రధాన మంత్రి సందర్శించిన రాష్ట్రాలలో, బంగారం విరాళాల విషయంలోను, జాతీయ రక్షణకొరకు పెట్టుబడులలోను ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానం వహిస్తున్నది.




డిసెంబరు 11 న, బంగారం బాండ్లలో మదుపుకొరకు ఆంధ్ర ప్రదేశ్ దేవాలయాల కమిటీ ఆధ్వర్యాన రాజ్‌భవన్‌లో ప్రధానమంత్రికి బంగారం సమర్పించబడింది. ఎడమ ప్రక్కన పుష్పగిరి మఠంస్వామీజీ ఉన్నారు



ఫతేమైదానం బహిరంగసభలో ప్రధానమంత్రికి 1,25,000 గ్రాముల బంగారాన్ని సమర్పించుతున్న టి. టి. దేవస్థానం బోరు చైర్మన్ శ్రీ జి. జగన్నాధరాజు



హైదరాబాద్ సభలో ప్రధానమంత్రికి బంగారు ఆభరణాలను సమర్పించుతున్న సినిమానటుడు యస్. వి. రంగారావు




నాగార్జునసాగర్ ప్రాజెక్టు అధికారులు సేకరించిన బంగారం విజయ విహార్‌లో ప్రధానమంత్రికి సమర్పించబడింది






రాజమండ్రి పేపర్ మిల్లు మేనేజింగ్ డైరెక్టర్ సతీమణి శ్రీమతి సోమాని పేపర్ మిల్లు పక్షాన ప్రధానమంత్రికి బంగారం సమర్పించారు.




రాజమండ్రి పేపర్ మిల్లు బంగారం సమర్పించిన సందర్భాన ప్రసంగిస్తున్న ప్రధానమంత్రి.



ప్రజల మధ్యనుండి ఒక ఉత్సాహి ప్రధానమంత్రికి ఒక బంగారు కడియాన్ని సమర్పిస్తున్న దృశ్యం

పారిశ్రామిక ప్రగతిలో మరొక మైలురాయి


మన దేశంలోనె పెద్దయెత్తున విద్యుచ్ఛక్తి ఉత్పాదక యంత్ర సామగ్రిని ఉత్పత్తిచేయడానికి మనం జరుపుతున్న కృషిలో, చెకొస్లొవేకియా సహాయంతో నిర్మాణమవుతున్న రామచంద్రపురం భారీవిద్యుత్ పరికరాల విభాగానికి ప్రధానమంత్రి చేసిన ప్రారంభోత్సవము మైలురాయివంటిది.




డిశంబరు 11న రామచంద్రపురంలో భారీవిద్యుత్ పరికరాల విభాగానికి ప్రారంభోత్సవము చేయడానికి భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ ప్రాజెక్టుకు విచ్చేసిన ప్రధానమంత్రి. ప్రధానికి యిరువైపుల ముఖ్యమంత్రి, ప్రాజెక్టు చైర్మన్ శ్రీ డి. సి. బైజాల్ ఉన్నారు.



ఆ సందర్భంలో అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి కొత్త విభాగానికి ప్రారంభోత్సవం చేయవలసినదిగా ప్రధానమంత్రిని కోరారు.




"సత్వరంగా యంత్రాగారం రూపొందినందుకు సంతోషం. చెకొస్లొవేకియా సహాయానికి నా కృతజ్ఞతలు" – ప్రధానమంత్రి




ఆ సందర్భంలో చెకొస్లొవేకియా విదేశ వ్యాపార డిప్యూటి మంత్రి మిస్టర్ ఇ. మిసొవొస్కి మాట్లాడుతూ ప్రాజెక్టు సాంకేతిక వివరాలను విశదీకరించారు




చెకొస్లొవేకియా ప్రతినిధివర్గపు ఒక సభ్యుడు మాట్లాడుతున్న దృశ్యం



సభికులలోని ఒక దృశ్యం. చిత్రంలో చెకొస్లొవేకియా ప్రతినిధివర్గం సభ్యులుగూడా ఉన్నారు




భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లోని ఒక లోపలి దృశ్యం



ప్రధానమంత్రికి, ఆయన 62వ జన్మదినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని, 62 ఖండికలున్న "బహద్దుర్‌నామా" అను పద్యకావ్యం సమర్పించబడింది. ఈ పుస్తకం బుత్‌పుద్దాలా ఓరియంటల్ రిసర్చ్ ఇన్స్టిట్యూట్ చేత సంపుటీకరించబడింది

DA-65/449



మీ బంగారాన్ని మేము శుభ్రపరుస్తాము. దానిని 23.88 కారట్ల మేలిమి రూపంలోకి మేలిమి పరచి శుభ్రపరుస్తాము. మన పవిత్ర భారతదేశానికి సేవచేయడానికి దానిని 15 సంవత్సరములు వినియోగించిన పిమ్మట మీ బంగారాన్ని శుభ్రపరుస్తాము. సేవా వేదికపై పవిత్రీకృతముగావింపబడిన పిమ్మట మీ బంగారం మీకు, మేలిమి పరచబడి, మెరుగు పెట్టబడి, తిరిగి యివ్వబడుతుంది.

దేశానికి సేవ చేయండి–బంగారు బాండ్లు కొనండి

ఇంతకు పూర్వం ఎప్పుడూ మన దేశానికి బంగారంయొక్క అవసరం యింతగా కలగలేదు. మనకు విదేశీమారకపు కొరత చాల ఎక్కువగా ఉంది. ప్రభుత్వమువారి వద్ద ఎక్కువ బంగారం ఉందీ అంటే ఎక్కువ విదేశీ మారక ద్రవ్యం అన్నమాట. దేశ రక్షణ కొరకు, విదేశాల నుండి ఆహారాన్ని కొనడానికి, మన పరిశ్రమల కవసరమయిన యంత్రాంగాలను, ముడిసరకులను కొనడానికి బంగారం, మీ బంగారం మాకు అవసరం. మన దేశం, మన ఉద్యోగములు, మనజీవితములు కూడ, ప్రభుత్వము వారికి యిప్పుడు ఎక్కువ బంగారం దొరికేటట్లు చేస్తేనే భద్రంగా ఉంటాయి.

ఈ అత్యయిక పరిస్థితిలో మీ బంగారాన్ని దేశానికి అప్పుగా యివ్వమని ప్రభుత్వం మిమ్ములను అభ్యర్థిస్తోంది. మీ బంగారాన్ని అమ్మివేయమని కాని, ఊరకనే యిచ్చివేయమని కాని ప్రభుత్వం మిమ్ములను అడుగుటలేదు. మీరు బంగారాన్ని, బంగారు నగలను కాని, బంగారు కాసులనుకాని, యిచ్చినప్పుడు మీకు బంగారుబాండ్లు యివ్వబడుతాయి. బంగారాన్ని ప్రభుత్వం 23.88 కారట్ల రూపంలోకి మేలిమిపరుస్తుంది. (పాతనగలు 18 నుండి 22 కారట్ల మేలిమిలోనే ఉన్నాయి; కాసులు 22 కారట్ల బంగారముతో చేయబడ్డాయి). మేలిమి చేయబడ్డ బంగారపు తూకం బంగారు బాండ్లపై తెలియజేయబడుతుంది. 15 సంవత్సరముల తర్వాత ఈ మేలిమి బంగారమే మీకు యివ్వబడుతుంది. మీరు బంగారుబాండ్లకొరకు బంగారు ఆభరణములను యిచ్చిఉంటే, 15 సంవత్సరముల తరువాత మీకు యివ్వబడే బంగారాన్ని, ఎన్ని కారట్ల మేలిమిలోని ఆభరణములలోనికైనా మార్చుకొనవచ్చును.

మీరు బంగారు ఆభరణములను యిస్తే, ప్రభుత్వము మీకు నగలను చేయించుకొందుకయిన ఖర్చుల నిమిత్తము, 10 గ్రాముల మేలిమి బంగారానికి 3 రూ/- చొప్పున, బాండ్లతో యిస్తుంది. (ఒక తులం 11.66 గ్రాములు తూగుతుంది.) ప్రతి సంవత్సరము 10 గ్రాముల మేలిమి బంగారానికి 2 రూ/- చొప్పున ఆర్జిస్తారు. ఈ సొమ్ము రాబడి పన్నునుండి మినహాయించబడుతుంది. బంగారు బాండ్లకు సంపదపన్ను విధింపబడదు. బహుమతి పన్ను, ఎస్టేటు సుంకములనుండి కూడ యివి మినహాయింపబడుతాయి.

మీరు బంగారాన్ని యిచ్చినప్పుడు, మీరు దానిని ఎలా సంపాదించారో ఎవరూ ప్రశ్నించరు. రాబడి పన్ను చట్టము, స్వర్ణ నియంత్రణ విధానము, కస్టమ్స్ రెగ్యులేషన్సు క్రింద ఎట్టిచర్య తీసుకొనబడదు. బంగారంవలెనే, బంగారు బాండ్లను సెక్యూరిటీలుగా పెట్టి మీరు బ్యాంకులనుండి సొమ్మును తీసికొనవచ్చును.

బంగారు బాండ్లు బెంగుళూరు, బొంబాయి, కలకత్తా, మద్రాసు, నాగపూరు, న్యూ ఢిల్లీలలో ఉన్న రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాలలోను, స్టేటు బ్యాంకు యొక్క బ్రాంచీలలోను, దాని అనుబంధ బ్యాంకులలోను యివ్వబడుతాయి.

మీ బంగారాన్ని, బంగారు కాసులను, స్వర్ణ ఆభరణములను, బంగారు బాండ్లలోనికి మార్చుకొనండి. దేశానికి సేవ చేయడానికి మీ బంగారాన్ని యివ్వండి.

ఆర్థిక మంత్రాలయము, భారత ప్రభుత్వమువారిచే ప్రకటింపబడింది.

[illegible]

పంచతంత్రము

జరిగిన కథ

సంజీవకుని స్నేహముచే పింగళకుడు జ్ఞానశీలి ఆయెను కరటక దమనకులకు రాజానుగ్రహము వీగెను పొటేళ్ళ పోరాటమున నక్క చచ్చిన కథ - దేవశర్మ ఆషాఢభూతిచే మోసగింపబడిన కథ - కుంటయైన భార్య తన భర్తను మోసగించుట, మరొకర్తుక తన భర్తను వధ్యశిలకు పంపిన వివరములు తెల్పు కథలు చెప్పి దమనకుడు సాలెవాడు రాజకన్యయందు మన్మథ తాపమునకు గురియగుట నెరిగిన స్నేహితుడైన వడ్రంగివాని కొక కీలు గరుడపక్షిని నిర్మించి యిచ్చి దినదినము రాజాంతఃపురమున రాజకన్యను కలిసివచ్చునట్లు ఉపాయముచే నేర్పాటుచేసెను కడకు ఈ విషయము గుర్తులవల్ల నెరిగిన పరిచారికలు ఈ విషయము రాజుకు నివేదించిరి

రాజు అనేక విధములుగా చింతించి రహస్యముగా తన రాణితో ఇట్లనెను ,

రాజు దేవీ ! ఈ కంచుకులు చెప్పు మాటలను వినుము ఇదే సత్యమైనచో, ఇట్టి అపరాధము చేసినవాడు తప్పక వధ్యుడు కావలెను

దేవి ఆ మాటలు విని మిక్కిలి చింతాక్రాంతురాలై వెంటనే కన్యకాంతఃపురమునకు బోయి, పురుషసంపర్కచిహ్నములు గల తన కూతురును చూచి

దేవి "హా పాపిష్ఠురాలా ! కులమును కలంకిత మొనరించితివి నీ వేల యీ విధముగా శీలభ్రష్టురాలవైతివి ? ఛన చావునకు వెరవక నీ వద్దకు వచ్చుచున్నా డెవడు ? నాకు సత్యము చెప్పుము '' అని అత్యంత కోపముతో గద్దించి బిడ్డను అడిగెను

కూతురు (లజ్జాభయములచే తలవంచుకొని) "తల్లీ ! సాక్షాత్తు నారాయణమూర్తియే ప్రతిదినము గరుడవాహనారూఢుడై రాత్రివేళల నా సమీపమునకు వచ్చుచున్నాడు నా మాట అసత్యమైనచో, నీవు ఈ రాత్రి రహస్యముగా ఇక్కడనే దాగియుండి నీ కన్నులతోనే ఆ భగవంతుని చూడుము " అని చెప్పెను

ఆ మాట విని రాణిసంతసించినదై త్వరగా రాజుకడకు పోయి.

దేవి దేవా ! మన మెంత అదృష్టవంతులము ! భగవంతుడయిన శ్రీమన్నారాయణమూర్తియే స్వయముగా ప్రతిదినము అర్ధరాత్రివేళ మన అమ్మాయి కడకు వచ్చుచున్నాడు ఆ భగవంతుడు గాంధర్వవిధిపూర్వకముగా మన అమ్మాయిని వివాహ మాడినాడు మన మిరువురము ఈరాత్రి గవాక్షము వద్ద కూర్చొని ఆయన దర్శనము మాత్రము చేసికొందము మనుష్యులమగు మనతో ఆయన మాట్లాడడుగదా !

అని చెప్పెను ఆ మాటనువిన్నరాజు మిక్కిలి హర్షించినవాడై యెప్పుడు ప్రొద్దుగ్రుంకునా యని ప్రతీక్షించుచు ఆ పగటిని నూరేండ్లకాలమువలె అతికష్టముతో గడపెను

ఆరాత్రి రాజు, రాణితో రహస్యముగా నిశ్చలముగా గవాక్షమువద్ద కూర్చొని ఆకాశమువైపు దృష్టిని సారించి చూచుచుండెను ఇంతలో గరుడారూఢుడై శంఖచక్ర గదాలంకారములతో గగనమునుండి నారాయణమూర్తి వేషముతో సాలెవాడు దిగివచ్చుచుండుటను చూచెను అమృత సరస్సులో మునిగినంత హృదయానందమును పొంది దేవితో ఇట్లనెను —

రాజు ప్రియా ! మనకు సాక్షాత్తు శ్రీమన్నారాయణమూర్తియే అల్లుడైనాడు మనకన్న ధన్యు లీజగత్తులో ఎవరునులేరు నేటికి మన కోరికలన్నియు నెరవేరినవి మన అల్లుని మహిమచేత నే నిప్పుడు సమస్త భూమండలమును వశము చేసికొనెదను

ఈ విధముగా నిశ్చయించుకొని ఆ రాజు ఇరుగుపొరుగు రాజులతో కయ్యమునకు కాలు దువ్వుచు, వారి భూమిని ఆక్రమింప జొచ్చెను వారందరు ఏకమై యితనిపై యుద్ధమునకు వచ్చిరి అప్పు డా రాజు తన దేవిద్వారా కూతునకు ఈ విధముగా చెప్పి పంపెను

"పుత్రీ, నీవంటిబిడ్డ, నారాయణమూర్తివంటి అల్లుడు నాకు ఉండినను, ఈ క్షుద్రులందరు నాపై యుద్ధమునకు ఏలవచ్చుచున్నారు? నీ భర్తకు నేడే, నా శత్రువులను చంపుమని చెప్పుము "

ఆ ప్రకారమే ఆమె ఆ రాత్రి విష్ణువు వేషములో వచ్చిన సాలెవానితో, "భగవన్ ! నీవు అల్లుడవుగా నుండగాకూడ మా తండ్రి శత్రువులచే అపమానింప బడుట యుక్తమా ? కనుక కృపతో వారి నందరిని చంపుము," అనెను ఆ మాటకు సాలెవాడు, "మీ తండ్రికి శత్రువుల లెక్కయేమి? నిశ్చింతగనుండుము నా సుదర్శన చక్రముతో ఒక్క క్షణములో వారి నందరిని పొడి చేసెదను," అని చెప్పెను

కొంతకాలము చనగా, ఆ రాజ్యము నంతయు వశపరచుకొని శత్రువులు, ఆ రాజును ప్రాకారములో బంధించిరి అప్పుడు, తన కూతురుద్వారా, కర్పూరధూపభక్ష్య నైవేద్యములు ఆ విష్ణు వేషధారి

యైన సాలెవానివద్దకు పంపి ఈ విధముగా వేడుకొనెను "దేవా! శత్రుప్రహారములచేత నా శరీరమంతయు పిండియైనది ప్రాణములు మాత్రము నిలిచియున్నవి రేపు ఉదయమే నాకు ఈ ప్రాకార స్థాన భ్రంశముగూడ జరుగనున్నది ఇంత యైనను, నీ వేల ఊరకున్నావు ఇప్పటికైనను నా శత్రువులకు తగిన శాస్తిచేసి నన్ను నా రాజ్యమును కాపాడుము ''

ఆమాటలువిని సాలెవాడు — 'రాజుకు స్థానభంగ మైనచో నాకు ఈ కన్యకతో వియోగము కలుగును కనుక గరుడు నెక్కి ఆకాశమున కెగిరి శత్రువులకు కనపడెదను నన్ను విష్ణువని భ్రమించి వారు నిర్విణ్ణులై రాజభటులచేత చంపబడవచ్చును అట్లుగాక, నన్నే వారు చంపినచో, నేను స్థానముకొరకై చచ్చినవాని పుణ్యలోకమును చూరగొనెదను స్వస్థాన రక్షణముకొరకు ప్రాణత్యాగము చేయువాడు పుణ్యలోకముల కరుగునని కదా ధర్మశాస్త్రముచెప్పుచున్నది అని నిశ్చయించుకొని ఉదయమే కాలకృత్యములను తీర్చుకొని, "దేవీ! శత్రువుల నందరిని సంహరించిన తరువాతనే నేడు నేను అన్నపానాదులను స్వీకరించెదను అంతవరకు నిన్నుగూడ కలిసికొనను నీ తండ్రి తన సేనతో నగర బహిర్భాగములో ఉదయమే శత్రువులతో యుద్ధము చేయవలసినదని చెప్పుము నేను ఆకాశములో ఉండియే వారిని నిర్వీర్యులనుగా చేసెదను అప్పుడు మీ తండ్రి వారిని చంపవచ్చును ఒకవేళ నేనే వారిని హతమార్చినచో వైకుంఠమునకే పోయెదరు," అని చెప్పి ఆమెను తండ్రికడకు పంపెను

అమె తండ్రికి యీ వృత్తాంతమంతయు తెలిపెను రాజు ఆ మాటలు నమ్మి ఉదయమే సైన్యమును కూర్చుకొని యుద్ధమునకు వెడలెను సాలెవాడుగూడ ఈ నాడు తన చావు తప్పదని నిశ్చయించుకొని ధనుస్సు చేతపట్టుకుని గరుడునిపై యుద్ధమునకు వెళ్లెను త్రికాలజ్ఞుడైన భగవంతుడు నారాయణమూర్తి యీ విషయమును తెలిసినవాడై గరుడుని రప్పించి యీ విషయమును అతనికి తెలిపెను అతడుగూడ తన కీ విషయము పూర్వమే తెలియునని చెప్పి యిప్పుడు కర్తవ్యమును ఆజ్ఞాపింపుడని ప్రార్థించెను ఆ మాటకు భగవంతుడు "నేడు సాలెవాడు తన చావుకు తెగించి యుద్ధమునకు వెడలెను అతడు తప్పక శత్రువులచేతిలో మరణించును అప్పుడు జనులందరు వాసుదేవుని, గరుడిని భూలోక క్షత్రియులు చంపిరని మనపైన భక్తిని వీడి మనను పూజించరు కనుక మన గౌరవమును నిలబెట్టుకొనవలెను అందుకై నీవు వెంటనే ఆ కీలు గరుడునిలో ప్రవేశించుము నేనుగూడ సాలెవాని శరీరములో చొచ్చెదను మన ప్రభావముచేత అతడు శత్రువులను చంపగలడు దానివలన ప్రజలకు మనయెడ భక్తి అచంచలమగును," అని చెప్పెను గరుడుడు ఆ ఆజ్ఞప్రకారము కొయ్యగరుడునిలో ప్రవేశించెను నారాయణుడుగూడ సాలెవాని శరీరములో ప్రవేశించెను ఆకాశమునందు నిలచియున్న సాలెవాడు భగవంతుని ప్రభావమువలన శంఖచక్రాదులచేత భూషితుడై ఒక్క క్షణములోనె



శత్రువులను అవలీలగ నిర్వీర్యులనుగా చేసెను. అంతట రాజు బలహీనులైన శత్రువు లందరిని హతమార్చెను "అల్లుడైన విష్ణువు ప్రభావముచేత ఇతడు శత్రువు లందరిని చంపెను" అను ప్రసిద్ధి లోకములో వ్యాపించెను. సాలెవాడు శత్రుమరణము చూచి సంతసించి ఆకాశమునుండి దిగి పరివారముతోగూడియున్న రాజువద్దకు వచ్చెను. తన వృత్తాంత మంతయు రాజు అడుగగా చెప్పెను. ఆ సాలెవాని సాహసమునకు ఆశ్చర్యపడి శత్రు విజయమువలన సంతసించుచున్నరాజు తన కూతు నతని కిచ్చి వైభవముగా పెండ్లిచేసెను. అతనికి రాజ్య పట్టాభిషేకము చేసెను. సాలెవాడు సర్వ సౌఖ్యముల ననుభవించుచు కాలము గడపెను.

కనుక కరటకా! బాగుగా ప్రయోగింపబడిన ఉపాయము తప్పక ఫలించితీరును అని దమనకుడు చెప్పెను.

(సశేషం)

జయ జవాన్ జయ కిసాన్

శ్రీ వాత్సవ

జయ మ్మనుము నవజవాన్
జయము నీది రణమ్ములో
జయము నీది పొలమ్ములో

ఈ భారత నవశక్తికి
ఇరుచేతులు రైతు, రౌతు
ఒక్కచేత త్రవ్వకోల
ఒక్క చేత తుపాకీల

ఒద ముందుకు విజయయాత్ర
పదిలమ్మగు దేశరక్ష!

జన్మభూమి రక్షింపగ
సాగించుము ఇదే దీక్ష
ఎంత కాల మైన సరే
ఎంత త్యాగ మైన సరే!
జయ జవాన్ జయ కిసాన్
జైత్రయాత్ర సాగింపుడు॥

కదనరంగమున జవాన్
కార్ఖానా నవజవాన్
కర్మక్షేత్రమున కిసాన్
కష్టించి శ్రమింపగండు
జయ జవాన్ జయ కిసాన్.

ధనధాన్యము బంగారము
దవ్యనిధులో రక్తనిధులో
భరతమాత పరిరక్షకు
ప్రాణమైన ఈయ రండు
జయ జవాన్ జయ కిసాన్.



మన స్త్రీలను చూచి మనం గర్విస్తున్నాము. బహుశ కుటుంబానికి ఎక్కువ ఇష్టమయిన వారొకరు దేశ సరిహద్దులను రక్షించడానికి దూరంగా వున్నారేమో. తెలుసుకోండి. మనదేశం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది. మన స్త్రీలు కష్టాలను చిరునవ్వుతో ఎదుర్కొంటున్నారు. అన్ని విధముల దూబర చేయకుండ. పొదుపు చేయడం అవసరమని వారికి తెలుసు యుద్ధ రంగములో క్షతగాత్రులయిన వారికి ఉపశమనము కలిగించడానికి వారు ఆస్పత్రులలోను, రక్త బ్యాంకులలోను, వాలంటరీ సంస్థలలోను పనిచేస్తున్నారు. మన స్త్రీలు దేశానికి సేవ చేస్తున్నారు! మీరు చేస్తున్నారా?

భారత దేశం ఒక్కటే
భారత ప్రజలు ఒక్కటే

DA 65/[illegible]

బతికిన కాలేజీ

పాలగుమ్మి పద్మరాజు

సీరియల్ 10

జరిగినకథ

పెద్దలకు నచ్చక పెళ్ళిచూపులు ఆగినా, అబ్బాయి పట్టుమాత్రం, అమ్మాయి రాధనే పెళ్ళిచేసుకోవాలని నిశ్చయించుకొని, స్నేహితుడు చింతా సలహాతో తండ్రిని ఒప్పిస్తాడు తీరా పెళ్ళిపీటలమీద పెళ్ళికూతురు, రాధ కాకపోగా పట్టూ లేచిపోయి తిరిగి చింతా కోరికపై యింటికి వస్తాడు అక్కడ రాధ, కల్యాణి తమ పెళ్ళి విషయమై తల్లితో అభిప్రాయభేదము కలిగి, రామలింగయ్య సలహాపై నాట్యప్రదర్శన యిస్తారు కామన్న రామలింగయ్య సలహాతో, మస్తాన్ సాయబ్ సహకారంతో నాట్యప్రదర్శనకు ఏర్పాటు చేస్తారు ఆ ప్రదర్శన సరిగా జరుగక పోవటంతో రామలింగయ్య నటరాజశర్మని రాధా, కల్యాణీలకు నాట్యము నేర్పుటకు నియోగిస్తారు ప్రదర్శన లివ్వడం ఆత్మసంతృప్తికేనని తృప్తిపడతారిద్దరూ

తుపాను వచ్చి వెళ్ళిపోయిన తరవాత ప్రశాంతి ఏర్పడినా, అది స్మశాన ప్రశాంతిలాంటిది తుపాను జోరుగాఉన్నంత సేపూ భయమో బాధో తెలియని ఉద్రిక్త స్థితి అన్నింటినీ కప్పిపుచ్చుతుంది వెలిసిపోయాక మిగిలిన శిధిలాలు — విరిగిన కొమ్మలూ రెమ్మలూ, కూలిపోయిన సౌధాలూ — మనస్సును దిగులుతో నింపుతాయి

తుపానులా వొచ్చాడు శర్మ, తుపానులాగే వెళ్ళిపోయాడు ఆ ఇంట్లో అందరికీ మిగిలింది స్మశానశాంతి

కామన్నకి ఒక గొప్ప శిష్యుడు లోపించాడు

శాంతమ్మ పొద్ద స్తమానం శర్మని చాటుమాటున ఆడిపోసుకుని తన అక్కసు తీర్చుకుంటోంది ఇప్పుడా మంచిఅవకాశం ఆమెకు లోపించింది.

శంకరయ్యకి జాతకాల చర్చకు ప్రతిద్వంద్వి. ఇంట్లోనే ఏర్పాటయాడింతకాలం శర్మకీ జాతకాల వ్యసనం కొంత ఉందని తెలిసిన తరవాత, ఊళ్ళో మనుషుల్ని తెచ్చుకోడం, తద్వారా శాంతమ్మ నోటిధాటికి గురికావడం తప్పింది అతని జీవితంలో మళ్ళీ వెలితి ఏర్పడింది

ఇక కల్యాణీ, రాధా సంగతి చెప్పనక్కర్లేదు

ఒకరోజు హఠాత్తుగా నాట్యపారం పూర్తయాక, శర్మ అన్నాడు

"బిడ్డల్లారా! నా దగ్గరున్న విద్యంతా మీకు నేర్పేశాను ఇక నేనిక్కడ ఉండవలసిన అగత్యం లేదు బాగా సాధనచేసుకొండి నాట్యకళని ఆరాధించి మీకూ నాకూ కీర్తి తీసుకురండి." అని, అంటూనే మూటాముల్లే కట్టుకుని వెళ్ళిపోయాడు ఉండమని అనడానికి కూడా వాళ్ళకి ధైర్యంగాని మనస్థిమితంగాని లేకపోయింది అసలు ఆయన మాటను వ్యతిరేకించె అలవాటే లేదు ఎవరికీ

కాస్త ఈ దెబ్బనించి తేరుకున్నాక, రాధ మళ్ళీ తన రంగుఅట్టల పుస్తకాలు చేతపుచ్చుకుంది కల్యాణి సబ్బుల ఫ్యాక్టరీ ఉత్తరాన్ని గురించి రాత్రింబగళ్ళు ఆలోచించడం మొదలుపెట్టింది

ఒకనాడు తెగించి ఆమె ఆ కంపెనీకి ఉత్తరం రాసింది

ఆ ఉత్తరానికి సమాధానమూ వచ్చింది అందులో వివరాలివి

కల్యాణి ఫ్యాక్టరీలో చేరడానికి కంపెనీ వారికి ఎల్లాంటి అభ్యంతరమూ లేదు అయితే ఆమె తగినంత అనుభవం సంపాదించేటంతవరకూ, ఆమెకు దినవెచ్చానికి రు 6 చొప్పున మాత్రం ఇస్తారు ఆమె సమర్ధురాలని కంపెనీకి నమ్మకం కలగగానే, నెలజీతం ఏర్పాటు చేస్తారు ఎంత అనేది ఆమె సమర్ధతను బట్టి కంపెనీ నిర్ణయిస్తుంది ఆమెకు చదువూ సంధ్యా అట్టేలేదు గనక, సబ్బుల తయారీలో ఆమెకు ఉద్యోగం ఇవ్వడానికి వీలులేదు అంచేత తమ అమ్మక విభాగంలో ఆమెను చేర్చుకుంటారు ఆమె తమ సబ్బుల యొక్క ప్రాశస్త్యాన్ని ఇంటింటా ప్రచారం చెయ్యడము, దుకాణదారులచేత తమ సబ్బులు కొనిపించడం ఆమెపని ఇదివరకు ఈ పనిచేస్తున్న వాళ్ళంతా మగవాళ్ళు, ఇప్పుడు ఆడవారిని ఆ పనికి నియోగించి ఫలితాలు చూడాలని, కంపెనీ తలపెట్టిన మూలాన్ని, ఆమెకీ అవకాశం లభించింది ఆరునెల్లు తరిఫీదుపొందిన తరవాత ఆమెను తెలుగు దేశంలోనే ఎక్కడో ఒకచోట ఈ ప్రచారానికి కంపెనీ నియోగిస్తుంది

కల్యాణి ఈ ఉత్తరాన్ని వారంరోజులు తన జాకెట్టులోనే దాచుకుంది వీధి అరుగుమీద నాట్యం నేర్చుకోడానికే ఆమెకు సగం ప్రాణం చచ్చిపోయింది అల్లాంటప్పుడు ఇంటింటికీ తిరిగి 'ఫలానా సబ్బు మీ చర్మ సౌందర్యాన్ని ఇనుమడింపజేస్తుంది,' అని బరితెగించి చెప్పగలదా?

అయితే – ఆ ఉత్తరంలో చివర ఒక సూచన ఉంది ప్రస్తుతం అమ్మక విభాగంలో పనిచేస్తున్న వాళ్ళు – సెంకూ అయిదారు వందలు సంపాదించుకుంటున్నారు అడవాళ్ళైతే అంతకన్నా ఎక్కువే సంపాదించుకునే అవకాశముంది ఈ వాక్యం ఒకటే ఆమె ఉత్తరం చింపిపారెయ్యకుండా అడ్డుపడింది అయితే ఆమె రాత్రి కలల్లోకూడా సబ్బుల అమ్మకాన్ని గురించి ఆలోచించలేదు అది తనవల్ల కాదని ఆమెకు లోలోపల తెలుసు

అయితే ఆఖరుకి ఆమె ఆ ఉద్యోగంలో చేరడానికే నిర్ణయించుకుంది ఆమె ఆ నిర్ణయానికి రావటానికి పేరయ్యే మూలకారణం

పేరయ్యనీ, పెళ్ళిళ్ళనీ గురించి ఆ యింట్లో అందరూ కొంచెం ఇంచుమించుగా మరిచిపోయారు. అంతే ఒకనాడు మధ్యాహ్నం పేరయ్య ప్రత్యక్షం కాగానే అందరికీ ఆశ్చర్యం వేసింది

కాఫీ వేళకి దిగాడు పేరయ్య రాత్రి భోజనానికి ఉండిపోయాడు ఇంతసేపూ పెళ్ళిళ్ళూ, వాటి మంచిచెడ్డలూ, మన కుటుంబాలూ, వెనకటి రోజులూ, ఇప్పటి సమస్యలూ, వీటిని గురించిన సుదీర్ఘమైన ఉపోద్ఘాతం సాగిస్తూనే ఉన్నాడు ఆఖరుకి ఒక మోద తమలపాకులు భోజనానంతరం ఉపాహారంగా నమిలాక అసలు విషయాని కొచ్చాడు "అసలువిషయం" ఏదో ఉందని అందరికీ అర్థమైంది

"అయ్యా! జరిగిపోయిందాన్ని గురించి ఒకరినొకరు ఆడిపోసుకుని ఏం లాభం? జరిగిపోయింది, జరిగిపోయింది బ్రహ్మయినా దాన్ని తిరగ రాయలేడుగదా జరిగిన అపకారాన్ని సరిదిద్దడానికి ఏదన్నా మార్గం ఆలోచించడం బుద్ధిమంతుల లక్షణం ఆనాడు అలా అభాసయిపోయాక నా కొక్క రాత్రి నిద్రపడితే ఒట్టనుకో శాంతమ్మొదినా! బ్రహ్మప్రయత్నం చేస్తున్నాను అదృష్టం కొద్దీ మొన్న – నిన్నగాక మొన్న – అద్భుతమైన చేపని పట్టాను– కుర్రాడిది గుంటూరు," అని ఊపిరి పీల్చుకోడానికి ఆగాడు పేరయ్య.

"గుంటూరా! గుంటూరు వాళ్ళంతా పుండాకోర్లు," అంది శాంతమ్మ

"వినవమ్మా కుర్రాడికి, తల్లీ తండ్రీ బెడదలేదు ఆస్తీ ఇల్లూ రెండులక్షలు పైమాట," అనేసి, దాని ప్రభావం మిగతా వాళ్ళమీద ఎలా పనిచేసిందో చూడ్డానికి ఆగాడు పేరయ్య శాంతమ్మమీద మాత్రం బాగానే పనిచేసింది ఎంత గుంటూరు వాడైనా, రెండులక్షల ఆస్తికి అభ్యంతరం చెప్పలేకపోయింది శాంతమ్మ ఎప్పుడో దివాన్ తాతగారి రోజులతరవాత రెండు లక్షల అంకె అసలామె విని ఎరగదు శంకరయ్యా, కామన్నా నిజంగా నిర్ఘాంతపోయారు కల్యాణీ, రాధా ఇందులో ఏదో తిరకాసుందన్న అనుమానంతో అతనివంక చూస్తూ కూచున్నారు అందరిదృష్టి ఆకర్షించానన్న ధైర్యంతో పేరయ్య తిరిగి ప్రారంభించాడు

"కుర్రాడున్నాడే – రత్నం ఏమన్నాడో తెలుసా? బాబాయి' – వాడసలు నాకు మనమడి వరసనుకోండి, నన్ను బాబాయంటాడు – బాబాయి! మేకపిల్లను తీసుకొచ్చి మెళ్ళో తాళిగట్టగలను – నువ్వు చెపితే నేను కట్టేస్తాను, అన్నాడు అక్షరాలా వాడన్నముక్కలే అవి నేను గీసిన గీటు దాటడనుకోండి,"

మేకపిల్ల మెడలోనైనా సరే తాళిగట్టే కుర్రాడంటే కల్యాణికీ, రాధకీ అంత మంచి



అభిప్రాయం ఏర్పడలేదు అయినా వాళ్ళే మనకండా మిగతా వివరాలకోసం ఎదురు చూస్తూ కూచున్నారు

"కట్నం ?" అంది శాంతమ్మ

"కట్నంకోసం పాకులాడే చచ్చు సంబంధాల్ని మీదాకా తీసుకొస్తానుటమ్మా వొదినా ?''

"అయితే ఇంక ఆలోచన కేముంది ? అమ్మాయిని చూచుకోడానికి రమ్మను,'' అంది శాంతమ్మ

పేరయ్య కొంచెం సదేహించాడు, ధైర్యంచేసి వొదిలేశాడు,

''ఏ అమ్మాయినీ ?" అని

"ఏ అమ్మాయి నేమిటీ ?" అంది శాంతమ్మ ఆమెకు చూచాయగా అంతరార్థం బోధపడింది పేరయ్య మాటలకోసం వెతుక్కుంటూ కూచున్నాడు, అతి సున్నితంగా నడపవలసిన ఘట్టమిది ఎదటివాళ్ళ మనస్సు ఏమాత్రం నొచ్చుకోకండా వ్యవహారం పరిష్కారం కావాలి అతను ఇబ్బందిలో పడక్కర్లేకుండా కల్యాణి అడ్డుపడింది

"పీటలమీద పెళ్ళిచెడిపోయిన అమ్మాయిని రెండు లక్షల ఖరీదుగల అబ్బాయెందుకు చేసుకుంటాడమ్మా, ఆయన నేదే మంచే. రాధని అతని కివ్వడానికి మీకు అభ్యంతరం లేకపోతే, బాబాయి ఆ అబ్బాయినొప్పిస్తాడు,'' అందామె

ఇంత క్లిష్టమైన విషయాన్ని అంత స్పష్టంగా వివరించినందుకు పేరయ్య ఆమెను మనసులో అభినందిస్తూ "అం ! అదే," అన్నాడు

"ఛీ !" అంది రాధ ''వాడి కొప్పుకోడానికీ, నీకు చెప్పడానికీ సిగ్గన్నాలేదూ ? అక్కయ్య పెళ్ళికాకండా, నాపెళ్ళికి నేనెల్లా ఒప్పుకుంటా ననుకుంటారు ? వాడి జోడు లక్షలతో నన్ను కొనడం వాడితరం కాదని చెప్పు ఆ పీనుగుతో వాడి లక్షల కన్నా విలువైనవి మాకూ ఉన్నాయి అభిమానం, ఆత్మగౌరవం "

"నేను చెప్పలే దనుకున్నావా ?'' అన్నాడు పేరయ్య, "పేరయ్య ఇటువంటి విషయాల్లో తెగేసి చెప్పేస్తాడు గాని, నానుపుడు వ్యహారం చేస్తాడా మరి ? అసలు నీ విషయం వారి మెదడు కెక్కించే దాకా కల్యాణి విషయం వాడిదగ్గర ఎత్తేనా ? ఆ తరవాత పాపం కల్యాణికి జరిగిన అన్యాయాన్ని గురించి పూసగుచ్చినట్టు చెప్పాను వాడేమన్నాడోతెలుసా? 'బాబాయి, వాడుకంటబడితే ఖూనీచేసిపారేస్తాను ఒక అమాయకురాలి బతుకిల్లా సర్వేటిపాలుచెయ్యడానికి వాడి కేమధికారముంది,' అన్నాడు ఆ తరవాత వాడూ, నేనూకూర్చుని కల్యాణమ్మకికూడా ఇంకో మంచి సంబంధం ఆలోచించాం "

పేరయ్య మళ్ళీ ఆగాడు తను చెప్పిందంతా వాళ్ళ మనస్సుల్లోకి ఇంకిందోలేదో చూడ్డానికి ఎవరూ ఏమీ మాట్లాడలేదు, మిగతా వివరాలకోసం ఎదురుచూస్తున్నాదంతా పేరయ్య కళ్ళద్దాలు తుడుచుకున్నాడొక్కసారి మళ్ళీ కాస్త సున్నితమైన ఘట్టమిది అతిజాగ్రత్తగా దాటాలి మాటలు వెతుక్కుంటూ మొదలెట్టాడు

"వాడి మేనమామొకడున్నాడు కుర్రాడే ముప్ఫైఅయిదుకన్నా ఉండవు పాపం ఏం జరిగిందంటే, రెండేళ్ళ క్రితం, వాడిభార్య పురుట్లో పోయింది "

"బతికున్న పిల్లలెంతమంది ?" అంది రాధ

"అయిదుగురు," అన్నాడు పేరయ్య

రాధచూపులు ఘాటుగా తగిలేసరికి ముఖం కొంచెం తిప్పుకున్నాడు

కల్యాణి లేచినిలబడింది

"నాపెళ్ళి సంగతి ఎవరూ ఆలోచించక్కరలేదు. రాధకీ ఆ అబ్బాయికీ ఇష్టమైతే ఆ పెళ్ళి కానిచ్చెయ్యండి నా మూలంగా దానిపెళ్ళెందు కాగిపోవాలి ? నాకసలు పెళ్ళే అక్కర్లేదు," అనేసి వెళ్ళిపోయింది కల్యాణి

"అక్కయ్యా !" అంది రాధ, తనూ లేస్తూ, "నువ్వెంకెప్పుడూ ఆ మాట అనొద్దు " ఆ తరవాత రాధ పేరయ్య వేపు తిరిగి, తన అసహ్యాన్నంతనీ చూపుల్లో నింపి అంది, "మా అక్కయ్యకి ఇల్లాంటి పెళ్ళి ఏర్పాటుచేసినవాళ్ళంతా వొట్టి పురుగులు – వాళ్ళకెన్ని లక్ష లున్నాసరే ఈ సంగతి ఆ పీనుగుకో చెప్పు వాణ్ణి వెళ్ళి, నువ్వు మొదట చెప్పినట్లుగా, ఏ మేకమెడలోనో తాళిగట్టమను నాజోళ్ళు తుడవడానికైనా వాడికి అర్హతలేదని చెప్పు "

కల్యాణీ, రాధా తమగదిలోకి వెళ్ళిపోయారు పేరయ్య రాత్రి పొద్దుపోయినా, తనకి ముఖ్యమైన పనుందని చెప్పి వెళ్ళిపోయాడు ఎవళ్ళూ అతనిని ఉండమని అనలేదుకూడా

* * *

ఈ గడిచిన ఘట్టానికి కథలో అంత ప్రాముఖ్యం లేకపోయినా, దాని ప్రభావం కల్యాణిమీద ఎంతో ఉంది

ఆ రాత్రి ఆమెకు నిద్రపట్టలేదు రాధకు తనమీద ఎంత ప్రేమానురాగా లున్నా, తన సమస్య తనదే ఇంకెవరికీ దాంట్లో భాగం ఉండకూడదు దానికి పరిష్కారం కూడా తనే ఆలోచించుకోవాలి

అర్ధరాత్రివేళ ఆమె నబ్బుకంపెనీకి ఉత్తరం రాసేసింది రాసేసిన తరవాత ఆమెకు ఎక్కడలేని తెగువా వచ్చింది బెంగుళూరులో పెళ్ళికాని ఆడపిల్లలెందరో ఉంటారు వాళ్ళకెవరికీ లేని అపాయం తనకుమాత్రం ఎందుకొస్తుంది? అదీగాక బెంగుళూరేం అడవికాదు లక్షలకొద్దీ మనుష్యులు అక్కడా బతుకుతున్నారు

జీవితంలో మొదటిసారి ఆమెకు తన తల్లీ, చెల్లెలూకన్నా, బెంగుళూరులో ఆడవాళ్ళు ఎక్కువ ఆప్తులైపోయారు తన సమస్య బెంగుళూరు ఆడవాళ్ళ సమస్య తను చిన్నతనంనుంచీ పెరిగిన ఇల్లూ, అందులో మనుషులూ తనకిప్పుడు చిత్రంగా దూరమైపోయారు తన ఇంట్లోనే తను ఒంటరిదై పోయింది ఈ ఆలోచనల మూలంగా ఆమెకొక రకమైన మన

స్థైర్యమూ, ఒక దిగులూ కూడా కలిగాయి

ఇంతవరకూ ఆమెకూ చెల్లెలికీ మధ్య దాపరికాలే లేవు ఇప్పుడు రాధకి తెలీకండా ఈ ప్రయత్నా లన్నీ ఆమె చేస్తున్నందుకు, ఆమెమనస్సుకూడా పీకలేదు ఆమెలో వచ్చిన మార్పు ఆమెకే ఆశ్చర్యంగా ఉంది

పెళ్ళి చెడిపోయిన తరవాత ఆరాత్రే ఆమె నిశ్చింతగా నిద్రపోయింది

ఆమె బెంగుళూరు బయలుదేరే రోజునే ఇంట్లో అందరికీ ఆ వార్త వెల్లడిచేసింది.

శాంతమ్మ ఆవార్త వినగానే మూర్ఛపోయింది

శంకరయ్య తన ఆవేదనను జాతకాల యుద్ధంలో తీర్చుకోడానికి నత్తి శేషయ్య ఇంటికి వెళ్ళాడు

కామన్న తన ఆసనాల గదిలోకి జారిపోయాడు, ఈ అసందర్భాన్ని ఎదుర్కోలేక

రాధ కల్యాణితో మాట్లాడ్డం మానేసి గదిలో ఏడుస్తూ పడుకుంది కల్యాణి వెళ్ళిపోతోందన్న ఒక్కబాధే కాదు, ఇంత దారుణమైన ప్రయత్నం చేస్తూ, తనతో ఒక్కమాటైనా అక్కయ్య చెప్పలేదు ఇద్దరిదీ ఒక్కటే ప్రాణమనుకుంది రాధ చటుకున అక్కయ్య తనకందనంత దూరానికి ఎక్కడికో వెళ్ళిపోయినట్టనిపించిందామెకు ఆమెగుండెలో ఆవరించిన దిగులు ఎంత ఓదార్చినా తగ్గేది కాదు ఆస్థితిలో ఆమె నల్లాగే వదిలేసి కల్యాణి ఎల్లా వెళ్ళిపోతుంది రాధని దగ్గరగా తీసుకుంది తనెందుకు వెళ్ళిపోతోందో అంతా ఆమెకు అర్ధమయేలాగ వివరించింది కాని రాధ ఏడుపు ఆ. లేదు అవతల తనకోసం గుర్రబ్బండి వొచ్చి ఉంది రైలుకి టైమైపోతోం దొకపక్కన కల్యాణిని ఒకపక్క కంగారూ, ఒకపక్క దుఃఖం ముంచెత్తాయి

"నువ్వలా ఏడుస్తుంటే నేనెల్లా వెళ్ళనే రాధా?" అంది కల్యాణి

"నేనేడిస్తే నీకేం? నేను చచ్చిపోతే నీకేం?" అంది రాధ –

"ఛీ! ఛీ! ఏంమాటలే ఇవి?" అంది కల్యాణి

"అంత రహస్యంగా ఉద్యోగం సంపాదింగకున్నదానివి, రహస్యంగానే వెళ్ళిపోకపోయావా, ఏ అర్ధరాత్రో?" అంది రాధ

"చెల్లాయి నిన్నొదలిపెట్టి నేనుమాత్రం ఉండగలనుటే"

"అందుకేగా నేను వెళ్ళిపోతున్నాను"

"ఎందుకు వెళ్ళిపోతున్నానో నీకు మాత్రం తెలీదూ?"

ఇదే సంభాషణ పొద్దుణ్ణించి సాగుతోంది కొద్దిమాటల మార్పుతప్ప, విషయం అంతే

'ఏడవకే రాధా! నాగుండె చెరువైపోతోందే," అంటుంది కల్యాణి మళ్ళీ మొదటికొచ్చి, మళ్ళీ ఒకే గాడిలో పడ్డ ఒక గ్రామఫోను ప్లేటులాగ అదే సంభాషణ సాగుతూంది మళ్ళీ మొదటకొస్తుంది ఈ ప్రతిష్టంభన ఎల్లా అంతమవుతుందో, తనకింక రైలు అందుతుందో అందదో – అంతా అయోమయంగా ఉంది కల్యాణికి

అప్పుడొచ్చాడు రామలింగయ్య అతని రాకతో ప్రతిష్టంభన ఒక రకంగా పరిష్కారమైపోయింది కల్యాణి ఆశించినట్టుగా మాత్రంకాదు

రామలింగయ్య అరుగుమీదినుంచి పిలిచాడు ఎవరూ పలకలేదు లోపలికొచ్చాడు

"ఏమర్రోయ్ ఇంట్లో ఎవరూ లేరా ఏవిటి? అరె మా అక్కయ్యగారు మూర్ఛా, నిద్రా"

శాంతమ్మ అతన్ని చూసి మంచంమీద రెండోపక్కకి తిరిగి పడుకుంది తను మూర్ఛలో లేదనీ, నిద్ర ఎంతమాత్రం కాదనీ, ఏ స్థితిలోఉన్నా ఒక నాటకాల మనిషితో మాట్లాడ్డం ఆమె పరువుతక్కువగా భావిస్తుందనీ రుజువుచెయ్యడానికి ఆమె తిరగడం చూసి రామలింగయ్య నవ్వాడూ

కల్యాణి రాధా ఇవతలికి వొచ్చేవాళ్ళే గాని, కళ్ళు తుడుచుకుని కాస్త స్థిమితపడనిదే రామలింగయ్య కంటపడ్డం వాళ్ళకి ఇష్టం లేదు కామన్నమాత్రం లంగోటీతోటే ఇవతలికొచ్చాడు, తల్లీ, రామలింగయ్యా అనవసరంగా ఏదన్నా ఘర్షణలోకి దిగుతారేమో నని, వొచ్చేరావడంతోటే రామలింగయ్య వెనక మరో మనిషి ఉండడం చూసి "వొస్తున్నా మామయ్యగారూ," అంటూ గదిలోకి వెళ్ళిపోయాడు

కల్యాణీ రాధా ఇవతలికొచ్చారు పెద్ద చాపొకటి తెచ్చి వీధి అరుగుమీద పరిచింది కల్యాణి కామయ్య పంచ ఒకటి చుట్టచుట్టుకుని వొచ్చాడు డీలోగా.

"ఒరేయి మోసయ్యా, రా ఇలా వొచ్చి కూచో," అన్నాడు, రామలింగయ్య, వెనకాల ఉన్న ఒక పెద్దమనిషిని ఉద్దేశించి ఆ పెద్దమనిషి దాక్కోడాని కేదన్నా స్తంభం కోసం వెతుకుతున్నట్టు ఇటూ అటూ దొంగ చూపులుచూస్తూ వొచ్చి చాపమీద ఒకమూల కూచున్నాడు

"ఏమిటమ్మా ఇది? నువ్వెక్కడికో బెంగుళూరు వెడుతున్నావని చెప్పాడు గుర్రబ్బండివాడు?" అని కల్యాణినుద్దేశించి అడిగాడు రామలింగయ్యా

"అవునండి. నా కక్కడో ఉద్యోగం....," అంటూ తడుముకుంది కల్యాణి

"నీ కేమన్నా మతిపోయిందా? నువ్వేమిటి, బెంగుళూరులో ఉద్యోగ మేమిటి? – బండివాణ్ణి పొమన్నాను," అన్నాడు రామలింగయ్య

"అయ్యో," అంది కల్యాణి, అది ఆత్రంతో అన్నా, అందులో అమ్మయ్య అన్న ధ్వనికూడా లేకపోలేదు ఆనందమో, ఆవేశమో పొంగి రాధ గొంతుక పూడిపోయింది

"ఆపయిని వారంరోజుల్లో ప్రదర్శనం ఏర్పాటు చేస్తుంటే నువ్విప్పుడు వెళ్ళిపోతే ఎల్లా?" అన్నాడు రామలింగయ్య

"ప్రదర్శనమా!!" అంది కల్యాణి

"రాజమండ్రిలో," అన్నాడు రామలింగయ్య చెప్పరా... అన్నట్టు "వీడు మాబోటివాళ్ళని ఎందర్నో మోసం చేసి

లక్ష లార్జించాడు వీడి పేరు మోసయ్యా "

"రోశయ్యమ్మా, బావగారికి యాలాకోలం సరదాలే," అన్నాడు, ఆరితేరిన వేశ్యలాగ కళ్ళలో చమత్కారం ఒలికిస్తూ

"మా నాటకాలన్నీ వీడే కంట్రాక్టు చేసేవాడా రోజుల్లో ఎంత మొండిఘటాన్నయినా బోల్తాకొట్టిస్తాడు — అతి సునాయాసంగా " అన్నాడు రామలింగయ్య - చేతులతో కాదన్నట్టు సంజ్ఞలు చేసినా, రామలింగయ్య వర్ణన తనకు కొంత నచ్చినట్టే కనబడ్డాడు రోశయ్య

"భావగారి పరాసకాలు నమ్మమాకండి తల్లే కంట్రాక్టులొగ్గేసి ఏనాడైందో మా యక్కయ్య పోడమేంటి, భావగారు పేజీ ఎక్కేశటం ఏంటి నేనూ మానేశా కంట్రాక్టులు అసలు నాటకాల్లో నాణెం ఏదమ్మా కంట్రాక్టు సెద్దానన్నా? యెనకటి యాక్టర్లంటే ఆ మణుసులే యేరు మైకు తీసి పారెత్తే మొదటివరస కిన డవు — ఈ నాటి యాక్టర్లయి మా భావగా రెప్పుడైనా మైక్కెరుగుదురా? రగస్యం సెపితే పావలా కలాసులో వినపడవాల్సింటే ఆ వోయి సుందే నాబిలోంచొచ్చేంది కదండిసరి? అసలా నాటకా లేయి అట్టాంటి యాక్టలేరి? అందుకని కంట్రాక్టులు పూర్తిగా మానేశాను తల్లీ — ఎదవడబ్బు రంజ గడిత్తాది - డబ్బే" పెధానం? అర్టు పౌత్తిగా సెడిపోతా వుంటే మాబోటోళ్ళకి ఏడుపొత్తాది అప్పు డనుకున్నా 'ఒరే రోశయ్యా' నిన్నింత టోణ్ణి చేసినాయి నాటకాలా, ఆ నాటకాలు సంకరమైపోతావుంటే సెడిపోతావుంటే, ను వ్వాటికేనా పోటం తప్పురా ఆర్టు దేవతరా ఆర్టుని ఆరాదించాలి బగమంతు డేవో నీకిచ్చాడు దాంతో తృప్తిపడు, సేవానికి సేవ జెయ్యి జనానికి పనికొచ్చేపని లేవన్నా సెయ్యి సందా లొసూలుజేసి, సంగానికి పని కొచ్చే సమస్త వేవన్నా ఏరుపాటుసెయ్యి అని సెప్పుకున్నా నాలో నేను '

'ఇందులో ఉన్న సులువు చూశారా?" అన్నాడు రామలింగయ్య, "ఇప్పుడు కంట్రాక్టుల్లో నష్ట మొస్తుందన్న భయంలేదు వసూలు చేసిన చందాల్లోంచి దొంగఖర్చులు రాసి మిగుల్చుకుంటే, ఆ రాబడికి పన్నుండదు ప్రదర్శనాలన్నీ సంస్థల సహాయార్థం అంచేత అడ్వర్టయిజుమెంటు ఖర్చులు లేవు వీడికి కలెక్టర్లూ, తాసిల్దారులూ బలిసినవాళ్ళందరిచేతా టిక్కెట్లు కొనిపిస్తారు వసూళ్ళు వేలమీద వుంటాయి గనక, మనవాడికి పెట్టుబడిలేకండా వేలు మిగులుతాయి వీడు మిగుల్చుకునీ దంతా ఖర్చులకింద లెక్క—

"భావగారికట్టా నన్ను యెద్దేవ పట్టించటం సరదాలేతల్లే, పెజలసొమ్ము దమ్మిడీ ముట్టుకుంటే దుంపనాశనమైపోమూ? ఎవుడైనా పది కాలాలపాటు మన్నుతాడా? నా కేం లోటులేదు ఏదో దేవుడింతిచ్చాడు—

'దేవుడు కాదురా నీ కిచ్చింది, దెయ్యం ఈ ఉపోద్ఘాతం అంతా కట్టిపెట్టి వొచ్చినపని చెప్పు," అన్నాడు రామలింగయ్య

రోశయ్య చెప్పాడు

రాజమండ్రిలో ఒక గొప్పసంస్థ ఉంది— శ్రీ బాలాజీ ఫుట్‌బాల్ ప్రోత్సాహక సంఘం— అని రోశయ్యే స్థాపించాడది ప్రతిఏడూ టోర్నమెంట్లు నడపడమే కాక, పాతకాలపు ప్రముఖ ఆటగాళ్ళని పోషిస్తూ, ఒాళ్ళచేత కుర్రకారుకి మంచి తరిఫీదు ఇప్పించడం దాని ప్రధానాశయాల్లో ఒకటి ఆ ఆటగాళ్ళకి తగినంత — వాళ్ళ గౌరవానికి తగినంత - ముట్టజెప్పాలంటే, డబ్బు దండిగా ఉండాలి సంస్థ రిజిస్టర్ చేసి రెండేళ్ళయింది కిందటేడు దేశంలో పెద్ద పాటగాళ్ళ నందర్నీ పిలిపించి పెద్ద పాటకచేరీ ఏర్పాటు చేయించాడు రోశయ్య ఏదో బాగనే వసూలయిందిగాని, ఖర్చు లెక్కువైపోయాయి మిగిలింది తక్కువ ఈ నెల పదిహేనో తేదీని ఒక నాట్య ప్రదర్శనానికి అన్ని ఏర్పాట్లూ జరిగిపోయాయి అప్పుడే ఊరంతా పోష్టర్లంటించేరు టిక్కెట్లుకూడా కొన్ని అమ్మేశారు అప్పుడే . ఇంతవరకూ చెప్పి రోశయ్య కాస్త సందేహించాడు

'ఏమిటో ఆ నసుగుడూ?" అన్నాడు రామలింగయ్య, "జరిగిం దేమంటే, వీడు నటీరావుని ఏర్పాటు చేశాడీ ప్రదర్శనానికి, అయిదువేలిస్తానని ఒప్పుకున్నాడు "

"అబ్బే, అయిదేల్లేదు భావగారూ' నే నొప్పుకోందే - అ దడిగింది—"

"నోరుముయ్యరా, నాకు తెలుసు ఖర్చులు కాకుండా అయిదువేలిమ్మంది అది నువ్వు ఖర్చులందులోనే అన్నావు అక్కడ చెడిపోయింది మీ కిద్దరికీ, నాకు తెలీనట్టు చెపుతావేం?"

"లేదుతల్లీ అ అమ్మ కయిదువే లిత్తే ఇంక సమస్త కేం మిగిలిసస్తాది?"

ఇద్దరికీ, మధ్య ఈ విషయమ్మైన చర్చ కొంతసేపు నడిచింది, అంతలో కుమారి నటీరావు - అసలు కుమారేనా అన్న విషయమై కూడా కొంత చర్చ జరిగింది చర్చ ఫలితంగా తేలిందేమంటే, రామలింగయ్యన్నట్టు— అన్నీ ఏర్పాట్లు జరిగిపోయాక ఖర్చుల విషయంలో నటీరావుకీ రోశయ్యకీ అభిప్రాయభేదం వొచ్చింది నటీరావు అసలు రానుపొమ్మంది రోశయ్య చిక్కులో పడ్డాడు ఒకపక్క ఊరూరా టిక్కెట్లు అమ్మేస్తున్నారు రోశయ్య వెళ్ళి నటరాజ మార్తాండ శర్మ కాళ్ళమీద పడ్డాడు - నటీరావుతో చెప్పి ఒప్పించమని ఆమె ఎంత గొప్పదైనా శర్మ గీసినగీటు దాటదు ఆమెకు శర్మంటే భయమేకాదు భక్తికూడాను శర్మ రెవ్వెత్తున లేచాడు రోశయ్యమీద అలాంటి జులాయి ముండకి సిఫార్సుచేస్తాడా శర్మ? అసలు దానిముఖం చూస్తాడా? రోశయ్య అన్ని ఆయుధాలు ఉపయోగించాడు తను తలపెడుతున్నది ప్రజాకార్యం అభాసైపోతే నష్టపోయేది ప్రజలేకాదు, రాజమండ్రీకే చెడ్డ పేరొస్తుంది శర్మ మహానుభావుడు అటువంటివాళ్ళు ఇలాంటి ప్రజాసంస్థలకీ సహాయం చెయ్యకపోతే అవి నశించిపోవూ! అతన్నీ విధంగా ఆకాశంలోకెత్తిన తరవాత శర్మ కొంచెం మెత్తబడ్డాడు 'నటీరావుకన్నా అన్నివిధాలా సమర్థులైన నటీమణులు ఫరానాచోటున్నారు వాళ్ళకి నేను చెప్పానని చెప్పు, అని పంపించాడు శర్మ, ఇక్కణ్ణించి తనప్లేటు మార్చేశాడు రోశయ్య (సశేషం)

పరిమళాలు

హేమంతము

శ్లో॥ అలభంత నభః క్షేత్రే తారా స్తరలకాం యః ।
త్విషం తుషారబీజానాం నూతనాంకురశాలినాం॥
అతిష్యంత తుషారాద్రివాయున్యూనశంకయా ।
కాంతాభిః కుంకుమాలేపనిచులేషు ముఖేందవః॥
సమక్షమపి సూర్యస్య పర్యభూయత పద్మినీ
తేజస్వినోఽపి కుర్వంతి కిం కాలవశమాగతాః।

— *బిల్హణకవి*

కదలాడుచున్న కాంతులుగల నక్షత్రములు హేమంతఋతువులో, క్రొత్తగా మొలకెత్తిన మంచు బీజములా యనునట్లు మెరసెను మంచుకొండ నుండి వీచు చల్లగాలి వలన తమ ముఖచంద్రులకు బాధ గలుగునను భయము చేత స్త్రీలు వాటిని కుంకుమపూవుపూత అనెడు కప్పులో జాగ్రత్తగా గాలి తాకిడి లేకుంటా ఉంచిరి సూర్యుడు (పతి) ఎదురుగా నుండగనే హిమము (పరుడు) పద్మినిని అవమానపరచెను పాపము, కాలము తప్పినప్పుడు ఎంత తేజశ్శాలియైనను ఏమిచేయగలడు

శ్లో॥ కస్మాదిందురసౌ ధినోతి జగతీం పీయూషగర్భైః కరైః
కస్మాద్వా జలధారయైష ధరణీం ధారాధరః సించతి ?
భ్రామంభ్రామమయం చ నందయతి వా కస్మాత్ త్రిలోకీం రవిః ?
సాధూనాం హి పరోపకారకరణే నోపాధ్యపేక్షం మనః॥

— *జగన్నాథ పండితరాజు*

చంద్రుడు తన అమృత కిరణములచే ప్రపంచమును ఏ కారణము వలన తృప్తి రచుచున్నాడు ? మేఘుడు జలధారలచేత భూమిని ఏల తడుపుచున్నాడు ? సూర్యుడేల సర్వదా తిరుగుచు మూడు లోకములను ఆనందింప జేయుచున్నాడు ? వీరు ప్రపంచమునకు అకారణ మిత్రులు ఆలాగే సత్పురుషులు కారణములను అపేక్షించకయే పరోపకారమును చేయుచుందురు అది వారి స్వభావము గదా !

మాతృప్రేమ

క॥ వెలిమిటి బిడ్డనిగుణములు
వికుతింప యశోద శోకవిహ్వలమతియై
చనుమొనల బాలు గురియఁగఁ
గనుఁగొనలను నశ్రు లొలుకఁగా బెగ్గిలియెన్॥

— *పోతనామాత్య*

చంద్రోదయము

మ॥ హరిదంభోరుహలోచనల్ గగనరంగాభోగరంగత్తమో
భరనేపథ్యము నొయ్య నొయ్య సడలింపన్ ప్రాక్శైలూషికిన్
వరసన్ మౌక్తికపట్టమున్ నిటలముక్ వక్త్రాంబుజంబున్ దోడ్చె? నా
హరిణాంకాకృతి వొల్చె రేకయు సగం బై బింబమై తూర్పునన్.

— *భట్టుమూర్తి*

దిక్కు లనెడు కాంతలు ఆకాశ మనెడు రంగస్థలమునందు చీకటి తెరను మెల్ల మెల్లగా తొలగించగా, రాత్రి యనెడు నటియొక్క ముఖముపైని ముత్తెపుసతకము తొలుత కనపడి తరువాత నొసలు, అపైన పూర్తి ముఖము కనిపించెనా యనునట్లు రాత్రికాంత ముఖమగు చంద్రుడు తొలుతరేకుగాను, తరువాత సగము బింబముగాను, ఆ పైని పూర్ణబింబముగాను క్రమముగా తూర్పున కనిపించెను

తే. గీ. అమరు లమృతాంబునిధి లోని యమృతరసము
వెండిచేరులఁ బటికంపుఁగుండఁ గట్టి
చేదుకొని యెదరో నాఁగ శీతరోచి
మెఱుఁగు మెయితోన యల్లన మిన్ను ప్రాకె

— ముక్కుతిమ్మన

దేవతలు, అమృత సముద్రములోని అమృతపు నీరును, వెండి త్రాళ్లు, స్ఫటికపు కుండకు కట్టి చేదుకొను చున్నారా యనునట్లు, మెరయుచున్న శరీరముతో చంద్రుడు మెల్లగా తూర్పు సముద్రమునుండి ఆకాశమును ప్రాకెను

క. అంతటఁ బ్రాచి నిశాపతి
యంతికగతుఁ డౌట విని ముఖాలంబితమః
కుంతలములు దీర్పఁగఁ గొను
దంతపుదువ్వెన యనంగ ధవళిమ దోఁచెన్

— అల్లసాని పెద్దన

తూర్పుదిక్కు అను కాంత తన సమీపమునకు చంద్రుడు వచ్చుచున్నా డని విని, ముఖముపై వ్రేలాడు చీకటి యను ముంగురులను దువ్వుకొనుటకు తీసికొను దంతపు దువ్వెనయా యనునట్లు ప్రాచీ ముఖమునందు వెన్నెలవెలుగు కనపడెను

లంకావర్ణనము

మ. అనలజ్వాలలవంటి తేజములతో నంగారుమాణిక్యముల్
మునుగం జెక్కినకంబముల్ గలగృహంబుల్ కాంతులం జిమ్మఁగా
ఘనసంఘంబులు మింటఁ బోవునవి, లంకాపట్టణం బన్న కొ
ల్మిలోఁ గ్రాఁగినయెఱ్ఱనౌ నినుపపళ్ళెంబుల్ వలె దోఁచెడిన్.

— పుత్తలపట్టు శ్రీరాములురెడ్డి (ఆంధ్రకంబరామాయణము)

అగ్నిమంటల వంటి మెఱుపు కాంతులు గ్రక్కుచున్న మాణిక్యములు తాపిన స్తంభములుగల యిండ్లనుండి పైకిఁ జిమ్మిన అరుణకాంతులతో సంక్రమించిన మేఘములు, లంకా పట్టణ మనెడు కొలిమిలో క్రాగిన యినుపపళ్లెములా యనునట్లు కనపడెను

మంచుకాలము

క. క్షేత్రములు పుండ్రిపాకప
విత్రము లగుఁ, గరుడు వారుపెరుగు పరఁగెడున్,
గాత్రములు ఘుసృణచర్చా
పాత్రము లగు, హైమనప్రభావ మయారే!

— ఆంధ్రబిల్హణ

హేమంతకాలములో పండిన చెఱకుతో పంటభూములు నిండియుండును, గడ్డకట్టిన పెరుగు విరివిగా లభించును, చలికి పగుళ్లు వారకుండుటకై శరీరముపై కుంకుమపూవు గంధము పూయబడియుండును ఆహా! యేమి యీ హిమఋతువు ప్రభావము

స్వాతంత్ర్య ఉద్యమంలో యీ రెండు విభిన్న శక్తులను ఏకంచేసి పటిష్ఠమైన జాతీయ సమైక్యతా రూపాన్ని సృష్టించడంలో గాంధీజీ చరిత్రాత్మకమైన పాత్ర నిర్వహించారు. నేడు జాతిపితగా గౌరవించబడే అనన్య సామాన్యమైన యీ వ్యక్తియే తీవ్రవాదులు, మితవాదులలోని ఉత్తమ అంశాలకు వారసుడు. ఆయన స్వతహాగా మితవాదిగా వ్యవహరించినప్పటికీ గోఖలేను తన రాజకీయ గురువుగా చెప్పుకున్నాడు.



స్వాతంత్ర్య ఉద్యమం- సర్వత్ర వెల్లివిరిసిన చైతన్యం

—డాక్టర్ కరణ్ సింగ్

శతాబ్దాల తరబడి విదేశీయ పరిపాలనలో దాస్యశృంఖలా బద్ధమై చివరకు ఆ శృంఖలాలను త్రెంపుకుని స్వేచ్ఛావాయువులను భారతదేశం పీల్చిన ఘటన చరిత్రలో ఒక గొప్పసంఘటన. ప్రపంచ జనాభాలో ఏడవవంతు జనాభా నవ్యజీవనపథంలోకి అడుగు పెట్టాలని కలలుగనీ, భవిష్యత్తుపైన విశ్వాసాలను నింపుకునీ ఆవిధంగా ఒక సరికొత్త వెలుగులోకి- స్వాతంత్ర్య భానూదయ అరుణారుణ కాంతిలోకి — అడుగుపెట్టారు. భారత స్వాతంత్ర్య భానూదయ వేళ మనం వున్నందువల్ల చరిత్రలో దాని ఘనతనూ, ప్రాముఖ్యాన్నీ పూర్తిగా గుర్తించేపాటి స్థితి మనకు వుండదు. అయినప్పటికీ యీ వెలుగు రేఖలను మనం దర్శించగలగడం, యీ సంఘటనకు సమకాలీనులమై వుండడం — అది నిజంగా మన అదృష్టం. స్వాతంత్ర్యోద్యమ కాంతులు పరచుకుంటున్న ఆ ప్రాతఃకాలవేళ పసిడిహృదయాలకు మరింత ఆనందదాయకం. ఈ విషయాన్నే ఓ కవి యిలా గానంచేశాడు.

"ఈ స్వాతంత్ర్యోదయ అరుణారుణ కిరణాలను దర్శించగలగడం అదృష్టం ఎవరికైనా అందునా, ఆ వెలుగులు పరచుకునే సమయంలో యువకులమై వుండడం మరీఅదృష్టంసుమా మిత్రమా."

పందొమ్మిదవ శతాబ్దంలో ప్రారంభమై క్రమానుగతంగా జాతీయోద్యమానికి దారితీసిన భారతీయ పునరుజ్జీవన కాలంనుండి స్వాతంత్ర్యానంతర కాలం వరకు జరిగిన సంఘటనలను మీముందుంచడానికి ప్రయత్నిస్తాను. 1947 లో ఫలవంతమైన మన స్వాతంత్ర్య పోరాటానికీ, జాతీయావిర్భావానికీ అంకురార్పణ వెనక చాలా కాలం క్రిందటే - అంటే సిపాయిల తిరుగుబాటు నాడే — జరిగిందనవచ్చు. ఆ సంఘటనే ప్రజలలో జాతీయ భావాన్ని కలిగించడానికి నాంది అయ్యింది. ఆ తిరుగుబాటు అప్పట్లో నిర్దాక్షిణ్యంగా అణచివేయబడింది. పద్దెనిమిదివందల అరవై ప్రాంతంలోనే భారతదేశం విదేశ పరిపాలకుల పాదాలచెంత అసహాయస్థితిలో పాదాక్రాంతం కావలసివచ్చింది. ఆనాటి యీ సంఘటనను కళ్ళారా చూసినవా రెవరైనా పాదాక్రాంతులైన యీ ప్రజలు, శతాబ్దంలోపునే ఒక గొప్ప స్వాతంత్ర్యరాజ్యంగా అవతరించగలరని భావించి వుండరు. కాని స్వాతంత్ర్య రాజ్యం అవతరించింది. ఈ అవతరణకు పంధొమ్మిదవ శతాబ్దారం

శంలోని భారతీయ పునరుజ్జీవనమే దీనికి ప్రాతిపదిక వేసింది.

ఆంగ్లేయుల రాకవల్లనే భారత దేశంలో పునరుజ్జీవనం మొగ్గ తొడిగింది. గతంలో అనేక విదేశ దండయాత్రలకూ, దోపిడీలకు భారతదేశం లోనుకావలసి వచ్చిందికానీ ఆంగ్లేయులు వచ్చినతర్వాతనే పూర్తిగా విజాతీయులూ, సాంకేతికంగా పురోగాములూ అయిన ప్రజల ఆధిపత్యంక్రిందకు వెళ్ళినట్టయ్యింది. ఆంగ్లేయుల ప్రభావం మనపై గాఢంగానూ, శాశ్వతంగానూ, బహుముఖంగానూ ప్రసరించింది. ఒకసారి చరిత్రలోకి దృష్టిని ప్రసరించిచూస్తే, ఆంగ్లేయులు దమననీతితో రాజ్యపాలన సాగించినప్పటికీ వారు భారతదేశంలో పునరుజ్జీవనానికి అవసరమైన ప్రాథమిక పరిస్థితులను అనేకమైనవాటిని కల్పించి ఆధునిక భారత జాతీయతాభావానికి అంకురార్పణ చేశారని వొప్పుకోక తప్పదు. కొంతవరకు రాజకీయ సమైక్యత, పరిపాలనా కేంద్రీకరణ, ఆధునిక పరిపాలనా పద్ధతి, రవాణా, వార్తాసౌకర్యాల అభివృద్ధి, గ్రామీణ స్వయంసమృద్ధి విచ్ఛిత్తి, జాతీయ ఆర్థికవిధానం — మొదలైన వెన్నో యీ పునరుజ్జీవనంలో వున్నాయి. వీటన్నిటినీ మించి ఆంగ్ల భాషాబోధనను ప్రారంభించడం చెప్పుకోవాలి. దీనివల్ల పాశ్చాత్య స్వేచ్ఛావాదన వాయువులు బహుధా ప్రసరించి, విస్తరిల్లి భారతీయ రాజకీయాల అభివృద్ధికి ఎంతగానో దోహదం చేశాయి. అంతేగాదు, భారతీయ జీవనవిధానంలో అన్ని కోణాల లోకీ యీ ప్రభావం విస్తరిల్లింది. వలస రాజ్యాలను నెలకొల్పుకున్న యితర సామ్రాజ్యాలవలెనే ఆంగ్లేయులు కూడా వలసదేశాల ప్రజలను కొల్లగొట్టి, యిబ్బందులకు గురిచేసినప్పటికీ, ఆ ధోరణివల్లనే భారతదేశంలో మానసిక వికాసమూ, రాజకీయ చైతన్యమూ తలెత్తి ఆ రాచరికపు వ్యవస్థనే కదిలించివేసి స్వాతంత్ర్యాన్ని సంపాదించుకోవడానికి వీలయ్యింది.

ఈ పునర్జీవనం హిందూమతంలో అనేక సాంఘిక సంస్కరణల ఉద్యమాల పరంపరతో ఆరంభమయ్యింది. ఇలా అంటున్నానంటే భారత దేశంలోని యితరమతాలు భారత జాతీయతా భావ వ్యాప్తికీ, స్వాతంత్ర్య సముపార్జనకూ ఏమీచెయ్యలేదని కాదు. మన జాతీయ సంస్కృతిని రూపొందించుకోవడానికి ఇస్లాముమతం ఎంతగానో తోడ్పడింది. భారతదేశంలోని అధిక సంఖ్యలో ముసల్మానులు, తర్వాత వేరై విడిపోయినప్పటికీ, ఆదిలో, జాతీయోద్యమం ప్రారంభమైననాటినుండి చాలా ప్రముఖపాత్ర వహిస్తూవచ్చారు - మౌలానా మహమ్మద్ఆలీ మౌలానా షౌకత్ఆలీ డా. ఖాన్‌సాహెబ్, అబ్దుల్ గఫార్ ఖాన్, డా జకిర్ హుస్సేన్ వంటివారు స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖపాత్ర వహించిన విషయం సర్వజన విదితమే. ఉత్తర భారతంలోని శిక్కులు ఎప్పుడూ దేశానికి కుడిభుజంగానే వుంటూవచ్చారు. బొంబాయిలోని పార్శీతెగవారు నిజానికి తక్కువ జనాభా అయినా జాతీయోద్యమంలో ఎంతగానో తోడ్పడ్డారు. అదే విధంగా క్రైస్తవులూ, తదితరమతాల వారూకూడా.

అయితే భారతదేశంలో అధిక సంఖ్యాకులు హిందూప్రజలనీ, భారత జాతీయ సంస్కృతీ వికాసాలకు హిందూమతం ఒకరూపాన్ని సిద్ధపరిచిందనీ ఒప్పుకోక తప్పదు. అనేకమైన విజయాలకు అది ఒక గొప్ప సృజనాత్మక శక్తిగా పనిచేసింది. విదేశీయపరిపాలన వత్తిడిని మొదట గుర్తించిన బెంగాలులోనే ఆధునిక పునర్జీవనం ఆరంభమైంది. ఆధునిక భారత దేశంలో హిందూమతసంస్కర్తల్లో మొట్ట మొదటివాడు రాజా రామమోహన్ రాయ్. 1828 లో బ్రహ్మసమాజాన్ని ఆయన స్థాపించడం ఒక గొప్పవిషయం. దేవేంద్రనాథ టాగూర్, కేశవచంద్రసేన్ లతోసహా అనేకమంది, ప్రముఖ బెంగాలీ నాయకులు యీయన అడుగుజాడల్లో నడిచారు. రాజా రామమోహన్‌రాయ్ అనుయాయులైన దేవేంద్రనాథ టాగూర్, కేశవచంద్రసేన్ లు యిరువురూ రాయ్ ఉద్యమాన్ని వేరే పేర్లతో వ్యవహరించినప్పటికీ మొత్తం మీద ఆ ఉద్యమ అభివృద్ధికి దోహదకారులయ్యారు. 1867 లో మహదేవ్ గోవింద రనడే, రామకృష్ణ గోపాల్ భండార్కర్ లు బొంబాయిలో ప్రార్థనసమాజాన్ని స్థాపించిన తర్వాత, 1875 లో స్వామీ దయానంద సరస్వతి పంజాబులో ఆర్య సమాజాన్ని నెలకొల్పిన తర్వాత, రాజకీయ, సాంఘిక సంస్కరణలకు మరింత అవసరము, అవకాశము కలిగాయి. మతంపేరుతో యింతవరకూ చెలామణి అవుతూవచ్చిన అపహాస్య పూరితమైన నిషేధాలనూ, బహిష్కరణలనూ, మూఢ నమ్మకాలనూ ధైర్యంగా, ప్రత్యక్షంగా ఎదుర్కోవడం జరిగింది. క్రమక్రమంగా ప్రజలలో వాటిపై పట్టు సడలడం ప్రారంభమైంది.

మరోవైపున మన ప్రాచీన సాంస్కృతీ విభవాన్ని తిరిగి పునరుద్ధరించుకోవడం ఆరంభమైంది. ఇక్కడ బ్రిటిష్, పాశ్చాత్య పండితులకు మనం ఎంతైనా కృతజ్ఞత చూపుకోవలసివుంది. వెనకటి మన అపూర్వ ప్రాభవాలను, వెలుగులను, బహుముఖాలుగా సాధించిన విజయాలను వెలుగులోకి తీసుకునివచ్చే అపూర్వకృషి సలిపిన ప్రిన్సెప్, హాల్జ్, కన్నింగ్‌హాం, ఫెర్గూసన్, విలియమ్స్, మాక్స్‌ముల్లర్ వంటి ఆంగ్ల, పాశ్చాత్య పండితులకు మన దేశం ఎంతైనా ఋణపడివుంది. కొత్తగా వెల్లివిరుస్తున్న విజ్ఞానానికి మన ప్రాచీన ప్రాభవాన్ని గూర్చిన పరిజ్ఞానం ప్రోత్సాహ

కరంగా వుంటూవచ్చింది ప్రజలలో కొత్తగా వెల్లివిరుస్తున్న యీ విజ్ఞానమే స్వాతంత్ర్య పోరాటానికి బాట వేసింది హిందూమత వేదాలను విరివిగా అనువాదం చేసి చదువుకున్న భారతీయులలో తమ ప్రాచీన చరిత్రపై గర్వాన్నీ, అభిమానాన్నీ వారిలో కలిగించడానికి కారణమైన వేదాంతసంఘం కృషిని యీ సందర్భంలో ప్రత్యేకంగా చెప్పకతప్పదు.

ఈ ఉద్యమాలన్నీ హిందూమత పరిధికి ఆవలనే జరిగాయి ఈ మానవ మహాసముద్రాన్ని ప్రయోజనపూర్వకమైన, అభ్యుదయ జనితమైన ఆదర్శశిఖరాలవైపు కదలించాలంటే సాంప్రదాయకమైన హిందూమతంలోనే అంతర్లీనంగా ఒక నొక తిరుగుబాటు అవసరం ఇదికూడా బెంగాలులోనే ప్రారంభమైంది రామకృష్ణ పరమహంస (1836–1886) వల్ల హిందూమతంలో ఆత్మశుద్ధి జరిగింది పునరుజ్జీవనం కొత్తశక్తిని పుంజుకుంటూ ఒక కొత్త పునరుద్ధరణకై ఎదురుచూస్తున్న తరుణంలో యీ అసాధారణ ప్రజ్ఞాధురీణుడు ఆధ్యాత్మిక కాంతిపుంజాలను నలువైపులకూ వెదజల్లే సమున్నత గిరిశిఖరమై విలసిల్లారు ఈ మహామనీషి, జ్ఞానయోగి పాదపద్మాల చెంతకు బెంగాలు బెంగాలంతా, లాయర్లూ, డాక్టర్లూ, పరిపాలకులు, నర్తకులు, విద్యార్థులు. జ్ఞానులు అందరూ వాలిపోయారు స్వామి వివేకానందుడుగా ప్రపంచ ప్రసిద్ధుడైన నరేంద్రనాథదత్ వీరి ముఖ్య అనుయాయుడు

ఆధునిక భారతదేశ దాస్యవిమోచనలో స్వామీ వివేకానంద ప్రసంగాలూ, రచనలూ ఒక కొత్త అధ్యాయాన్ని తెరిచాయి ఉన్నత వేదాంత సూత్రాలను క్షుణ్ణంగా ఆకళింపు చేసుకుని, వాటికే అంకితమైన ఆయన సంకుచిత అభిప్రాయాలను నిశితంగా ఖండించాడు హైందవ మత ప్రతిష్ఠకు విఘాతం కలిగించిన సాంఘిక దురాచారాలకు, కాఠిన్యానికి వ్యతిరేకంగా ఆయన ఉద్యమించారు సదాచారం పేరుతో విపరీత నిషేధాజ్ఞలతో నిండిన "వంటింటి మతాన్ని" ఆయన తిరస్కరించారు. బాధితులకు, పీడితులకు, దీనులకు సహాయపడాలని ఆయన అర్థించాడు భారదేశంలో అశేష ప్రజానీకం దౌర్భాగ్యస్థితిని సహించలేకపోయాడు. సర్వవ్యాప్తమైన దౌర్భాగ్యస్థితిని మెరుగుపరచగలిగిన మతాన్ని ఆయన కనుగొనలేకపోయాడు

భారతీయ ఆధ్యాత్మిక ఔన్నత్యం గూర్చి, భౌతిక దౌర్భాగ్య స్థితినిగూర్చి, వివేకానందుడు జాతికి తెలియచేసి జాతిలో నూతన చైతన్యాన్ని కలిగించారు ఆయన అసంఖ్యాకమైన రచనలు, ఉపన్యాసాలు భారతీయ పునరుద్ధరణపై ప్రభావం కలిగించడమే గాక క్రొత్త దృక్పథాన్ని కలిగించా యనికూడ చెప్పవచ్చు ఒకవైపు మన తత్వవేదాంత శాస్త్రాల ఔన్నత్యాన్నీ, మహర్షుల, ఉపనిషత్తుల బోధనల మహిమనూ వివరిస్తూనే ఆధునిక విలువల ప్రాముఖ్యతను. పీడిత మానవుల సేవ, ఆర్థిక విముక్తి అవసరాలను నొక్కి వక్కాణించాడు అన్నిమతాలు విభిన్న మార్గాలలో ఒకే లక్ష్యసాధనకు కృషి చేస్తున్న విషయాన్ని గుర్తించాలని ఆయన కోరాడు. యీ దృష్ట్యా మత విభేదాలు అల్పమైనవని ఆయన అన్నారు మంత్రముగ్ధమైన భరతావనికి ఆయన నూతన ఉజ్వల భవిష్యత్తును చూపాడు.

నూతన వివేకం ఆధ్యాత్మిక జాగృతి వల్ల రాజకీయరంగంలోకూడా పురోభివృద్ధి స్థాయి పెరిగింది విచిత్రవిషయమేమిటంటే యీ మార్గాన్ని అవలంబింపజేసింది ఒకఇంగ్లీషువ్యక్తి 1885లో ఎలెన్ అక్టేవియన్ హ్యూమ్, భారత జాతీయ కాంగ్రెసును నెలకొల్పాడు ఆ విధంగా మన రాజకీయరంగంలో ఆయన క్రొత్త అధ్యాయాన్ని ప్రారంభించాడు దాదాభాయి నౌరోజీ, ఫిరోజ్‌షా మెహతా, మహాదేవ్ గోవింద రనడే, రాష్బిహారిఘోష్, గోపాలకృష్ణ గోఖలే వంటి అసమాన దేశభక్తులు, కార్యదక్షులైన మితవాదులు అనేక సంవత్సరాలు కాంగ్రెసుపై ఆధిపత్యం వహించారు. కాంగ్రెసును ప్రారంభించినప్పటినుండి కూడ వారు రాజ్యాంగ విషయక ప్రాముఖ్యతను, ఉన్నత భావనాస్థాయిని పెంపొందించారు అంతేగాక బ్రిటిష్ వారిలోని మంచిని స్వీకరించే ప్రయత్నం కూడ చేశారు

అయితే 1895 వరకు కాంగ్రెసులోని యువకులు తీవ్రవాదులు అసంతృప్తిని అసహనాన్ని ప్రదర్శించ నారంభించారు. శ్రీ అరవింద ఘోష్ వర్ణించినట్లు "అర్జీలు అభ్యర్థనలు, నిరసనలు" విధానంగల మితవాదులలో ఉద్రేకమూ, చైతన్యమూ లోపించాయనీ, అవి లేకుండా దేశానికి స్వాతంత్ర్యం లభించదనీ వారు భావించేవారు తీవ్రవాదులలో బాల గంగాధర్ తిలక్, బిపిన్‌చంద్రపాల్, లాలా లజపతిరాయ్. శ్రీ అరబింద్ ముఖ్యులు

ప్రముఖ బెంగాలీ రచయిత బకించంద్ర చటర్జీ రచనల ద్వారా బెంగాల్ నాయకలు శ్రీ అరవిందుడు. యితర తీవ్రవాద నాయకులు ప్రభావితులు అయినారు ఆయన నవల "ఆనందమఠ్" ప్రత్యేకంగా మొత్తం జాతిని ఉర్రూతలూగించింది ఆనందమఠ్‌లోనే ప్రఖ్యాత గేయం 'వందేమాతరం' ఉన్నది. ఈ మాతృదేశ స్తవాన్నే జాతీయ ఉద్యమం ప్రతిధ్వనింపజేసింది ఐరిష్ జాతీయ విప్లవాదులు, ఇటలీలోని రిసరోజిమెంటో ఉద్యమాలు తీవ్రవాదులను ప్రభావితం చేశాయి

మితవాదులు, తీవ్రవాదుల మధ్య చెలరేగిన అభిప్రాయభేదాలు తీవ్రరూపం

దాల్చి 1906 లో సూరత్‌లో జరిగిన కాంగ్రెసు మహాసభలో పరాకాష్ఠ నందుకున్నాయి. ప్రభుత్వ సహాయం, ప్రోత్సాహం ఉన్న మితవాదులు సూత్రప్రాయంగా నెగ్గినప్పటికీ ఆచరణ రీత్యా తీవ్రవాదులకే విజయం లభించింది. జాతీయ ఉద్యమాన్ని ప్రజా బాహుళ్యం పరం చేయడంలో ప్రప్రథమంగా వారు కృతకృత్యు లయ్యారు. పూర్ణ స్వరాజ్య మనేవారి నినాదం దేశంలోని లక్షలాది మంది ప్రజలలో నూతన చైతన్యాన్ని రేకెత్తించి, జాతీయ ఉద్యమంలో ఎంతటి త్యాగాలకైనా వెనుదీయక ప్రాణాలర్పించడానికి కూడ సంసిద్ధుల య్యే విధంగా నిర్భీతినీ దృఢసంకల్పాన్నీ కలిగించింది. ఈ తీవ్ర ఉద్రేక భావం ఫలితంగా దౌర్జన్యం, బాంబులు వేయడం, రైలుమార్గాలను ధ్వంసం చేయడం, రాజకీయ హత్యలకు కూడ వెనుదీయని పరిస్థితులు ఏర్పడ్డాయి. స్వాతంత్ర్య ఉద్యమంలోని యీ రెండు భిన్నశక్తులను ఏకంచేసి పటిష్ఠమైన జాతీయ సమైక్యతా వాదాన్ని సృష్టించడంలో గాంధీజీ చరిత్రాత్మకమైన పాత్ర నిర్వహించారు. నేడు జాతిపితగా గౌరవించబడే అనన్య సామాన్యమైన యీ వ్యక్తియే తీవ్ర వాదులు, మితవాదులలోని ఉత్తమ అంశాలకు వారసుడు. ఆయన స్వతహాగా మితవాదిగా వ్యవహరించినప్పటికీ గోఖలేను తన రాజకీయ గురువుగా ఆయన చెప్పుకున్నాడు. అన్ని సమస్యలను నిర్మాణాత్మక దృష్టితో సౌమ్యతతో పరిశీలించడం, దౌర్జన్యం, హింసను నిర్జించడం, బ్రిటిష్ సంప్రదాయాలలోని మంచిని స్వీకరించడంవంటి ఆయనలోని అంశాలు యీవిషయాన్ని బలపరుస్తాయి. ఆయనప్పటికీ అనేకవిధాల ఆయన తీవ్ర వాదులకన్నా ఎక్కువగా వ్యవహరించే వాడు. పూర్ణస్వరాజ్యంసూత్రాన్ని అసందిగ్ధంగా ఆమోదించడం; బహిష్కరణ, నిరాహారదీక్ష, స్వదేశీ ఉద్యమ విధానాలను ఆచరించి వాటిలో పరిపూర్ణత సాధించడం; మతంలోని అంతర్గత విలువలు తెలుసుకోవడం: రాజకీయ పోరాటంలోని సన్నిహిత సంబంధంగూర్చిన ఆలోచన; ప్రజాబాహుళ్యానికి నివేదన; ఇవన్నీ ఆయనలోని తీవ్రవాదధోరణిని వ్యక్తంచేస్తాయి, వీటికితోడుగ, తాను స్వయంగా అమలులోకి తెచ్చి అహింస, సత్యాగ్రహాలకు ప్రత్యేక నైతిక ప్రతిపత్తిని కల్గించారు. వెనుకబడిన వర్గాలు ప్రత్యేకంగా హైందవ సంఘానికి అవమానకరంగా నిల్చిన షెడ్యూలు కులాలు అని పిలువబడే వర్గాలను గూర్చిన ఆయన ఆసక్తి; స్వమత దురభిమానం; మూర్ఖత్వాలపై ఏవగింపు; సంఘానికి మూల ప్రాతిపదికగా గ్రామాన్ని పునర్వ్యవస్థీకరించడం; భారత రైతాంగం సహాయ సహకారాలను పొందడంలోని ప్రత్యేకత; ఉన్నత నైతిక విలువలు, ఆత్మశుద్ధి ప్రాధాన్యతలను నిరంతరం వక్కాణించడం; వీటికితోడు ఆయనలోని అనేక యితరఅంశాలు కారణంగా గాంధీజీ జాతిజీవనంలో అసమాన చిరస్థాయిని సాధించారు.

1905లో జపాన్, రష్యాను ఓడించడం ఆసియాదేశాలకు ఆత్మవిశ్వాసం కలిగించింది. దీనితో పశ్చిమరాజ్యాల శక్తి అజేయమైన దేమీ కాదని ప్రప్రథమంగా నిరూపితమైంది. ఆసియాదేశాలకు అవసరమైన క్రమశిక్షణ శక్తి సంపదలు ఒనగూడిన పక్షంలో అవి విజయాన్ని సాధించగలుగుతాయని ధ్రువపడింది. ఆ తర్వాత సంభవించిన ప్రథమ ప్రపంచ యుద్ధం ఫలితంగా ఐరోపా దేశస్థుల ఆధిక్యత అంతరించింది.

సమానత్వప్రభావం :

1917 లో బోల్షివిక్ విప్లవం వచ్చింది. ఆధునిక చరిత్రలో యిది మైలురాయిగా నిలుస్తుంది. ఐరోపాలోని అనేక జాతీయులకు మార్క్స్, ఎంజిల్స్ ఆశయాలు మార్గదర్శకమైన సిద్ధాంతాలైనాయి.

కాంగ్రెసులోని అప్పటి యువ కార్యకర్తలపైన ప్రత్యేకంగా సుభాస్‌చంద్ర బోస్, జవహర్‌లాల్ నెహ్రూలవంటి వ్యక్తులపైన మార్క్స్ సిద్ధాంతాలు ప్రభావితం చేశాయి. అయితే విభిన్న మనస్తత్వాలు కారణంగా వారు భిన్న రీతుల్లో వ్యవహరించారు. అప్పటి రష్యా కమ్యూనిస్టులలోని విమోచనోద్యమ కార్యకర్తలు, వారి హింసావిధానాలు కాంగ్రెసు ముఖ్యాశయాలపై ప్రభావం కల్గించలేదు. అయితే ఆర్థికాభివృద్ధి ప్రాముఖ్యతను గుర్తింప జేయడంలో మార్క్స్ సిద్ధాంతాలు సంచలనం కలిగించాయి.


నిజానికి, అప్పటినుండీ స్వాతంత్ర్యోద్యమంలో పాశ్చాత్య స్వేచ్ఛా విధానపు రాజకీయ ప్రజాస్వామ్యంతో మార్క్స ఆర్థిక సమానత్వ వాదాన్ని జోడించాలనే ప్రయత్నం ఉద్దేశ్యపూర్వకంగా జరిగింది. ఇది మన జాతీయాభ్యుదయ కార్యక్రమంలో ప్రధానమైన అంశంగా ఉంటున్నది.

1947లో స్వాతంత్ర్యము వచ్చిన తరువాత క్లిష్టమైన ఆ ప్రారంభదశలో జాతికి మార్గదర్శకత్వము వహించవలసిన బాధ్యత గాంధీజీ వారసుడైన జవహర్లాల్ నెహ్రూమీద పడింది. సరియైన లక్ష్యాలను సాధించడంలో తప్పుడు మార్గాలు విజయవంతం కావని, లక్ష్యాలవలెనే వాటిని సాధించుటకు అనుసరించే మార్గాలుగూడా ఉన్నతము ఉండవలెనను గాంధీ సిద్ధాంతాన్ని పండిట్ జీ- సెక్యూలరిజం, ప్రజాస్వామ్యాలలో తమకున్న ప్రగాఢమైన అనుబంధంతో— క్లిష్టమైన రంగాల్లో అనుసరించారు.

అయినా స్వతంత్ర భారతావనికి పండిట్ జీ తాము స్వయంగా గూడ ప్రధానమైన రూపాన్ని ప్రసాదించారు;




రెవెన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి రాజ్‌భవన్‌లో ప్రధానమంత్రికి శ్రీ బ్రహ్మానందరెడ్డి 56వ జన్మదినోత్సవపు సంచికను బహూకరించారు




శ్రీమతి ఇ. వసుమతి రచించిన "కుతుబ్‌షాహి రాజుల కాలపు తెలుగు సాహిత్యం" అన్న గ్రంథాన్ని ప్రధానమంత్రి ఆవిష్కరించారు


'అజేయవీరునికి'
హైదరాబాద్ ఘనసన్మానం



బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రధానమంత్రి ప్రసంగం




ప్రధానికి హైదరాబాద్ ప్రజల జైజైలు



హైదరాబాద్ ప్రజలపక్షాన ప్రధానమంత్రికి మేయర్, శ్రీమతి సరోజినీదేవి పుల్లారెడ్డి సన్మానపత్రం సమర్పించారు

ప్రధానమంత్రి నాగార్జున సాగర్ డాం సందర్శన.


147 కోట్ల రూపాయల నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు అకుంఠితమైన, అవసరమైన సహాయాన్ని అందించడం జరుగ గలదని డిసెంబరు 12 న ప్రాజెక్టు సందర్శించిన ప్రధాని హామీయిచ్చారు.




ప్రధానమంత్రి డిసెంబర్ 12న నాగార్జునసాగర్‌లోని "విజయ విహార్" అతిథి గృహానికి కారులో వెళ్తున్న దృశ్యం




నాగార్జునసాగర్ ఆనకట్ట ప్రాంతంలో ప్రధాన మంత్రికి వేలకొద్ది ప్రజానీకం ఉత్సాహంగా స్వాగతం యిచ్చారు.



విజయవిహార్ అతిధి గృహంవద్ద ప్రధానికి పూలహారాన్ని వేస్తున్న ముఖ్యమంత్రి.




ప్రధాని నాగార్జునసాగర్ ప్రాంతంలో ఇప్పటివరకు జరిగిన పనిని పరిశీలించుట.




కుడికాలువ ప్రాంతపు సొరంగ మార్గాన్ని ప్రధాని పరిశీలించారు.


నాగార్జునసాగర్‌లో బహిరంగ సభ



ఆహారం, వ్యవసాయం, నీటిపారుదల శాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రధానికి స్వాగతం పలికారు.




"అన్ని అడ్డంకులు తొలగిపోయి ప్రాజెక్టు సత్వరంగా పూర్తికాగలదని ఆశిస్తున్నాను–" బహిరంగసభలో ప్రధాన మంత్రి




బహిరంగసభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి

రాజమండ్రిలో ప్రధానమంత్రి

"గోదావరి జిల్లా ప్రజల ఉత్సాహం నాకు ఉల్లాసం కల్గించింది."




ప్రధానమంత్రి డిసెంబరు 12న, రాజమండ్రికి విచ్చేశారు.



రాజమండ్రిలో అధిక సంఖ్యలో ప్రధానికి ప్రజల స్వాగతం.



రాజమండ్రి విమానస్థావరంవద్ద అధికారులు అనధికారులతో ప్రధానమంత్రికి పరిచయం.



స్వాగత సంరంభం



శ్రీమతి లలితాశాస్త్రికి బాల బాలికల సుస్వాగతం.



ప్రధానికి తిలకంపెట్టుతున్న శ్రీమతి సోమాని.

ఆయన వామపక్ష స్వేచ్ఛావాదాన్ని, విదేశ వ్యవహారాలలో ఆయన అలీనవిధానాన్ని ప్రత్యేకంగా పేర్కొనాలి. దేశం సత్వరంగా ప్రజాస్వామిక సామ్యవాదంవైపు పురోగమించాలను ఆసక్తితో తీవ్రస్వభావం కలిగిన మానవతావాది ఆయన సైన్సు, టెక్నాలజీలో ఆయనకు గాఢమైన విశ్వాసం, యివి వెనుకబడినటువంటి మన సమాజాన్ని అభివృద్ధి చెందిన పాశ్చాత్యదేశాల స్థాయికి తీసుకరాగలవని ఆయన విశ్వసించాడు మూఢ నమ్మకాలకు, మత దురభిమానాలకు ఆయన తీవ్ర వ్యతిరేకి. ఏ విధమైన మతసంస్థ నైనను నిస్సంకోచంగా ద్వేషించి తన వ్యతిరేకతను తెలియజేసేవాడు సర్వాధికారాలు కలిగి ఉన్నప్పటికీ ఆయన ప్రజాసామ్యవాది ఈ దేశంలో పార్లమెంటరీ విధానాన్ని సువ్యవస్థగా రూపొందించడానికి అమితంగా సహకరించాడు.

తమజీవితాలనే అంకితం చేసిన హిందూ సంస్కర్తల పట్టుదల, రాజ్యాంగ చట్టనిర్మాణము, తీవ్రవాదుల అతివాద సిద్ధాంతము, గాంధీజీ నమ్మిన అహింస, సత్యాగ్రహ సూత్రాలు, హరిజనోద్ధరణకై ఆయనచేసిన అనంతమైన కృషి, జవహర్లాల్ నెహ్రూ ప్రవేశపెట్టిన ప్రజాస్వామ్య, సెక్యులరిజము, ప్రణాళికలు, పంచశీలలు, స్వాతంత్ర్యానంతర తరానికిస్వతంత్రోద్యమం ద్వారా లభించిన పరిపాలనా విధానంలో భిన్నమైన మార్పులు తెచ్చినవి.

మనము వారసత్వంగా పొందిన వాటిలో ఇవన్నీ కొంత భాగము.

మాలవ్యా, రాధాకృష్ణ పండితుల సామర్థ్యము, అంబేడ్కర్, బి యన్. రావుల నిశితమైన రాజ్యాంగదృష్టి, మేధావంతులైన టాటా, బిర్లాలవంటి పారిశ్రామికవేత్తల మార్గదర్శకత్వము మరియు ఇతర అనేక కారణాలవలన, ప్రతిభాన్వితులైన ఎందరో స్త్రీ పురుషుల చేత మా జాతీయ జీవనము సువిశాలమై భాగ్యవంతమైనది జాతీయోద్యమము నుండి మేము రెండు ముఖ్యమైన విషయాలను నేర్చుకొన్నాము. మొట్టమొదటిది, స్వాతంత్ర్య సమరమున, ఉత్సాహముతో అశేష ప్రజానీకము పాల్గొనిన సందర్భములో ఉద్భవించిన (సామాన్య) సామ్యవాద భావాలు, రెండవది, విదేశీ పరిపాలనకు విరుద్ధముగా కొనసాగిన బ్రహ్మాండమైన ఉద్యమ ఫలితముగా కల్గినది, "అధికారముపట్ల వ్యతిరేకభావము"

మేమువారసత్వముగాపొందినవానిలో అంతగా ప్రోత్సాహ జనకముగానివి ఎన్నో సమస్యలు కలవు ఉపఖండాన్ని చీల్చి, భాగములుగా మార్చడము చాలా విచారకరమైన విషయం. అందువలన కోట్లకొలది మాదేశ ప్రజలు పతనమై, చనిపోవడమే కాకుండా దాని ప్రభావము నేటికిని మా జాతీయ జీవనంపై కానవచ్చుచున్నది. నేడు పాకిస్తాన్ సార్వభౌమాధికారముకలస్వతంత్ర దేశము దాని శ్రేయస్సును మేము కాంక్షించుచున్నాము. కాని, విభజనవలన స్వల్ప సంఖ్యాకవర్గ ప్రజలు, ఒక దేశమునుండి మరొక దేశమునకు అసంఖ్యాకముగా వలస వెళ్ళుచున్నందున కలుగు తాత్కాలికమైన కష్టములే కాకుండా, స్వాతంత్ర్యానంతర తరమువారికి, ఎన్నో చిక్కులతో కూడిన అనేక జటిలమైన సమస్యలకు అది హేతువైనదన్నది, త్రోసిరాజనరాని సత్యము.

స్వాతంత్ర్యానంతరము, పొందిన వానిలో మమ్ములను మిక్కిలి కృంగదీసిన సమస్యలు, బీదత్వము, ఆర్థిక యిబ్బందులు, విభిన్న రూపాలుగా విజృంభించిన చైతన్య రహితమైన సాంఘిక పరిస్థితులు, మరియు పరిమితమైన నూతన శాస్త్రీయ పద్ధతులు. వీని ప్రభావము ప్రత్యేకముగా నిరక్షరాస్యత ఎక్కువగా యున్న మా పల్లె ప్రాంతాలలో అధికముగా కలదు. అయినా యిప్పుడిప్పుడే చెప్పుకోదగ్గ అభివృద్ధి కానవచ్చుచున్నది. పరదేశ ప్రభుత్వము పూరించని ఎన్నో లోట్లు, స్వాతంత్ర్యానంతరము మాలో ఉండెను అవి నేటికిని మా ప్రగతికి ప్రతిబంధకముగా నున్నవి. స్వాతంత్ర్యముతో పాటు, మాలో భావవిప్లవము వచ్చినది కాని పరంపరగా వచ్చుచున్న బలహీనతల వలన, ఇన్ని లోటుపాట్లు పూరించుటకు మాకున్న పరిమిత స్తోమత చాలదని తోచినది అందువలన స్వాతంత్ర్యానంతరము, అనవసరమైనవి వదిలి, ఆశాజనకముగా క్లిష్టమైన బాధ్యతలు నిర్వహిస్తూ, అవసరాలకు అనుగుణముగా ప్రవర్తించుట నేర్చుకొన్నాము.



స్వశక్తి సమన్వితులం కావలసిన అవసరం

రక్షణ-ఉత్పత్తి

వి. వి. గిరి

ఇటీవలి భారత - పాకిస్తాను ఘర్షణవల్ల అనేకమైన ముఖ్య సమస్యలను మనం పరిష్కరించుకోవలసిన అవసరం బాహాటంగా తెలియవచ్చింది రక్షణకు సంబంధించిన రంగంలోనూ, ఇంకా దేశంలో ఉత్పత్తి చేయవలసిన అనేక అత్యవసర వస్తువుల విషయంలోనూ వాటి అవసరాన్ని గుర్తించడానికి వీలుకలిగింది బయటి దేశాలు మనకు కావలసిన సహాయాన్నంతా అందివ్వాలనడం సమంజసమైన కోరిక కాదు అనేక అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించుకోవడానికి వారు యింతవరకూ మనకు సహాయపడ్డారు అందులో సందేహంలేదు అయితే ఆ దేశాలన్నీ, తాము యిస్తున్న యీ సహాయాన్ని, రాజకీయ చదరంగంలో మనల్ని పావులుగా చేయడానికి వినియోగిస్తున్నాయి మనం వారి సహాయాన్ని అర్థిస్తే హృదయపూర్వకంగా వారు మనకు సహాయపడతారన్న భ్రాంతిలో మనం వుండిపోయాం ఇటీవలి ఘర్షణల్లో మన రక్షణ బలాలు అమోఘకృషిచేసి అంతర్జాతీయ ఖ్యాతి నార్జించాయనడంలో సందేహంలేదు దేశంలో నెలకొనివున్న సమైక్యత, ప్రజలలో వెల్లి విరిసిన మాతృదేశభక్తి - యివన్నీ చూస్తే భారతదేశం జాగృతమైందని ప్రపంచం గుర్తించింది

స్వామీ రామతీర్థ అంటుండేవారు "ఒకసారి జాగృతమైన దేశాన్నీ, సరిగ్గా నిద్రమేల్కొన్న దేశాన్నీ ఎప్పటికీ ఓడించడం సాధ్యం కాదు" అని ఇంతవరకూ మనం ఏమి సాధించినా అదంతా అతిస్వల్పం క్రిందే లెక్క పటిష్ఠమైన ఆర్థిక వ్యవస్థను మనం రూపొందించుకోవాలి వెనువెంటనే అనేక కొత్త రక్షణ పరిశ్రమలను ప్రారంభించడంతోపాటు ప్రస్తుతం ఉన్న రక్షణ పరిశ్రమలను పటిష్ఠవంతం చేసుకుని సమర్థవంతమైన సైన్యాన్ని తయారుచేసుకోవలసిన అవసరాన్ని యీ ప్రస్తుత ఆత్యయిక పరిస్థితి మనకు తెలియజెప్పింది ఇంత మాత్రం సాధిస్తే సరిపోదు రక్షణ, అభివృద్ధి రెండూ కలిసే ప్రయాణం చేయాలి ఒక రంగంలో మనం కుంటుపడి వున్నామంటే ఆ ఫలితాలు మరో రంగంమీద కూడా ప్రతిఫలిస్తాయి రెండు రోజుల క్రిందటే మన ప్రియతమ భారత రథసారథి ఒక కొత్త నినాదాన్ని చెప్పారు, 'ఆయుధాలకు ఆహారం' అని. మామూలు మాటలు కావివి ఇందులో ఎంతో అర్థం యిమిడివుంది. దీన్ని పూర్తిగా అర్థం చేసుకుని ప్రతి రంగంలోనూ ఉత్పత్తిని పెంచడానికి ప్రతి పౌరుడూ కృషి చేయాలి

విదేశీయ సహాయాన్ని వినియోగించుకోవడానికి ఎలాటి అభ్యంతరమూ తెలియజేయని ప్రజలుకూడా, పాశ్చాత్య రాజ్యాలవారు మనకిచ్చే ఆ సహాయాన్ని మొత్తం సమస్యలకన్నిటికీ ముడిపెడుతున్నందుకు, చాలా నిరాశపడ్డారు శీఘ్రగతిని కొనసాగుతున్న మన ఆర్థికాభివృద్ధిని కుంటుపరచే ఏ అడ్డంకునైనా మనం అధిగమించడం ఏమంత కష్టంకాదు

ఉదాహరణకు వ్యవసాయరంగాన్నే తీసుకోండి ఈనాడు దేశంలో నెలకొన్న ఆహారకొరత 6-8 శాతం కన్న మించి వుండదు ఈ కొరతను మనంతటమనమే అధిగమించడం నిజంగా కష్టమా ? మరింత క్రిమిసంహారక, వ్యాధి నిరోధక మందుల వాడకం, చక్కటి నీటి పారుదల సౌకర్యం ఎరువుల సక్రమ వాడకం, మేలుజాతి విత్తనాల ఉత్పత్తి, వినియోగం, యిలా అన్ని రకాలుగా మనం కృషిచేస్తే యీ ఆహారకొరతను అధిగమించడం ఏ మంత కష్టంకాదని నేను విశ్వశిస్తున్నాను ఎక్కువ నేలను సాగులోకి తేవడం ద్వారాకూడా దీనిని అధిగమించవచ్చు. దేశంలోని ప్రతి భూఖండాన్నీ, ఏదో ఒక పంటకాయధాన్యాలో పప్పుధాన్యాలో, కాయగూరలో, పండ్లో, లేదా నేరుగా ఆహారంగా వినియోగించడానికి గాని లేదా పరిశ్రమకు ముడిసరకుగా ఉపయోగించడానికిగాని పనికివచ్చే మరే యితర పదార్థాలనో - పండించడానికిఉపయోగించాలి ప్రతి ఒక్కరూ తీవ్రంగా కృషి చేస్తేనేగాని ప్రయోజనకరమైన ఫలితాలను మనం సాధించలేము వారానికి ఒకపూట ఉపవాసం వుండడం వంటి అతి తేలిక కార్యక్రమాన్ని మనం ఆచరించినా సరే ఆహార పదార్థాలను ఎంతో మిగిల్చిన వారం అవుతాము మనం చేయవలసిందల్లా మన బాధ్యతలను పూర్తిగా గుర్తించడం, ఏ త్యాగానికైనా సంసిద్ధంగా వుండడమూను

పారిశ్రామికోత్పత్తిని గురించి చెప్పేటప్పుడు పారిశ్రామిక ఉత్పత్తిని ఉన్నత స్థాయిలో నిలపాలని చెప్పక తప్పదు దేశం ఆర్థికంగా పురోగమించాలంటే, ప్రజలకు ప్రాథమిక ఆర్థిక సౌకర్యాలు ఏర్పడాలంటే, దేశం తనంతతానుగా

ఆర్థికంగా శక్తివంతం కావాలంటే మనం మరింతగా పరిశ్రమలను నెలకొల్పవలసి ఉంది భారీ పరిశ్రమలను స్థాపించడం చాలా అవసరమని యీ సందర్భంలో నేను నొక్కి-వక్కాణిస్తున్నాను

ఈనాడు మన సాయుధబలాలు దురాక్రమణను సమర్థవంతంగా ప్రతిఘటించి, పాకిస్తానుకు గుణపాఠం నేర్పి, చైనా సవాలుకు తగినరీతిని జవాబు చెప్పడానికి సిద్ధపడివున్నాయంటే అందుకు కారణం – మనం దూరదృష్టితో ఆలోచించి భవిష్యదవసరాలను గుర్తించి ముఖ్యమైన, అత్యవసర ప్రాముఖ్యంగల వస్తువులను మన దేశంలోనే తయారు చేసుకోవడం ప్రారంభించడమే సంఘర్షణ పతాకస్థాయిలో ఉన్నప్పుడు ఆయుధాలను గురించి పాకిస్తాను ప్రతిదేశాన్నీ యాచించడం మొదలెట్టింది మనం చాలా ప్రశాంత చిత్తంతో వుండగలిగాం ఎందువల్ల ? మనం మన స్వంత వనరులమీద ఆధారపడి వున్నాంగనుక మనం మన ఆర్థిక వ్యవస్థకు పటిష్టమైన పునాదులు వేసుకున్నాం అని మనకు తెలుసు మనం యితరులనుగానీ యితర దేశాలనుగానీ సహాయపడమని అర్థించకుండా మన కాళ్ళమీద నిలబడగలశక్తిని సంపాదించుకోవడానికి కొంతకాలం పడుతుందని కూడా మనకు తెలుసు

మరో ముఖ్యసమస్య – విదేశమారకం మన ప్రణాళికల తొలిరోజుల్లో మనం లాభసాటి ప్రయోజనాలను పొందలేక పోవచ్చు అందుకు కారణం భారీ పరికరాలను యంత్రాలను మనం దిగుమతి చేసుకోవలసి వుంది మన ఎగుమతులు పరిమితంగానే వున్నాయి అందువల్ల ఆదిలో లాభసాటి కాకపోవచ్చు అది స్వభావసిద్ధమే అయితే తేయాకు, జీడిపప్పు, జనుము మొదలయిన వాటినే గాకుండా ఇంజనీరింగ్ పరికరాలు, తేలిక యంత్రాలూ, భారీ యంత్రపరికరాలనూ వివిధ దేశాలకు ఎగుమతి చేయడం ద్వారా మన విదేశీమారక ద్రవ్యాన్ని మెరుగుపరచుకునే స్థితిలో యీ నాడు వున్నాం ఇటీవలే నేను బెంగుళూరులోనూ, ఆ పరిసరాలలోనూ వున్న పరిశ్రమలను సందర్శించాను మన పరికరాలను, యంత్రాలను సరఫరా చేయమని అనేక విదేశాలు హెచ్ ఎం టి, కంపెనీకి, ఐ టి ఐ కంపెనీకి ఆర్డర్లు అనేకం పంపాయి అవిచూసి ఆశ్చర్యపోయాను నిజంగా యిది మనకు గర్వకారణం మరిన్ని వస్తువులను ఎగుమతిచేయడానికి యిటుపై యింకా ఏమైనా అవకాశాలున్నాయేమో వెతికి పట్టుకోవాలి ఈ సందర్భంలో ఒకటి చెప్పకతప్పదు మనం వస్తువు నాణ్యాన్ని కాపాడుతూ వుండాలి. వర్తకులు మరొకరి ప్రమేయం లేకుండా తమంతతాము సత్యసంధతతో వ్యవహరిస్తూ, ఎగుమతిచేయడానికి అటు నాణ్యంలోనూ, ఇటు ధరలోనూ అర్హతగల వస్తువులనే ఎగుమతి చేస్తుండాలి

పారిశ్రామికీకరణ దేశాలుగా గుర్తింపబడి, ఆర్థికంగా అభివృద్ధిచెంది ఒక స్థానాన్ని చేరుకున్నదేశాల మార్గంలోనే మనమూ మన ఆర్థిక, సాంఘిక స్వరూపాల్ని మళ్ళించనవసరంలేదు ఇతరదేశాల అనుభవాల్ని కొన్నిటిని ఏరుకుంటే చాలు. మరి అంతప్రోత్సాహకరం కానివాటిని, మెల్లిగాకదిలించే మార్గాలను వదిలివేసి శీఘ్రతరంగా అభివృద్ధి చెందడానికి అవకాశమిచ్చే ఆధునిక, శాస్త్రీయ పద్ధతులను చేబడుతేచాలు యితర అభివృద్ధి చెందిన దేశాల సరసకు చేరుకోవడానికిగాను పాతబడిపోయిన పద్ధతులను చేపట్టి ఒక్కొక్క-మెట్టే ఎక్కుకుంటూ రావడం మనకు కుదురదు కాలం ఎంతో విలువైనది, ఇతరదేశాలకు, అవి అభివృద్ధి చెందడానికి యాభై, అరవై సంవత్సరాలు పడితే ఆ కాలాన్ని మనం పదీ, పదిహేను సంవత్సరాల్లోకి కుదించుకోవాలి ఇదేమంత అసాధ్యమైన విషయం కాదు సమాజంలోని ప్రతివర్గమూ అనవరతమూ తీవ్రంగా కృషిచేస్తే ఇది సాధించడం కష్టం కాదు

పబ్లిక్, ప్రయివేటు రంగాలు రెండింటిలోనూ కార్మికులు, యజమానులు తమతమ హక్కులు, అధికారాలనుగూర్చి ఆలోచించేముందు తమతమ బాధ్యతలను, విధులను గుర్తిస్తేనేగాని తృతీయ పంచవర్షప్రణాళిక ప్రయోజనకరమైన, బహుళమైన విజయాలను సాధించలేదు పారిశ్రామిక వ్యవస్థలో వారిరువురూ భాగస్తులుగా వారు గుర్తించాలి ఉత్పత్తిచేయడం లేదా నాశనం చెయ్యం. – యీ పద్ధతిని వారు నమ్మితేగాని ఉత్పత్తి నాణ్యంగురించి మాట్లాడితే ప్రయోజనం లేదు

ఈనాడు మనం చతుర్థ పంచవర్ష ప్రణాళిక ప్రాంగణంలో అడుగుపెట్టబోతున్నాం ప్రస్తుత ఆత్యయికస్థితి కారణంగా మనం ఆయా విషయాలకు యివ్వవలసిన ప్రాధాన్యతనుగూర్చి పునరాలోచన అవసరం అనడంలో సందేహంలేదు. రక్షణ, రక్షణ పరిశ్రమలకు అధికతర ప్రాధాన్యతను యివ్వడం అవసరమని అందరూ అంగీకరించారు అయితే లోగడ నేను చెప్పినట్టుగా వీనితోపాటు పటిష్ఠవంతమైన ఆర్థిక స్వరూపానికి బలమైన పునాదిని వేస్తేనేగాని మనం ముందుకుపోలేం

వివిధ పరిశ్రమలలో మనం ఏర్పరచుకున్న లక్ష్యాలను నెరవేర్చడం చాలా అవసరం ఇందుకు కొంత శ్రమించాలి, ప్రజలందరూ కొంతవరకు త్యాగం చేయవలసిన అవసరం రావచ్చు ఇవి తప్పవు తమ స్వప్రయోజనాలను తీర్చుకోవడానికి సమాజంలోని ఏ వర్గమైనా ప్రయత్నించడానికి యిది సమయం కాదు భారతీయులమైన మనమందరమూ రాజకీయంగా ఒకే పరిధిలోనివారమనే కాక యితరత్రాకూడా సమైక్యతతో మెలగుతున్న వారమనీ, స్వప్రయోజనాలను విస్మరించి దేశం ఆర్థికంగా పటిష్టవంతంగా వుండడానికి ఒకే త్రాటిమీద నడుస్తున్నవారమనీ ప్రపంచానికి మనం తెలియజెప్పాలి



మనం మన కార్మికులను చూచి గర్విస్తున్నాము. వాళ్లు దేశ అభివృద్ధికి. దేశరక్షణకు అవసరమయిన సామగ్రిని యంత్రముల సహాయంతో తయారు చేస్తున్నారు యుద్ధము యిప్పుడు ఆగిపోయినప్పటికి పాకిస్తాను. చైనాలనుండి మన స్వాతంత్ర్యానికి భంగము కలిగే ప్రమాదం వుందని వారికి తెలుసు. అవును నిజమే. మన కార్మికులు దేశానికి సేవ చేస్తున్నారు, మీరు చేస్తున్నారా?

భారత దేశం ఒక్కటే
భారత ప్రజలు ఒక్కటే

DA 65/F 8

అడవి మల్లె

10

జరిగినకథ : చంద్రానికి తలిదండ్రులు చిన్నతనంనుంచీ లేనందున అన్న కృష్ణారావుపై ఆధారపడిఉంటాడు గయ్యాళివదినె కాంతమ్మ చంద్రాన్ని దొంగగా నిరూపించి శిక్షగా రాటకు కట్టివేయిస్తుంది జాలిస్వభావంగల గౌరి వాటిని విప్పగా, చంద్రం పారిపోయి, రైలుక్రింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డ ప్రకాశాన్ని రక్షించి, అతనితండ్రి మన్ననకు పాత్రు డౌతాడు ప్రకాశంతండ్రి వలన ధనసహాయం పొందిన చంద్రం చాల అభివృద్ధికి వచ్చి చాలాకాలానికి తన ఊరికి వెళ్ళాడు. కృష్ణారావుకు, తమ్మునికి తాను చేసిన అన్యాయం జ్ఞాపకం వస్తుంది అనాథశరణాలయంనుండి పారిపోయిన గౌరిని నాగేంద్రం బలాత్కరించగా, ఆమెను రక్షించి, టాక్సీలో ప్రకాశం ఇంటికి తీసుకువెళతాడు చంద్రం. ప్రకాశం జీవితంలో వచ్చిన మార్పుల నన్నిటిని చంద్రం గ్రహిస్తాడు

స్నానం చేసి ముస్తాబయి వచ్చిన గౌరిని చూశాడు చంద్రం బాగా నలిగి మాసిన నేతరకం సిల్కుచీరా, మిస మిస లాడుతున్న మెరూనురంగు 'శాటిన్' జాకెట్టూ తమాషాగా ఉంది ముఖానికి వేసిన పౌడరు తడిమీద వేసిందేమో అక్కడక్కడ ముద్దలుముద్దలుగా ఉంది బిర్రుగా లాగివేసిన జడకు పచ్చరిబ్బను వేసింది ఆ జడచివర తేలికొండిలా వంకరగా లేచింది ఆమె వేషం చూడగానే చంద్రానికి నవ్వొచ్చింది

తేలుకొండీ జడ చూడగానే ఏడు సంవత్సరాలక్రితం తన కట్లు విప్పి తను ఇంటినుంచి పారిపోవటానికి సహాయపడ్డ అమ్మాయి గుర్తొచ్చింది తను మర్చేపోయాడు ప్రకాశం, ప్రకాశం తండ్రితో పాటు తను ఎవరికైనా కృతజ్ఞుడై ఉండాలంటే ఆ పిల్లకే ఏమయిందో? ఎక్కడుందో? మళ్ళీ ఎప్పటికైనా ఆ పిల్లను చూడగలడా? చూసినా గుర్తించగలడా? ఆ పిల్లకూడా దాదాపు ఇంతే వయస్సులో ఉండవచ్చును. అప్రయత్నంగానే గౌరి ముఖంలోకి దీక్షగా చూశాడు ఆ అమ్మాయి పోలికన్నట్లనిపించింది మళ్ళీ అంతలో తను భ్రమపడుతున్నా ననుకున్నాడు

ఈ అమ్మాయిని తను ఎలాగయినా వదిలించుకోవాలి ఇది ఏనాటి ఋణమో? కొందరు జీవితంలో చాలా చిత్రంగా తటస్థపడుతుంటారు మల్లెతీగలా కాళ్ళకు చుట్టుకుంటారు. అది వదలదు. మనం దాన్ని నిర్దయగా తెంచివేసి ముందుకు సాగనూ లేము ఇలాంటి సంఘటనే ఏ సినిమాలోనో చూసి, లేక ఏ కథలోనో చదివి అసందర్భంగా ఉంది అనుకొని ఉండేవాడు తను కాని ఇప్పుడు తన జీవితంలోనే జరిగింది మానవుని జీవితంలో అతని ప్రమేయం లేకుండానే, ఊహించనివీ, ఆశించనవీ, అసందర్భంగా జరుగుతూనే ఉంటాయి.

అర్ధగంటలో స్నానం అదీ ముగించుకొని ముస్తాబయి బయలుదేరుతున్న చంద్రం దగ్గరకు వచ్చి "ఎక్కడకూ?" అంది గౌరి భయపడుతూ.

"భయపడకు, నిన్నుకూడా తీసుకెల్తాలే? అన్నాడు చంద్రం నవుతూ.

"ఎక్కడికీ?" ఈసారి కొంచెం చనువు తీసుకుంటూనే అడిగింది.

గౌరి చక్రాల్లాంటి కళ్ళు ఆనందంతో మెరిసిపోయాయి

"ఆ ముఖాని కున్న పౌడరు కొంచెం తుడుచుకొని బయలుదేరు," అన్నాడు

గౌరి సిగ్గుపడుతూ గబగబాతుడుచుకుంది

"మీకు శరణాలయంలో పౌడరుకూడా కొనిపెడతారా?" అడిగాడు చంద్రం.

"ఊహుం" గౌరితల అడ్డంగా తిప్పింది.

"మరి నీకు ఈ పౌడరు ఎక్కడనుంచి వచ్చింది?"

"రాజి ఇచ్చింది?"

"రాజి ఎవరు?"

"నీకు తెలవదులే. మా శరణాలయంలోనే ఉండేది."

"ఇప్పుడు లేదా అక్కడ?"

"వెళ్ళిపోయింది రంగయ్యతో? పది రోజులయింది రాత్రిపూట గోడదూకి పారిపోయింది నేనే సహాయం చేశాను. రాజికి రంగయ్యే మా మేట్రనమ్మ చూడకుండా పౌడరు తెచ్చిపెట్టాడు అందులో కొద్దిగా నాకిచ్చింది" అమాయకంగా చిన్నపిల్లలా చెప్పుకుపోసాగింది

వాసిరెడ్డి సీతాదేవి

"రంగయ్య ఎవరు? అతనితో ఎందుకు వెళ్ళిపోయింది?"

"వాళ్ళిద్దరూ ప్రేమించుకుంటున్నారుగా? అందుకే వెళ్ళిపోయింది." అమాయకంగా కళ్ళు మెరిపిస్తూ అంది

చంద్రం ఆ అమ్మాయి అమాయకత్వం చూసి జాలిపడ్డాడు విజ్ఞాన వికాసాలు ఇవ్వలేని శరణాలయాలు ఎందుకో!

గౌరి ఏదో చెబుతూనే ఉంది ఆమె మాటల్లో ఎన్నో పేర్లు వచ్చాయి కాని చంద్రం మానసికంగా అవన్నీ వినే స్థితిలో లేడు

తాళంవేసి రోడ్డుమీదకు రాగానే జట్కా దొరికింది

జట్కాలో కూర్చున్నచంద్రాన్ని ఎన్నో ఆలోచనలు చుట్టివేశాయి గౌరిలాంటి పిల్లలూ రాజిలాంటి పిల్లలూ ఉండటానికి ఎవరు కారకులు?

జట్కా ఒక హోటల్ముందు ఆగింది చంద్రం జట్కాదిగి గబగబా నడుస్తున్నాడు హోటల్లోకి, గౌరి తన కేమీకాదని అందరూ అనుకోవాలన్నట్లు గౌరితో హోటల్లోకి పోవాలంటే చచ్చేంత సిగ్గుగా ఉంది

గౌరి హోటలుభోజనం తినే తీరుచూస్తే అమాత్రం భోజనం ఆమెజన్మలో తిని ఉండదనిపించింది చంద్రానికి జాలితో హృదయం కరిగిపోయింది

భోజనం చేస్తున్నంతసేపూ గౌరి తన స్నేహితురాళ్ళను గురించీ, శరణాలయం భోజనంగురించీ ఏమేమో చెబుతోంది చంద్రందగ్గిర చనవు తీసుకోవటానికి గౌరికి ఎంతో సేపు పట్టలేదు గౌరికి వయస్సు దాదాపు పద్దెనిమిది సంవత్సరాలు ఉన్నా, మానసింకగా పన్నెండూ పదమూడు సంవత్సరాల వయస్సు కంటే పెరగలే దనుకున్నాడు

భోజనం కాగానే జట్కా ఎక్కారు

"ఏ సినిమాకు?' ఉత్సాహంగా అడిగింది గౌరి

"దేనికి వెళదాం?" ముందు ఉలికిపడి



మళ్ళీ అంతలోనే తమాయించుకొని అడిగాడు చంద్రం

"జింబో" తడుముకోకుండా గబుక్కున అనేసింది చంద్రం పక్కున నవ్వాడు గౌరి కోపంతో మూతి సున్నచుట్టింది 'కోపంలో బలేగా ఉందిలే' అనుకున్నాడు చంద్రం

జట్కా శరణాలయం ముందు ఆగింది గౌరి అది చూసి ఏడుపుముఖం వేసింది చంద్రం జట్కా దిగి గౌరిని దిగమన్నాడు దిగనన్నది గేటులో ఉన్న గూర్ఖా గౌరిని చూసి గబగబా జట్కాదగ్గరకు వచ్చాడు

"మీరు లోపల కెళ్ళండి బాబూ! దీన్ని నేను తీసుకొస్తాగా" అన్నాడు గూర్ఖా

చంద్రం గేటుదాటి లోపలకు రెండు అడుగులు వేశాడోలేదో గౌరి జట్కా దిగి, తనను పట్టుకొన్న గూర్ఖావాడి చెయ్యి పట్టుకు కొరికింది వాడు 'అయ్యబాబోయ్' అని చెయ్యి లాక్కోవటమే తడవుగా గౌరి మెరుపులా పారిపోయింది.

చంద్రం తెల్లబోయి చూశాడు "అది అంతే బాబు, మా రాలుగాయిగుంట, ఎవరికీ భయపడదు విన్ననంగా పారిపోయింది ఇప్పటి కప్పుడే ఎన్నిరుచులు మరిగిందో! ఇంకా ఇక్కడ ఉంటదా అది మీ పిచ్చి కాకపోతే" అన్నాడు గూర్ఖావాడు గౌరి గరచిన చేతిని చూసుకుంటూ కసిగా చంద్రానికి గూర్ఖావాడి మెడ నులిపేయాలన్నంత కోపం వచ్చింది గబగబా వెళ్ళి జట్కాఎక్కి ఏలూరు రోడ్డు కృష్ణా టుబాకో కంపెనీకి పోనియ్ అన్నాడు

ఏమిటో ప్రపంచం! వంటరిగా ఉన్న ఆడపిల్లను చూసి, చదువుకున్న వాడూ, చదువు లేని వాడూ, ఆడదీ,



మగాడూ, అందరూ ఒకేలా ఆలోచిస్తారు ఏ నాటికో స్త్రీకి ఈ దేశంలో నిజమైన గౌరవం లభించేది'

అంతలో గౌరిమీద పుట్టెడు కోపం వచ్చింది తన బాధ్యతను తను నిర్వహించటానికి ప్రయత్నించాడు అంతే' ఆ బజారు పిల్లకోసం తను బాధపడటం అనవసరం అని సర్ది చెప్పుకోవటానికి ప్రయత్నించాడు కాని మనస్సులో ఎక్కడో అశాంతిగానే ఉంది

•

జట్కా ఓ పెద్ద రెండంతస్తుల భవనం ముందు ఆగింది

"ఇక్కడాపావేం'" అన్నాడు చంద్రం యధాలాపంగా

"మీరు చెప్పిన కంపినీ ఇదే బాబూ" అన్నాడు జట్కావాడు

చంద్రం ఆశ్చర్యంగా చూశాడు ఆ పెద్ద భవనం కేసి

"కృష్ణా టుబాకో కంపెనీ" అనే పెద్దసైజు సైనుబోర్డు కొట్టవచ్చినట్లు కనిపించింది

ఆ భవనం, ఆ బోర్డూ, ఈ ఏడు సంవత్సరాల్లో కృష్ణారావు ఎంత సంపాదించాడో కాస్త అటూ ఇటూగా చెబుతూనే ఉన్నాయి, చంద్రానికి వెంటనే ప్రకాశం తండ్రి చెప్పిన కథ గుర్తొచ్చింది ప్రకాశం ఇల్లు కళ్ళముందు కదిలింది గుండెల్లో ఎక్కడో ఏదో గుచ్చుకున్నట్లనిపించింది.

జట్కావాడికి డబ్బు లిచ్చి ఆ పెద్ద గేటును దాటి భవంతిలో ప్రవేశించాడు ఇంతకు ముందుకంటే ఆఫీసులో కార్యకర్తలు ఎక్కువే ఉన్నా రనుకున్నాడు ప్రొప్రయిటర్ గది మేడమీద ఉన్నదని తెలుసుకొని గబగబా పైకి ఎక్కాడు ఇంతకాలం తరవాత అన్నను చూడాలనే ఆదుర్దా ఎంత అణచుకున్నా అతనిలో పొంగి వస్తూనేఉంది ఎలాటివా డయితేనేం అతను తన అన్న అందుకేనేమో మరి రక్తసంబంధం అంటారు

ప్రొప్రయిటర్ రూమ్‌లోకి ప్రవేశించబోతున్న చంద్రాన్ని ప్యూన్ అడ్డగించి చేతికి కాగితంముక్క అందించాడు చంద్రం పేరురాసి ఆచీటీని అప్యూన్‌కు అందించాడు ప్యూన్ లోపలకు వెళ్ళాడోలేదో కృష్ణారావు గబగబా బయటకువచ్చి అమాంతం చంద్రాన్ని కౌగలించుకున్నాడు

"వచ్చావా చంద్రం' ఎంత మారిపోయావురా? నాకంటే ఓగుప్పెడు పెరిగావు, ఇంతకాలం మమ్మల్ని వదిలి ఎలా ఉండగలిగావురా! కనీసం నీవు ఎక్కడ ఉన్నదయినా ఓముక్క రాయకూడదా?"

ఆనందంలో ఉక్కిరి బిక్కిరి అయిపోతూ గబ గబా అనేశాడు కృష్ణారావు తమ్ముడి చెయ్యి పట్టుకొని తనగదిలోకి తీసుకెళ్ళాడు వాకిట్లో ప్యూన్ శిలాప్రతిమలా నిలుచుండిపోయాడు

ఇద్దరూ ఎదురెదురుగా కూర్చున్నారు కృష్ణారావుకు ఆనందంలో ఏం మాట్లాడాలో అర్థంకాలేదు తమ్ముణ్ణి తనివితీరా చూస్తూ కూర్చునాడు కృష్ణారావు కళ్ళలో అకస్మాత్తుగా నీరు తిరిగింది

'ఇంతకాలం ఎక్కడ ఉన్నావు చంద్రం' ఏం చేస్తున్నావు?'' అడిగాడు కృష్ణారావు ఏం మాట్లాడాలో తోచక

ఇంతసేపూ అన్నగారి ఆప్యాయతా వాత్సల్యం చూస్తూ ప్రపంచాన్నే మర్చిపోయి ఉన్న చంద్రం, అన్నవేసిన ప్రశ్నతో ఉలిక్కిపడి ఈ లోకంలోకి వచ్చాడు

"దేశ నిమ్మరికీ, దొంగకూ ఒక ఊరేమిటి? అన్నిఊళ్ళూ అతనివే, అన్ని ఉద్యోగాలూ అతనివే!" చంద్రం గొంతులో వ్యంగ్యం తొంగిచూసింది ఆజవాబు విన్న కృష్ణారావుకు ఎవరో చాచి లెంపకాయ కొట్టినట్లయింది ముఖంలో బాధ స్పష్టంగా కనిపిస్తోంది

చంద్రం జేబులోనుంచి పది రూపాయల నోట్ల పెద్దకట్ట ఒకటి తీసి కృష్ణారావు ఎదురుగా టేబుల్‌మీద విసురుగా వేశాడు

"తీసుకోండి! ఆనాడు మీఇంట్లో నేను దొంగిలిచానన్నడబ్బు" అన్నాడు చంద్రం కృష్ణారావులోని చైతన్యం మంచులా గడ్డకట్టుకు పోసాగింది

"అసలు నేను ఇక్కడకువచ్చింది ఈడబ్బు ఇవ్వటానికే ఇకనేను వస్తాను." అంటూ లేవబోయిన చంద్రం అన్నముఖం చూసి లేవలేకపోయాడు

కృష్ణారావు శరీరంలో ఎక్కడా జీవం ఉన్నట్లు కనిపించటంలేదు అప్పుడే ప్రాణంపోయిన శవాన్ని కుర్చీలో కూర్చోపెట్టినట్లు ఉన్నాడు చంద్రం గబగబా లేచి వెళ్ళి "అన్నయ్యా!'' అంటూ కదిపాడు

కృష్ణారావును చంద్రం గొంతు కొంచెం వణికింది.

పీడకలనుంచి నిద్రలేచినట్లు ఉలిక్కిపడ్డాడు కృష్ణారావు అంతవరకూ గడ్డకట్టిన చైతన్యం అతనిలో మళ్ళీ కరిగి ప్రవహించ సాగింది గబుక్కున లేచి తమ్ముణ్ణి కౌగలించుకొని కుమిలి కుమిలి ఏడ్చాడు.

చంద్రం తను చాలా తప్పు చేశానని బాధపడ్డాడు. తను వచ్చీ రాకముందే తనను చూసిన సంతోషంనుంచి అన్న కోలుకోక మునుపే తను అంత కఠినంగా ప్రవర్తించ వలసింది కాదు

"ఏమిటన్నయ్యా ఇది!'' అన్న చేతుల నుంచి తప్పుకొని అన్నాడు చంద్రం కృష్ణారావు కొంచెం తమాయించుకున్నాడు

"చంద్రం! ఈ ఏడు సంవత్సరాలలో ఈ ఆస్తి పదింతలు పెరిగింది దీనికి నీవు సమభాగస్తుడివి. ఆనాడు నీవు తీసుకున్న డబ్బు నీదే పైగా దాన్ని నీకు ఇవ్వాలని అక్కడ దాచాను మీ వదినకు తెలియకుండా ''

"అదేమాట ఆనాడు ఎందు కనలేక పోయావు?'' అందామనుకున్నాడు చంద్రం కాని అనలేక పోయాడు

"ఎప్పు డొచ్చావు?''

"పొద్దుట పాసెంజరుకు "

"అయితే ఇంటికి రాలేదేం! ఎక్కడ దిగావు?''

"నాకు ఇల్లు ఎక్కడుంది? ప్రకాశం ఇంట్లో దిగాను." అంటూ చంద్రం కృష్ణారావు ముఖంలోకి చూశాడు కృష్ణారావు ముఖం పాలిపోవటం గమనించాడు

"నా ఇల్లు నీ ఇల్లు కాదురా? నాన్నా, అమ్మా ఉంటే ఇలా అనేవాడివేనా?"

"నాన్నా, అమ్మా ఉంటే అలా ఇల్లు విడిచి అనాధగా పోవాల్సిన పరిస్థితి వచ్చేదేనా?" అన్నాడు చంద్రం ఎత్తిపొడుపుగా

చంద్రం ఆనాటి తన ప్రవర్తనను ఎన్నటికీ క్షమించలేడని అర్థం చేసుకున్నాడు కృష్ణారావు

కొంచెం సేపు విషయాన్ని మార్చాలను కున్నాడు వెంటనే బెల్ నొక్కి సెక్రటరీని పిలవమన్నాడు రెండు నిముషాల్లో ఒక స్త్రీ ప్రవేశించింది

"ఈ అబ్బాయి నా తమ్ముడు. బయట ఊళ్ళో చదువుతూండేవాడు ఇవ్వాళే వచ్చాడు మన ఫ్యాక్టరీ చూపించు చంద్రం ఈమె నా సెక్రెటరీ! మిస్ అనూరాధ. ఆమెతో వెళ్ళి ఫ్యాక్టరీ చూసి అర్ధగంటలో వచ్చేసేయ్ "

అన్న మనసును అవసరమైన దానికంటే ఎక్కువ నొప్పించానేమోనని ఆలోచిస్తున్న చంద్రం మారుమాట్లాడకుండా అనురాధ వెనకే బయలుదేరాడు

తన అన్నకు ఒక ప్రయివేట్ సెక్రటరీ కూడా ఎందుకో? పైగా ఆడమనిషిని ఎందుకు పెట్టుకున్నాడో! ఆమె వయసు అసలెంతో కాని దాదాపు ముప్పయ్ అయిదు సంవత్సరాలున్న మనిషిలా కనిపిస్తుంది ఫ్యాక్టరీ చూపిస్తూ వివరాలు చెబుతుంటే ఆమెను ఎక్కడో చూసిన ట్లనిపించింది ఆమెను చూస్తుంటే మంచి సంస్కారం గల మనిషిలా అనిపించింది ఆమె అంటే అంతలోనే గౌరవభావం కలిగింది చంద్రానికి

తమ్ముడు వెళ్ళగానే కృష్ణారావు పెద్దగా నిట్టూర్చాడు. వెంటనే ఇంటికి ఫోనుచేశాడు

కాంతమ్మకు కృష్ణారావు చంద్రంవచ్చిన వార్తను ఎంత సంతోషంగా వినిపించాడో, మరుక్షణంలోనే ఆవిడధోరణికి అంతగానూ కుంగిపోయాడు భార్యమీద కోపం, అసహ్యం కలిగింది ఇంటిబిడ్డ ఇంతకాలానికి తిరిగివస్తే సంతోషించని ఆడదికూడా ఉంటుందా అనుకున్నాడు ఆస్తికి వారసుడు మళ్ళీ తిరిగివచ్చాడనే అయివుండాలి అంతకంటే ఆమె ప్రవర్తనకు వేరేకారణం కన్పించలేదు కృష్ణారావుకు కోపంవచ్చింది

''రాత్రికి నలుగురు భోజనానికి వస్తున్నారు వంటచేయించు." అని చెప్పి విసురుగా ఫోనుపెట్టేశాడు. మళ్ళీ వెంటనే ప్రసాదరావుకు ఫోన్ చేశాడు.

"ఆఁ నేనే కృష్ణారావును. రాత్రికిమీరూ హేమా - మా ఇంటికి భోజనానికి రావాలి మీరే ప్రత్యక్షంగా చూద్దురుగాని - తప్పక రావాలి" అంటూ ఫోన్ పెట్టేశాడు కృష్ణారావు

కృష్ణారావు ఇంటికి బయలుదేరటానికి సిద్ధంగా కూర్చున్నాడు తమ్ముడికోసం ఎదురుచూస్తున్నాడు

చంద్రం లోపల ప్రవేశించగానే కృష్ణారావుకూడా లేచి టేబుల్‌మీద ఉన్న నోట్ల కట్టను మళ్ళీ తమ్ముడి పాంటుజేబులో పెట్టాడు చంద్రం ఏమీ అనలేకపోయాడు ఇంకోసారివచ్చి అన్నగారి సెక్రటరీచేతికిచ్చి వెళ్ళిపోవచ్చు ననుకున్నాడు

"ఫ్యాక్టరీని చాలా వృద్ధిచేశావు. చాలా సంతోషం!" అన్నాడు చంద్రం మర్యాద కోసం అన్నట్లు. కృష్ణారావు జవాబివ్వలేదు సిగరెట్టు పెట్టె తీసి జేబులో పెట్టుకొని బయలుదేరాడు

"ఇక నేను వెళ్ళివస్తా." అన్నాడు చంద్రం. అన్న ఇంటికి బయలుదేరుతున్నట్లు తెలుసుకొని.

"వెళతావా? ఎక్కడకు?''


''నా ఇంటికి నేను ఎక్కడుంటే అదే నా ఇల్లు "

"నేను ఊళ్ళో ఉండగానే నువ్వు ఎక్కడో ముఖ్యంగా మన ఫ్యాక్టరీలో పని చేసే కూలీ నాలీ జనం ఉంటేచోట ఉంటావా? అది నా ఇల్లు కాదు నీ ఇల్లే పద ఇంటికి తరవాత కార్లో వెళ్ళి సామాను తెచ్చుకుందువు కాని అన్నాడు కృష్ణారావు ''

''అక్కర్లేదు నన్ను అక్కడే ఉండనివ్వు ఆ పూరిగుడిసెల్లోనే నాకు ఒకనాడు ఆప్యాయతా, ఆదరణా దొరికింది నేను మీ యింటినుంచి దొంగగా వెళ్ళిపోయాను మళ్ళీ ఆ గడప తొక్కదలచుకోలేదు "


''నా ఇల్లేమిటరా?" మందలింపుగా అన్నాడు కృష్ణారావు (సశేషం)





"మనదేశం గర్వించదగినటువంటి వీరరాజులు ఎంతో మంది మన సైన్యంలో ఉన్నారు"— రాజమండ్రిలో, లక్షమించిన ప్రజల బహిరంగసభలో ప్రధాని


విశాఖపట్నంలో



ప్రఫుల్లవదనాలతో ప్రధానికి ప్రజల స్వాగతం



డిసెంబరు 12 న ప్రధానమంత్రికి విశాఖపట్నంలో ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ శ్రీ పట్టమ్‌థానుపిళ్లె స్వాగతం పలికారు




బహిరంగసభలోని ప్రజల ఒకదృశ్యం



విశాఖపట్నంలో ప్రధానమంత్రికి వీడ్కోలు

సినిమాతారలు - జాతీయరక్షణ


నిస్వార్థమైన సేవతో, జాతీయ రక్షణనిధికి సాముహిక కృషిజరిపి యిటీవల సినీతారలు వార్తా వీధిలో విహరించారు. శ్రీ యన్. టి. రామారావు, ఆయన బృందంవారు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ప్రదర్శన లిస్తూ పర్యటించి సేకరించిన 8 లక్షలరూపాయల చెక్కును, బంగారపు వుంగరాల, గొలుసుల మాలను ప్రధానమంత్రికి అందచేశారు.




డిసెంబరు 11 న ఎన్. టి. ఆర్. జాతీయరక్షణనిధి కమిటీ ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాన్ని తిలకించడానికి నిజాంకాలేజి మైదానానికి ప్రధాని విచ్చేసినపుడు ఆయనకు పుష్పమాల సమర్పిస్తున్న ఎన్. టి. రామారావు.



ఎన్. టి. ఆర్. బృందంలోని మహిళలు ప్రధానికి నీరాజనం ఇస్తున్న దృశ్యం



సినీతార దేవిక మరియు ఇతరబృంద సభ్యులు పూలరేకులు కురిపించి ప్రధానమంత్రికి స్వాగత మిచ్చారు




ప్రార్థనగీతం చదువుతున్న శ్రీ ఘంటసాల.




ప్రధానికి శ్రీ ఎన్. టి. రామారావు స్వాగతం.



ప్రధాని ఆ సందర్భంలో ప్రసంగిస్తూ సినీమాతారలు జవానులకు వినోదాన్ని కలిగించడానికి అగ్రస్థావరాలు సందర్శించాలని సలహా ఇచ్చారు



ఆ సందర్భంలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి






సినీమాతారలు చెక్కును సమర్పిస్తున్న దృశ్యం





శ్రీ ఎన్. టి. రామారావు ఆ సందర్భంలో ప్రసంగిస్తున్నారు.





ఆ బృందం ప్రదర్శించిన "దంత వేదాంతం"లోని ఒకదృశ్యం

ముఖ్యమంత్రితో సినిమా కళాకారులు











ఎన్. టి. ఆర్. బృందంవారు రాష్ట్ర పర్యటనలో సేకరించినబట్టలు



ఎన్. టి. ఆర్. బృందంలోని మహిళా కళాకారులతో
శ్రీమతి రాఘవమ్మా బ్రహ్మానందరెడ్డి

సంక్రాంతి

సంక్రాంతి ఆగమనము తెలుగు సీమలో ఆబాలగోపాలానికి హర్ష దాయకము. తెలుగు సంస్కృతి సంక్రాంతి శుభవేళ వివిధ రూపాల్లో ప్రత్యక్షమై తెలుగునాట సజీవ చైతన్యంతో, సరస విన్యాసాలతో తొణికిసలాడుతుంది ఆవేళ తెలుగు పల్లెసీమ సస్యలక్ష్మికి నిలయమై, రైతుబిడ్డలకు ఆశావహమై విలసిల్లుతుంది. మంగళకరమై చిత్రవిచిత్రములైన రంగవల్లులతో, తెలుగు ఆడపడుచుల కలకంఠ సంజనిత శింజానములతో, హృదయ రంజకమైన కదలికలతో, ఇంతులు, చేమంతులు పూబంతుల హాస హేల్లీసకాలతో, హరిదాసుల పాటలతో, డూడూ బసవన్నలతో తెలుగు దేశము మనోహరమై భాసిల్లుతుంది

సంక్రాంతి పర్వము ఇంతటి పరువముతో ముగ్ధ మనోహరమై శోభిల్లడానికి ప్రకృతి అన్ని విధాలా తోడ్పడుతున్నది సంక్రాంతి రావడమే హేమంతంలో, ధనుర్మాసం-మార్గశిరం అంతానవస్తుంది మార్గశిరమాస మధురిమను గురించి మనం పదిమాటలు చెప్పవలసిన పనిలేదు! సాక్షాత్తు భగవంతుడే స్వయంగా భగవద్గీతలో "మాసానాం మార్గశీర్షోహం" అన్నాడు హేమంతపు హావళికలు కేవలము భగవంతుని అనుభూతిలోనివి మాత్రమేకావు. కవికోకిల, మహర్షి వాల్మీకి కమనీయ పదాల కూర్పులో హేమంత సీమంతినిని మరింత చెలువముతో చెన్నొందచున్నది వాల్మీకి తన లేఖినితో గీసిన యీ అందమైన రేఖాచిత్రాన్ని పరికించండి —

ఖర్జూరపుష్పాకృతిభిః
శిరోభిః పూర్ణతణ్డులైః
శోభన్తే కించిదానమ్రాః
శాలయః కనకప్రభాః—

బంగారురంగు కలిగిన వరిచేలు. ఖర్జూరపు పూలగుత్తులవంటి బియ్యములతో నిండిన తమ తలలను కొంచెము వంచుకొన్నవి. తెలుగుదేశములోని శాలికేదారాలను, పంటపొలాలను, సస్యశ్యామలమైన తెలుగుసీమలోని ఒక పెండ్లిపందిరి క్రింద కూర్చున్న శంపాలత శిరస్సుమీది తలంబ్రాలను చూచి తన్మయుడైనప్పుడు వాల్మీకి యీ కవితాఖండికను సృష్టించినాడేమో!

కవికుల గురువు కాళిదాస మహాకవికి హేమంతభామిని ఎన్నో భంగిమలలో, మరెన్నో భంగులలో బహు రమణీయమై కన్పట్టినది. అందు చేతనే

"బహుగుణ రమణీయో యోషితాం
చిత్తహారీ
పరిణత బహుశాలీ వ్యాకుల గ్రామసీమా
సతతమతి మనోజ్ఞః క్రౌంచమాలా పరీతః
ప్రదిశతు హిమయుక్తో హ్యేష కాల
స్సుఖం వః" అంటా.

ఇవి వాల్మీకి, కాళిదాస మహాకవులు సంక్రాంతి శుభసమయాన్ని గూర్చి. శుభసమయపు సందేశాత్మక యుగారాలను గూర్చి వహిస్తుంగా ఉన్న మాటలు. ఇక మన శ్రీనాథమహాకవిని సంక్రాంతి శీతల సుందరి, సంక్రాంతి నాటి సజీవ మనోజ్ఞ దృశ్యాలు మరింతగా అలరించినవి, శ్రీనాథ మహాకవి తన 'శివరాత్రి మాహాత్మ్యము'లో సంక్రాంతిని గురించి నేరుగానే యీ విధంగా అంటున్నాడు

ఇండ్లమొదలను నీరెండ నీడికలను
ననుగు దమ్ముడు నన్నయు నాటలాడు
అత్తయును కోడలును గుమ్ములాడు కుమ్ము
గాచుచోటికి మకరసంక్రాంతి వేళ

మకర సంక్రాంతిమీద అతి మమకారంతో శ్రీనాథుడు దానిని 'పెను బండుగ' అని గూడ వర్ణించినాడు. ఈ ఒక్కమాటతో తెలుగు ప్రజలకు సంక్రాంతిమీద ఉన్న మక్కువను శ్రీనాథుడు ఎంతో చక్కగా వర్ణించినాడని చెప్పవలెను. నిజంగానే మకర సంక్రాంతి మనకు పెద్ద పండుగ, దక్షిణభారత

అగ్నిః జ్యోతిః అహః శుక్లః
షణ్మాసా ఉత్తరాయణం
తత్ర ప్రయాతా గచ్ఛంతి
బ్రహ్మ బ్రహ్మవిదో జనాః
ధూమో రాత్రిః తథా కృష్ణః
షణ్మాసా దక్షిణాయనం
తత్ర చాంద్రమసం జ్యోతిః
యోగీ ప్రాప్య నివర్తతే।।

— భగవద్గీత

ఆరుమాసముల ఉత్తరాయణ కాలము నందు మరణించిన యోగులు ముక్తులవుతారు. ఆరుమాసముల దక్షిణాయన కాలములో మరణించిన యోగులు పునర్జన్మను పొందుతారు కనక ఉత్తరాయణమార్గము మోక్షము కొరకును - దక్షిణాయనము జనన మరణాది సంసారముకొరకును ఏర్పడినవి అని భగవంతుడు అర్జునునికి ఉత్తరాయణాన్ని గూర్చి ప్రశంసించినట్లు గీతలో ఉన్నది దీనినిబట్టి ఉత్తరాయణానికి ఆరంభ దినమైన సంక్రాంతి చాలా ప్రశస్తమైనది గనుకనే దానికి పెద్దపండుగని వ్యవహారము.

దేశంలో దీనికి పెద్దపండుగనే పేరు మన పల్లెసీమలలో, మన రైతుసోదరుల నిరంతర కృషితో పండిన బంగారం, మనకర్షక జనుల కాయకష్టానికి, స్వేద జలానికి, హల విన్యాసానికి ఫలితంగా చేతికివచ్చిన సంపద గరిసెలు నిండినరోజు పెద్దపండుగ కాకుండా పోదగునా! ఏరువాకతో ప్రారంభమయిన మన వ్యావసాయిక సమరము సంక్రాంతినాటికి సుఫలమూ, సుసంపన్నమూ అవుతుందన్నమాట. మకర సంక్రాంతినాడు, మనశ్రమ ఫలించిన సంతోషము సమగ్రస్వరూపాన్ని అందుకొంటుంది, అందుకే ఆనాడు మన హృదయాలనుండి ఉబికివచ్చేడి ఆనందము గీతములో, సంగీతములో, ముగ్గుల గీతలలో, సిగ్గుల నిగ్గులలో వేయి ఝురులుగా పొంగి పొరలుతుంది మహాకవుల లేఖినులను కదిలించినట్లే జానపదుల గొంతులను గూడ సంక్రాంతి కరగించి వేసింది.

సంక్రాంతి పండుగనాటి ప్రొద్దున, హేమంత తుషారబిందు సందోహము చెదరిపోకముందే, 'అమ్మా! సీతమ్మా! మాయమ్మా లెమ్మా!' అంటూహరిదాసు మేలుకొలుపులు పాడుతాడు, బుడబుక్కలవాని 'అంబా పలుకు! జగదంబా పలుకు' పలుకులు, జంగం దేవరవారి శంఖ నాదాలు మనను నిద్రనుండి లేపక తప్పవు అయితే జానపదుల కవితా ధునులు కట్టలు త్రెంచుకొనెడి రసవద్ఘట్టాలు, రమణీయదృశ్యాలు వేరే ఉన్నవి సంకురాత్రికి ముందే –

సంకు రాత్రొస్తాది
సంబరము సేయాలి
దోరయెన్నెలసీర
బేర మాడాలి
పుట్టింటి కెళ్ళాలి
పులగాలు కలపాలి
కులుకుతో యెన్నెట్లొ
తలషలూ రాలి .."

పంట పండిస్తాము పాలాయబావా
కుప్పవేయిస్తాము కొలకోటరావా
— అడవిబాపిరాజు

ఈ తలపులు మరువరానివి. సంక్రాంతి రాగానె –

"వచ్చింది వచ్చింది పచ్చసంక్రాంతి
వచ్చింది వచ్చింది లచ్చిసంక్రాంతి
తెనుగువాకిండ్లలో దీపాలు పెట్టి
తెనుగువీధుల సొరు తీరుగా దిద్ది
బంగారు ధాన్యంబు చెంగారుబండ్ల
ముంగిళ్ళ రంగారు రంగవల్లికలు..."

రంగవల్లికల చంద్రశాలలమధ్య పసుపు, కుంకుమ, పూలతో గొబ్బిళ్ళు పెట్టి, సంధ్య గొబ్బిళ్ళ పూజచేస్తూ, గొబ్బిళ్ళచుట్టూ ప్రదక్షిణాలు చేసి బాలికలు "తామర పువ్వంటి తమ్ముణ్ణియ్యావే, మొగలిపూవంటి మొగుణ్ణియ్యావే" అని మల్లెమొగ్గలవలె కోరికల పరిమళాలను వెదజల్లుతారు చలిస్తబ్ధతను పారద్రోలి, మనలో క్రొంగ్రొత్త ఉత్సాహపు వేడిని ఉసిగొల్పి, కోరికలను ఊరించెడి పండుగ సంక్రాంతి, అంతేగాదు కోరికలను ఈడేర్చెడి పండుగ గూడ సంక్రాంతే ఆడుబిడ్డలు, అల్లుళ్ళ, పచ్చతోరణాలతో కలకలలాడెడిముంగిళ్లు, పిల్లల తలలమీద భోగిపళ్ళు, చలిచలి పిల్లగాలులమధ్య వెచ్చవెచ్చని భోగిమంటలు, సంక్రాంతి సరస సౌందర్యానికి సూర్యుడు గూడా చల్లబడ్డట్టు సూర్యుని నీరెండలో గూడ చల్లదనం!

ప్రతిపుష్యమాసంలో పౌష్యలక్ష్మిగా అడుగుపెట్టే సంక్రాంతి ఒకవిధంగా ఖగోళ ప్రాధాన్యము కలిగినపండుగ ఇంగ్లీషు కాలమానం ప్రకారం ప్రతిసంవత్సరం జనవరినెల పదునాలగవ రోజునే మకర సంక్రాంతి ప్రవేశించుతుంది. అంతవరకు కొంచెం దక్షిణాభిముఖంగా – అంటే దక్షిణాయనంలో – ఉన్నసూర్యుడు మకర రాశిలోనికి ప్రవేశించి కొంచెం ఉత్తరాభిముఖుడు కావడంతో ఉత్తరాయణం ప్రారంభ మవుతుందన్నమాట. సూర్యుడు మకరరాశిలోనికి ప్రవేశించి ఉత్తరాభిముఖుడైన దినమే మకరసంక్రాంతి. ఉత్తరాయణం దేవతలకు అత్యంత ప్రియమైన కాలమని, అది పుణ్యకాలమని, శుభప్రదమైన సమయమని మన ప్రాచీనుల నిర్ణయం, మనవారి ప్రబల విశ్వాసం. ఉత్తరాయణ కాలంలోనే సంక్షోభాలు తగ్గిపోయి ప్రకృతి ప్రశాంతంగా ఉంటుంది. ఉత్తరాయణ పుణ్యకాల ప్రశస్తి మన ధర్మశాస్త్రాలలోగూడ యెక్కువగా వినవచ్చుచున్నది. మన ప్రాచీనులు ఉత్తరాయణ పుణ్యకాలములోనె అనేక విధాల దానధర్మాలు చేసేవారని దానశాసనాలవలన స్పష్టమగుచున్నది ఉత్తరాయణ కాలంలో స్వర్గద్వారాలు తెరుచుకుంటాయని మనవారి విశ్వాసం. అందుచేతనే కురుక్షేత్రంలో దక్షిణాయన కాలంలో, అంపశయ్యమీద మేను వాల్చిన భీష్మాచార్యుడు ఉత్తరాయణం ప్రవేశించిన తరువాతనే అసువులను విడిచినాడు ఉత్తరాయణములోనె పితృదేవతలకు తర్పణాలు ఇవ్వశము ఆచారము, అంటే సంక్రాంతి భూమిమీద ఉన్నవారికి లేనివారికి గూడ పండుగే

ప్రతియేటా ప్రయాగలో త్రివేణీ స్నానం చేయడానికి సంక్రాంతినాడు లక్షలాది భారతీయులువెళ్ళుతారు విశేషించి యీ యేడు 'కుంభ మేలా' (గంగా పుష్కరం) కూడా వచ్చింది. ఇది మహాపుణ్యకాలం

పెద్దపండుగ సంక్రాంతిని మనం మూడు రోజులు మహా సంరంభంతో జరుపుకుంటున్నాము మొదటిరోజు భోగి, భుజ్ అనెడి సంస్కృత ధాతువునుండి భోగి అనే పదం నిష్పన్నమయినదని. ఇంద్రదేవుని ప్రీతికోసం ఈ పండుగ ప్రారంభమయినదని ప్రాచీన చరిత్ర పరిశోధకులు కొందరు నిర్ణయిస్తున్నారు రెండవరోజు మకర సంక్రాంతి, ఆనాటి ఆనందహేలను, హాసలీలలను, అక్షరమైన

రమ్యతను గురించి ప్రత్యేకంగా చెప్ప చెప్పవలసిన పని లేదు. మూడవనాడు కనుమ కనుమరోజు గోదావరి ప్రాంతీయులకు పశువుల పండగ, ఈ రోజు కోనసీమలో ప్రభలతీర్థం అత్యంత వైభవంగా జరుగుతుంది. కనుమను కాకుల కనుమ అని కూడా అంటారు సంక్రాంతి సందర్భంగా తెలుగుదేశంలోని అన్ని ప్రాంతాల్లోను జరిగే తీర్థాలు, వ్రతాలు, ఎడ్లబండ్ల పోటీలు, కోళ్ళ పందెములు, ఆటల పోటీలు, బొమ్మల కొలువులు, నోములు చూడ ముచ్చటయినవి - కాకతీయ ప్రభువుల కాలంలో సంక్రాంతి ఉత్సవాలను మహా వైభవంతో, అంతులేని సంరంభంతో జరిపెడివారని కొన్ని కావ్యాలలో వ్రాసిఉన్నది

దక్షిణాదివారు సంక్రాంతిని పొంగల్ అని వ్యవహరిస్తున్నారు. ఈ పొంగల్ రోజున పాలుకాచి, అవి పొంగుచుండగా అందులో కొత్తబియ్యమూ, కొత్త బెల్లమూ లేదా పంచదార వేసి పొంగలి వండుతారు కొత్తచెరకూ, కొత్తబట్టలూ పూజాసామగ్రితో సహా పొంగలిని సంక్రాంతి పురుషుడికి నైవేద్యంపెట్టి నలుగురికీ పంచిపెడుతారు. ఈ పండుగతో తమిళులకు తైమాసం పుట్టుతుంది. 'తైపిరందాల్ వళిపిరక్కుం' అని తమిళులలో ఒకనమ్మకం అంటే తైమాసం పుట్టడంతోనే ప్రతిసమస్యకు యేదో ఒక దారి యేర్పడగలదని భావం మోక్షానికి మార్గం ఏర్పడుతుందని కూడా చెప్పవచ్చు సస్యలక్ష్మి. సంపదల పండుగ సంక్రాంతి నిజంగానే అన్నిసమస్యలకు పరిష్కారాన్ని చూపుతుంది.

సంక్రాంతినాడు మన కృషి, శ్రమ సంపూర్ణ సాఫల్యాన్ని అందుకొంటవి అందుచేతనే సంక్రాంతినాడు మన జీవన సంతోష సంగీతం సర్వతోముఖమై ప్రతిధ్వనిస్తుంది సంక్రాంతి కళామయమైన పండుగ, అయితే సంక్రాంతి ఎంత సరసమైనదో అంత వీరరసపూరితమైనదిగూడ. సంపదలతో సంక్రాంతి ప్రవేశించి, ప్రజలు సుఖసంతోషాలతో తులతూగుతున్న ఉత్తరాయణ శుభకాలంలో వెనుకటి మన రాజులు శత్రుసంహారానికి, రాజ్యరక్షణకు విజయ శంఖారావం పూరించెడివారట. వాస్తవంగా సంక్రాంతి సంపద, సంరక్షణల పండుగ ఇక ముందుముందు గూడ మనదేశానికి సంక్రాంతి సంపద, సంరక్షణల పండుగగానే సాక్షాత్కరించగలదని ఆశించుదాము. ★





మన విద్యార్థులను చూచి మనం గర్విస్తున్నాం. దేశం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోందని వారికి తెలుసు. వారు తమ పాత్రను నిర్వహించడానికి త్వరపడ్డారు. ఎన్.సి.సి.లో చేరి రక్త దానమును చేస్తామని ముందుకు వచ్చారు. దేశరక్షణ కార్యములలో పాల్గొని దేశరక్షణ నిధికి విరాళాలు పోగు చెయ్యడానికి సహాయపడ్డారు. ఇన్ని పనులు చేస్తున్నప్పటికి తమ చదువును అశ్రద్ధ చేయలేదు. ఎందుకంటే దేశానికి తమ శక్తి సామర్థ్యములు అవసరమని వారికి తెలుసు. అవును నిజమే. మన విద్యార్థులు దేశానికి సేవ చేస్తున్నారు! మీరు చేస్తున్నారా?

భారత దేశం ఒక్కటే
భారత ప్రజలు ఒక్కటే

DA 65/F 11

శ్రద్ధాంజలి

విశిష్టవ్యక్తి విజ్జీ

కె. ఈశ్వర్ దత్



ప్రియమైన విజ్జీ (ఈ పేరుతోనే విజయనగరం మహారాజ్‌కుమార్ విజయ ఆనంద్ అందరికి తెలుసు) ని గురించి ఆలోచించినప్పుడు నాపాత అధిపతి స్వర్గీయ సి. వై. చింతామణి తన అద్భుతమైన జ్ఞాపకశక్తితో, ఒకసారి ఒక భారతీయ ప్రముఖుణ్ణి గురించి చెప్పిన మాటలు జ్ఞాపకానికి వచ్చాయి. "అరవై సంవత్సరాలు ప్రవేశించిన తరువాత మూడురోజులకే మహాదేవ్ గోవింద్ రనడే మహాశయుడు అసువులు విడిచాడు". పాపం విజ్జీ తన షష్టిపూర్తికి కొద్ది రోజులముందే మరణించాడు; ఎవరూ చూడనప్పుడు, నిద్రలో ఆయన దేహయాత్ర చాలించాడు; 1965 డిసెంబరు 2వ తేదీ గురువారంనాటి విపత్కర ఉదయాన వారణాసిలోని విజయనగర భవన్ ద్వారాలు తెరువబడ్డాయి. సాంప్రదాయానుగుణంగా, నేపాల్ రాజుకు ఆతిథ్యం యిచ్చిన తరువాత ఆయన నిద్రించడానికి పక్కమీదికి వెళ్ళాడు; యిక ఆ నిద్రనుండి ఆయన మేల్కొనేలేదు! అంతకుముందు వరకు అత్యంతమైన ఉత్సాహ సంరంభాలు ఉరవళ్ళు తొక్కిన ఆ యింటిలో అప్పుడే అటువంటి సంఘటన జరగడం! అదెంత భరింపరాని, తాళలేని ఆవేదన!

విజ్జీ మరణము అశనిపాతం వంటిది; అటువంటి విచారకరమైన, విహ్వలమైన సంఘటనకొరకు యెవరు సిద్ధంగా లేకుండిరి. అంతకుముందు ఒకటి రెండు సందర్భాల్లో, ఆయన పరిస్థితి ఆందోళన కలిగించినప్పుడు, ఆయన డాక్టర్లు ఆశలు వదులుకున్నప్పుడు, ఇది సంభవించి ఉండేది. శుభ సంవత్సరంలో, రానున్న విషాదాన్ని ఎంతమాత్రం సూచించకుండా డిసెంబరు ప్రవేశించింది; ఖాట్మండూనుండి వచ్చిన రాజదంపతులకు స్వాగతమిచ్చి, వారికి ఆతిథ్యమివ్వడానికొరకని ఢిల్లీనుండి ఇంటికి వచ్చిన సమయంలో, విజయనగరం భవన్ ఆనంద తరంగాలలో తుందిల మగుచున్న వేళ అది ప్రవేశించింది. ఆయన కంఠధ్వని - ఆయన దేశవాసుల్లోని వేలాదిమందికి మైక్ ద్వారా పరిచితమైన కంఠధ్వని — శ్మశానాల నిశ్శబ్దంలో శాశ్వతంగా ఆగిపోతుందని యెవరూ అనుకోలేకపోయారు; అయితే తాను తన జీవనయాత్రలో చరమస్థానాన్ని చేరుకుంటున్నానని విజ్జీ కొద్దిరోజులనుండి తన సన్నిహితమిత్రులతో చెప్పుతుండేవాడు.

ఆయన మరణం, యెప్పుడైనా, సర్వత్రా దుఃఖాన్ని కలిగించి ఉండేది; కాని ఆయన మననుండి దూరమైపోయిన పద్ధతి మరింత బాధాకరమైనది; ఆయన పూజ్యమాతృదేవి ఇంకా బ్రతికున్నదన్న ఆలోచన యీ మరణాన్ని మరింత విషాదభరితం చేస్తున్నది. ప్రత్యేకించి హిందూ మత విశ్వాసం ప్రకారం, ఆయన యెటువంటి కష్టంలేకుండా, కుటుంబ సభ్యుల మధ్య, పవిత్రమైన వారణాసిలో మరణించడం ఆయన ఆత్మీయులకు కొంత ఉపశమనం వంటిది. నిజానికి ఆయనగాని లేక మరెవరయినాగాని తమ జీవితానికి వీడ్కోలు చెప్పడానికి ఇంతకంటె మంచి సందర్భాన్ని కోరుకొనేవారు కాదు.

• • •

విశాలమైన ఆయన జీవితచరిత్రలో యితర రూపాలను మరచిపోయేటంతగా ప్రజలదృష్టిలో ఆయన పేరుకు క్రికెట్ ఆటకు, భారతదేశంలో క్రికెట్ అభివృద్ధికి మధ్య గాఢమైన సంబంధం యేర్పడింది. ఆయన రాజకుటుంబానికి ఆవాసమయిన విజయనగరానికి, ఆయన స్థిరపడిపోయిన

ఆయనకు అధికార కేంద్రస్థానమయిన వారణాసికి మధ్య చాలదూరం, సుసంపన్నమైన సాంస్కృతిక సాంప్రదాయాలకు విజయనగరం, పవిత్రమైన దేవాలయాలు మరియు పావనమైన గంగానదికి వారణాసి ప్రసిద్ధమైనవి. విజయనగరపు కళాపోషణకు, వారణాసినగరపు హిందూ ధర్మ నిష్ఠాపరతకు ప్రాతినిధ్యం వహించే గౌరవాన్ని విజ్జీ సంపాదించారు

ఆయన వితరణశీలత యెప్పుడూ హద్దుదాటేది, అది ఆయన ప్రత్యేకత, అయితే మకరంద మాధుర్యాలను పంచిపెట్టడంలో మాత్రం ఆయన యెప్పుడూ అలసిపోలేదు వ్యక్తులకు, ఆశయాలకు క్లిష్టమైన సమయాల్లో సహాయం చేయడంలో ఆయనచూపిన సంసిద్ధత గూడ ప్రత్యేకమైనదే బనారసు హిందూ విశ్వవిద్యాలయ చరిత్రలో, ఒకక్లిష్ట సమయంలో విజ్జీ గనుక తెరవెనకఉండి ఆదుకొనక పోయినచో అది సైన్యంచేతిలోకి జారిపోయెడిది విజ్జీ యిలా సహాయంచేయడం గవర్నర్ హాల్లెట్ కు ఆగ్రహాన్నిగూడ కలిగించింది

వారణాసికొరకు విజ్జీ ఏదైనా చేస్తాడు దాని పిలుపు ఆయనకు సంగీతంవంటిది ఆయన గొప్పదైవభక్తి కలవాడు ఆయన తన భక్తిని, జపతపాలను పైకి కనబరచక పోయినప్పటికిని మనస్ఫూర్తిగా పూజచేసేవాడు

విజ్జీ తన ఆంధ్రరాష్ట్రాన్ని అమితంగా ప్రేమించాడు భౌతికంగా ఆయన మాతృభూమిని విడిపోవడం ఆయనకుగల దేశాభిమానాన్ని అధికతరం చేసినట్లు కన్పిస్తున్నది ఆంధ్ర మహాసభకు అధ్యక్షుడు కావడం, ప్రత్యేక ఆంధ్రదేశ అవతరణకై గొంతెత్తి చాటడం ఆయనకు సంతోషంగా ఉండేది (అప్పటి మద్రాసురాష్ట్రంలో కలపబడిన ఆంధ్రను వేరుచేయడం) ఈ ఆంధ్రరాష్ట్ర విషయమై ఆయన సర్ స్టాఫర్డ్ క్రిప్స్‌ను ఎదిరించినాడు తన స్వంతప్రజల ప్రతినిధిగానె పార్లమెంటులో ప్రవేశించి, విజయనగరరాజ కుటుంబపు మాటకు విలువున్నచోటమరొకరుగెలువడానికి వీలులేదని విజ్జీ ఒకటికంటె యెక్కువసార్లు నిరూపించాడు

లోక్‌సభలో స్తబ్దంగా వెనుకసీట్లలో కూర్చోవడంతోగాని, తిరిగి వెళ్ళిపోవడానికి విప్‌యొక్క అనుమతికొరకు నిరీక్షించడంతో గాని విజ్జీ తృప్తిపడేవాడు కాదు ఆయన పార్లమెంటు కార్యకలాపాలను గంభీరంగా తీసికొనేవాడు, ప్రశ్నోత్తర సమయంలో చురుగ్గా ఉండేవాడు, తరచూ చర్చలలో పాల్గొనేవాడు పార్లమెంట్ కార్యక్రమాలల్లో క్రికెట్‌కు ఒకస్థానాన్ని కల్పించినాడు తీవ్ర సమయాల్లో అర్థవంతంగా మాట్లాడేవాడు ఒకసారి లోక్‌సభలో విదేశాంగ వ్యవహారాలపై జరుగుచున్న చర్చసందర్భంలో మాట్లాడుతూ నెహ్రూకు శాంతి, గాంధీజీకి సత్యంవంటిదని గాంధీజీకి అహింసా విధానము ఎటువంటిదై ఉండెనో నెహ్రూకు అలీన విధానము అటువంటిదని' ఆయన పేర్కొన్నారు ఇది నిజంగా జ్ఞాపక ముంచుకోదగిన వాక్యము ।పతిపక్షులు లక్ష్యపెట్టే చాలాకొద్దిమంది కాంగ్రెస్ సభ్యులలో ఆయనొకరు వివాదాస్పదమైన రాజకీయ రంగంలోగూడ ఆయన ప్రముఖ క్రీడాకారుడు కావడమే యిందుకు కారణము

సాహసప్రియుడు

బీహారుకు చెందిన సచ్చిదానంద సిన్హాలోవలె (నాకు బాగాతెలిసి నేను ఆరాధిస్తున్న వాళ్ళలో) నిజంగా విజ్జీలో ఏదోగొప్ప తనమున్నది సక్రమంగా ఉత్తర ప్రత్యుత్తరాలు నడపడం వీ శ్ళిద్దరిలోవలె నే నింతవరకు ఎవరిలోను చూడలేదు సమయోచితంగా శుభాకాంక్షలు అందజేయడంలో విజ్జీ సిన్హానుకూడ మించిపోయినాడు విస్తారమైన ఔదార్యంచే ఆయనను దయాళువుగా చిత్రించుకోవచ్చును సిన్హా జమీభవనం పాట్నాలో అనధికార ప్రభుత్వగృహమైతే, వారణాసిలోని విజనగర భవనంలో ప్రపంచంలో ఏ ప్రదేశంలో వారికైనా ఆదరం లభించేది

స్వాభావికమైన దృఢసంకల్పం విజ్జీలో కన్పించేది ఆయనకు వేటలో గల అభిరుచిని దీనికిఉదాహరణంగా తీసికో వచ్చును

పులి చర్మాలను పోగుచేసి చూపించడం ఆయనకు సంతోషంగా ఉండేది మనుష్య మాంస భక్షణకై తిరుగుతున్న క్రూర మృగాలను సాహసంగా ఎదిరించి దాన్ని వేటలో ఒక భాగంగా వ్యవహరించేవాడు ఉద్రేకం లేని జీవితం ఆయనకు విసుగ్గా ఉండేది ఆయన సాహస ప్రియుడు

ఆయన జీవితంలో ప్రతిఒకటి ఆయనకు క్రికెట్ ఆటలోగల అత్యంతాసక్తి తరువాతనే వస్తాయనేది నిజం ఆయన రంజీ శ్రేణికి చెందిన గొప్ప ఆటగాడుకాదు క్రికెట్‌లో ఆయనకంత ప్రావీణ్యములేదు కాని భారతదేశంలో చాలమందికి యీ క్రీడను గురించి ఆయనకు తెలిసినంతగా తెలియదు మైక్‌లో ఆయన కంఠధ్వని వేల మందిని ఉత్తేజపరిచేది అడ్డంకులను అధిగమించి క్రికెట్ క్రీడా విధానాన్ని భిన్న రీతుల విస్తరింపజేసి భారతదేశపు దృష్టిని యీ క్రీడవైపు మళ్ళించడానికి ఆయన చేసిన ప్రయత్నం విశిష్టమైనది ప్రపంచ ప్రఖ్యాత క్రికెట్ క్రీడాకారులు ఇండియాకు వస్తే వాళ్ళు అందరికన్న మిన్నగా విజ్జీకి తమ కృతజ్ఞతలు తెల్పుకొనేవారు,

విజ్జీ ఉన్నత స్థానాన్ని అలంకరించినాడు ఆయన ఉన్నత కుటుంబంలోనుండి వచ్చిన యోగ్యుడుగా, తన జాతికి ప్రతినిధిగా, విశాల హృదయుడుగా, భిన్న అభిరుచులు, ఆసక్తి గలవాడుగా, స్నేహమయుడుగా, వితరణశీలిగా బహుకాలం స్మరింపబడతాడు ప్రియమైన విజ్జీ సమాధిపై వ్రాయడానికి ఉచితమైనది, ఆయనకు యిష్టమైనది ఈ క్రింది వాక్యము–

ఆయన ఇండియాలో క్రికెట్ క్రీడకు జీవం పోసినాడు తన జీవితంలోనూ అత్యంతాసక్తితో క్రికెట్ ఆడినాడు ★

సీరియల్ నవల

వారసత్వం

కొడవటిగంటి కుటుంబరావు

జరిగిన కథ

డాక్టరు కనకంగారు తను నమ్మిన సిద్ధాంతాలను ఆచరించేవ్యక్తి ఆయన తన ఆదర్శాలలో సాహిత్యానికి చాల విశిష్టస్థాన మిచ్చి తనవద్దకు వచ్చేవా రందరినీ తన ఆదర్శానికి అనుగుణంగా సాహిత్యాన్ని రుద్దగా, ఆదాయం తగ్గుతుంది తన సిద్ధాంతాలను అమలుపరచగల విద్యార్థి ఒకడు రోగిగా చేరి, ఆయన ఇంటిలోనే నివాసిగా నుండి కుటుంబసభ్యుడుగా నుంటాడు వారి అమ్మాయి నర్సును స్నానం చేస్తున్నప్పుడు చెరువులో పడగా ఆమెను రక్షించి ప్రాణదానం చేస్తాడు ఆ విద్యార్థి సెలవుల తరువాత పరీక్షల హడావిడిలో ఉండగా డాక్టరుగారు తమ అమ్మాయిని ఆమె తాతగారింటికి తీసుకువెళ్ళమంటారు. అక్కడి ఆకర్షణవలన నర్సు అక్కడే ఉండడానికి నిశ్చయించుకుంటుంది తరువాత ఆ విద్యార్థి తన పైచదువుకోసం మద్రాసు వెళ్ళి సెలవులలో గుంటూరులో డాక్టరుగారిని కలిసి అక్కడి విషయాలను నర్సుకు తెలియజేస్తాడు నర్సుకు, తన తల్లికి కుమారుడు పుడతాడేమో నని ఆందోళన కలుగుతుంది నర్సు తన తలిదండ్రులకు చాలకాల మైనా ఉత్తరము రాయదు

10

తరువాత ఆస్తి తనపేర రిజిస్టరు చేసేటందుకేం చేయాలో అదంతా చూసేభారం నాపైన వేసి రోజూ నన్ను పీడించసాగింది నర్సు ఏంచెయ్యాలో నాకుమటు కేంతెలుసు? అప్పుడే నేను లాయరునైపోయా ననుకుంటున్నది నర్సు అయినా ఇది లాయర్ల ద్వారా తేలేదికాదు ముసలాయనమీద ఏదో రస్సావేసి పనిజరిగించాలి అంత చాణక్యం నాలోలేదు అందుచేత నేను ఉపేక్ష చేస్తూ వచ్చాను. ప్రతిరాత్రీ నర్సు నన్ను సలపటం మానలేదు

ఒకనాడు ముసలాయన, "అబ్బాయ్, నా హెల్త్ డిటీరియరేటై పోతున్నట్టుగా ఉంది వయసుచూడూ! ఏ క్షణాన యములవాళ్ళు నా కోసం వస్తారో చెప్పలేం నాతోటాటు ఎన్రోలైన వాళ్ళలో అందరూ చచ్చారు ఆఖరువాడు శేషగిరికూడా కిందటి నెల పోయాడు," అన్నాడు

"మీకేమండీ? మరోథర్టీ యియర్స్ నిరాఘాటంగా బతుకుతారు," అన్నాను

"బతికితే చేదాఏమిటి? కీడెంచి మేలెంచాలిగా? మనలక్ష్మికి మంచి సంబంధచూసి పెళ్ళి చేసేద్దామని ఉంది నీ ఎరికలో మంచి సంబంధా లేమైనా ఉన్నాయా?" అన్నాడు ముసలాయన

ఇంకా నాకిచ్చి చేస్తానంటా డనుకున్నాను: దుర్మార్గుడు:

"లేకేమండీ? నా క్లాస్‌మేట్స్‌లోనే పెద్ద పెద్ద ఐసీయస్‌ల కొడుకులూ, లక్షధికార్ల కొడుకులూ, కార్లలోకాలేజికి వచ్చేవాళ్ళు ఉన్నారు మనలక్ష్మికి మీ ఆస్తంతా రాసేసే ఉంటా రనుకుంటాను – కళ్ళద్దుకుని చేసుకుంటారు," అన్నాను

"నాకున్న దంతా దానికే విల్ చేసేశానులే ఆస్తంతా దానిదే!"

"విల్ అంత బలంగా ఉండదేమో నండీ ఎవరన్నా కంటెస్టు చెయ్యొచ్చు ఏకంగా రాసెయ్యక పోయారా? అందువల్ల నష్టమేమిటి? మీ రున్నంత కాలమూ మీ అథారిటీకేమీ తఖావతుండదుగదా! పిల్ల స్టేటస్ మరింత పెరుగుతుంది నాకన్న ఈ సంగతులు మీకే బాగాతెలియాలి సుమండీ," అన్నాను

ఆయన కొంచెం ఆలోచించి ఆలోచించి, "నువ్వన్నదాన్లోకూడా సబబు లేకపోలేదు రేపు మన ఆచార్లను పిలిపిస్తాను అతనితో మాట్లాడదాం," అన్నాడు

నేను మద్రాసుకు తిరిగి వెళ్ళేలోపల ముసలాయన ఆస్తి అంతా నర్సుపేర రిజిస్టరైపోయింది నర్సు చివరి నాలుగు రోజులూ నాపైన కురిపించిన ప్రేమకు తడిసి, చీకిపోయాను

ముసలాయననర్సుకుసీరియస్‌గా సంబంధాలు వెతుకుతున్నట్టు ఉత్తరం వచ్చింది "నా పెళ్ళి ఆదివరకే అయిపోయిందని తాతయ్యతో ఎలా చెప్పటం? వంటలక్క చమత్కారం చేసింది 'ఈడూజోడుగా ఉంటారు, పట్నంలో చదివే అబ్బాయికే ఇచ్చి చేసెయ్యరాదా?' అన్నది తాతయ్య నవ్వి, 'అతను బుద్ధిమంతుడేగాని నా లక్ష్మికి ఆదేం మొగుడు? అంత కన్న

(మిగతా ప్రక్క పేజీలో చూడండి)

వ్యవసాయానికి అనుబంధంగా

కోళ్ళ పెంపకం

ఆంధ్రప్రదేశ్‌లో 162 మిలియనుల కోళ్ళ సంపద ఉన్నది ఈ విషయంలో మనరాష్ట్రం భారతదేశంలో అగ్రగామిగా నిలుస్తుంది. అఖిలభారత సగటు గ్రుడ్లు వాడకం 8 ఉండగా మనరాష్ట్రంలో సగటు వాడకం 11 గ్రుడ్లకు ఉన్నది (1961 జనాభాలెక్కలు) రాష్ట్రంలోని కోస్తా జిల్లాలలో విస్తృత ప్రాతిపదికపై బాతుల పెంపకం జరుగుతున్నది వార్షికంగా దాదాపు 2 కోట్ల బాతుగుడ్లని బొంబాయి, కలకత్తాలకు ఎగుమతి చేయడం జరుగుతున్నది కోళ్ళపెంపకం ద్వారా రాష్ట్ర ఆదాయానికి వార్షికంగా రు 9 5కోట్లు లభిస్తుందని అంచనా వేశారు (1961 జనాభా లెక్కలు) రాష్ట్ర ప్రజలు సాధారణంగా కోళ్ళపెంపకానికి యిష్టపడుతుంటారు రాష్ట్రంలోని భూమి, శీతోష్ణస్థితి కోళ్ళపెంపకానికి అనుగుణంగా ఉంటాయి గ్రామీణ — పట్టణ ప్రాంతాలలో రైతులు, వెనుకబడిన తరగతులవారు, బీదప్రజలు దాదాపు 75 శాతం ప్రజలు వ్యవసాయం, యితర వృత్తులతో పాటు కోళ్ళ పెంపకాన్ని అనుబంధ వృత్తిగా నిర్వహిస్తుంటారు సగటు భారతీయుని మాంసకృత్తులు, కాయధాన్య ఆహారలోపాన్ని పూర్తిచేయడానికి ఇది సులువైన మార్గం భూమిలేని ప్రజలకు, వ్యవసాయదారులకు ఉపవృత్తిగా కోళ్ళపెంపకానికిగల ప్రాముఖ్యతను గుర్తించి పౌష్టికాహార అభివృద్ధి, కోళ్ళపెంపకాన్ని చేపట్టడానికి కేంద్ర

(ప్రక్కపేజీ తరువాయి)

పదిరెట్లు మంచిమొగుణ్ణి తెస్తాను నా సంగతి నీకేమీ తెలీదు,' అన్నాడు ?" అని నర్సు రాసింది

నా కేం జవాబు రాయటానికీ తోచలేదు నిజం చెప్పాలంటే, నర్సులోనే నాకు నమ్మకం లేదు రేపు ముసలాయన చాలా మంచిసంబంధం తెస్తే ఆమెకు పెళ్ళాధాలనిపించవచ్చు నర్సుకు అన్యాయం చెయ్యటానికి చెప్పటం కాదు, ఆమె మనస్సు అలా మారకపోతే నాకు సంతోషమే నేను ప్రేమిస్తున్న మనిషి నన్ను ప్రేమించటం మానేస్తుందనుకోవటం నాకు మాత్ర మేం సుఖం ? కాని ఆమె మనస్సు మార్చుకుంటే తప్పుపట్టటానికి నర్సుపైన నాకున్నహక్కు ఏమిటి ? నన్ను ప్రేమించకపూర్వం ఆమె తన మనస్సులో ఎవరినీ ప్రేమించి ఉండలేదన్నగారంటీ ఏమైనా ఉన్నదా? అందులో ఇప్పు డామె ఐశ్వర్యవంతురాలు ఐశ్వర్యం మనిషిని మార్చకపోతే ఆశ్చర్యంగాని, మార్చితే ఏమీ ఆశ్చర్యం లేదు,

ఈ కారణం చేత నేను నర్సుకు, "మీ తాత చెప్పే సంబంధాలన్నీ ఏదో వంక పెట్టి నిరాకరించు," అని రాయలేకపోయాను లోపల మాత్రం ఆ మాట రాయాలనే ఉన్నది కాని నేను వాస్తవంగా రాసిం దేమిటంటే "ఆయన చూసే సంబంధాల విషయంలో ఏ నిర్ణయం చేసినా ఆయనకు కోపం తెప్పించకుండా మాత్రం జాగ్రత్తపడు !" అని

ఆ ఉత్తరం రాయటంలో పడినజాగ్రత్త వృధా అయింది నర్సు రాసిన రెండో ఉత్తరంబట్టి ఆమెకు మరొకరిని చేసుకునే ఆలోచన ఏకోశానా లేనట్టు స్పష్టమయింది

"నాకేమిటి భయం ? నాకు సంబంధాలు చూడవద్దనీ, నాకుకావల్సినవాణ్ణి నేనే చూసి చేసుకుంటాననీతాతయ్యతో అనేశాను "నేను వద్దాన్నానా తాల్లీ ? ఆ చేసుకునేదేదో నాకళ్ళ ఎదటే చేసికో !" అన్నాడు తాతయ్య సరేనన్నాను అసలుగొడవ అదికాదు నాకు ఈసారి పీరియడ్ ఇరవై రోజులు లేటయింది ఇంతలేటు సాధారణంగా కాదు నా కేదో భయంగాఉంది," అని నర్సు రాసింది

నాబుర్ర వేడెక్కింది నర్సు ఒకవేళ కడుపుతో ఉందా ? ఉంటే ఏంచెయ్యాలి ? మేమిద్దరమూ పెళ్ళిచేసుకోటంతప్ప గత్యంతరంలేదు అదైనా రహస్యంగా జరగాలి ముసలాయన గొడవచెయ్యగలడు

ఎమర్జన్సీ ఏర్పడితే ఏంచెయ్యాలో ఆలోచించి ఉంచాను "ఇంకో పదిహేనురోజలలో కూడా పీరియడ్ రాకపోతే నాకురాయి," అని నర్సుకురాశాను

నర్సునుంచి మరో రెండు వారాల అనంతరం ఉత్తరం వచ్చింది ఆమెకు కడుపే మార్నింగ్ సిక్‌నెస్ కొంచెంగా ఆరంభమయిందిట, పొడుముండ వంటలక్క 'పైత్య వికారమమ్మా ! కొత్త పుల్లగా ఏదన్నా నాలుక్కి రాచూకో అదే తగ్గుతుంది," అన్నదిట

నేను నా ప్లాను అమలులో పెట్టాను. డాక్టర్‌గారికి ఉత్తరం రాశాను నా ప్లానేమంటే, డాక్టరుగారు ఏదో ఒక ఘోర కారణం సృష్టించి నర్సును గుంటూరు తెప్పించుకుని, అక్కడినుంచి పట్నం పంపించాలి పట్నంలో నర్సును పదిహేను రోజు లుంచుకుని, రిజిస్టర్డ్ మారేజీ చేసేసుకుంటాను నర్సు నన్నే పెళ్ళిచేసుకోవాలని చాలా పట్టుదలగా ఉన్నది ఎవరినో కొండమీదికోతిని తెచ్చి చెయ్యాలని ముసలాయనకు మరింత పట్టుదలగా ఉన్నది "మీ సహాయం లేకుండా మా పెళ్ళి జరగదు మీ అమ్మాయి కోసమూ, నా కోసమూకూడా మీరీ సహాయం చేసితీరాలి," అని నేను డాక్టరుగారికి పెద్ద ఉత్తరం రాశాను


(సశేషం)

రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ కార్యక్రమాన్ని రూపొందించి పంచవర్ష ప్రణాళికలలోను సమాజాభివృద్ధి పథకాలలోను చేర్చినాయి. మూడవ పంచవర్షప్రణాళికలో కోళ్ళపెంపకం అభివృద్ధి పథకాలకు రు 38.24 లక్షలు కేటాయించారు. రాష్ట్రంలో పౌష్టికాహార కార్యక్రమం, అత్యవసర పథకాలు ఇందులో ఉన్నాయి. రాష్ట్రంలో 1964_65లో 4 ప్రాంతీయ కోళ్ళపెంపకం క్షేత్రాలు, ఒక కోళ్ళపరిశోధన కేంద్రం, 14 జిల్లా కోళ్ళపెంపకం క్షేత్రాలు, 7 కోళ్ళపెంపకం విస్తరణ కేంద్రాలు, 3 బాతుల పెంపకం విస్తరణ కేంద్రాలు గల 29 కోళ్ళపెంపకం క్షేత్రాలు నిర్వహించబడుతున్నాయి.

ఈ కేంద్రాలలో ప్రదర్శనలు, శిక్షణ, మేలిరకం కోడిపిల్లల అభివృద్ధి విధానాలను నిర్వహిస్తుంటారు. ఈ కోళ్ళపెంపకం క్షేత్రాలలో 12.5 లక్షలగ్రుడ్లు, 1.47 లక్షల కోడి పిల్లల ఉత్పత్తి జరిగింది. పొదుగుడుకు 12.5 లక్షలగ్రుడ్లు, ఆహారానికి 9.26 లక్షల గ్రుడ్లు, పెంపకానికి 95500 కోడిపిల్లలు, ఆహారానికి 31,600 కోళ్ళను విక్రయించారు. ఈ సంవత్సరంలో రు. 7.23 లక్షలు ఖర్చుకాగా వీటిపై రు. 6.12 లక్షల ఆదాయం కలిగింది. ఈ క్షేత్రాలపై జరిగిన ఖర్చులో 75 శాతం రాబట్టబడింది. వీటిలో 29 క్షేత్రాలలో లాభాలుకూడ గడించబడినాయి.

జంట నగరాలలో

కోళ్ళపెంపకం అధికారుల ప్రోత్సాహం వల్లను, గిరాకీ ఎక్కువగాఉన్న కారణంగాను ఇటీవలి సంవత్సరాలలో జంటనగరాలలో కోళ్ళపెంపకం విషయంలో గణనీయమైన అభివృద్ధి సాధించబడినది. ఇక్కడ దాదాపు 270 ప్రైవేటు కోళ్ళపెంపకం క్షేత్రాలు ఉన్నాయి. ప్రతిదానిలో 100 నుండి 5000 వరకు కోళ్ళ సంఖ్య ఉంటుంది. లోతైన దోలీలతో తీవ్రతర విధానాలను అనుసరిస్తున్నారు. వీటిలో దాదాపు 80,000 వరకు విదేశీజాతి కోళ్ళు ఉన్నట్టు అంచనా వేశారు. నగరంలో అనేక ప్రైవేటు కోళ్ళ



పెంపకం కేంద్రాలు నెలకొల్పబడిన కారణంగా 10 ప్రైవేటు పొదుగుడు కేంద్రాలు, 8 కోళ్ళగ్రాసం సంస్థలు, 4 కోళ్ళ పెంపకం పరికరాల ఉత్పత్తికేంద్రాలు, 6 విక్రయశాలలు పనిచేస్తున్నాయి. ప్రైవేటు కోళ్ళపెంపకందార్ల నుండి గ్రుడ్లు సేకరించి వాడకందార్లకు సరఫరా చేసే పనిని కోళ్ళ మార్కెటింగ్ కేంద్రం నిర్వహిస్తున్నది.

జాతీయ అత్యవసర పరిస్థితి కాలంలో గ్రుడ్ల ఉత్పత్తిని అధికం చేయడానికి 1962_63 ఆఖరున రు. 1.5 లక్షల ఖర్చుతో ఒక పథకాన్ని మంజూరు చేశారు. పటంచర్వు, సరూరునగర్, రాజేంద్రనగర్, విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి లలోని కోళ్ళపెంపకం క్షేత్రాలలో 1964_65 లో కూడ యీపథకం అమలును కొనసాగించారు. ప్రత్యేకంగా పెద్ద నగరాలు, పట్టణాలలో గ్రుడ్లధరలు పెరుగుతున్న కారణంగాను, పౌష్టికాహార అభివృద్ధిలో గ్రుడ్లవాడకాన్ని పెంపొందింపజేస్తున్న కారణంగాను యీ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ కేంద్రాలలో గ్రుడ్ల ఆహార వినియోగానికి సగటున 1000 కోళ్ళను నిర్వహిస్తున్నారు. 6,79,985 ఆహారయోగ్యమైనగ్రుడ్లను ఉత్పత్తిచేశారు.

రెండవ పంచవర్ష ప్రణాళికాకాలంలో ప్రారంభించబడిన 10 కోళ్ళపెంపకం విస్తరణ కేంద్రాలపనికి 1961_62 లో అదనపు భవనాలు పరికరాలు వగైరా లభింపజేయడంతో పూర్తి చేయబడింది. ఆతర్వాత మూడవ ప్రణాళిక నాలుగు సంవత్సరాలలో అదనంగా క్రొత్త కేంద్రాలను ప్రారంభించలేదు.

కోళ్ళపెంపకం విస్తరణ కేంద్రాలు చిన్నవి కావడంవల్లనూ, ఆర్థికంగా లాభదాయకమైనవి కాకపోవడం వల్లనూ 1961_62 లో ప్రతి కేంద్రంలో 100 నుంచి 250 కోళ్ళతో 5 విస్తరణ కేంద్రాలను జిల్లా కోళ్ళపెంపకం క్షేత్రాలుగా మార్చడం జరిగింది. నిధులు పరిమితంగా ఉన్న కారణంగా మూడవ ప్రణాళికలోని తర్వాతి సంవత్సరాలలో యీ పథకం అమలును చేపట్టడం జరగలేదు.

1961_62 లో నెల్లూరు జిల్లాలోని కొవ్వూరులో ఒక బాతులపెంపకం విస్తరణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ ప్రాంతంలో మేలురకంజాతి బాతులను ప్రవేశపెట్టి, పెంపకం విధానాలను తెలియజేసే ఉద్దేశంతో యీ కేంద్రం నెలకొల్పబడింది. యీ ప్రాంతంలోగల మేలిరకం బాతుల అవస

శాలను యీకేంద్రం తీరుస్తున్నది

కోళ్ళ ఉత్పత్తి, మార్కెటింగులకు సంబంధించిన అనేక అంశాలను పరిశీలించడానికి తీవ్రతర పథకాన్ని ప్రవేశపెట్టారు అయితే నిధులకొరత కారణంగా కేవలం సంప్రదాయక పొదుగు అంశానికి సంబంధించిన పథకాన్ని చేపట్టడం జరిగింది 1961_62 లో సీతారాంపేట- హైదరాబాదు, కాకినాడలలో రెండు బ్లాకులు ప్రారంభించబడినాయి ప్రణాళికలోని మొదటి నాలుగు సంవత్సరాలలో యీ రెండు బ్లాకులలో ప్రైవేటు కోళ్ళ పెంపకందార్లకు చెందిన 2,71,200 గ్రుడ్లు పొదుగు చేయబడి 16,1,944 కోడిపిల్లలనువారికిసరఫరాచేశారు.

రైతులకు శిక్షణ

ఆధునిక పద్ధతులలో కోళ్ళ పెంపకం క్షేత్రాలను నిర్వహించడానికి వీలుగా రైతులకూ, సిబ్బందికీ కోళ్ళ పెంపకంలో శిక్షణ యివ్వడానికి పథకాన్ని అమలుజరుపుతున్నారు 1961_62 లో రెండు కేంద్రాలను ప్రారంభించారు పశువైద్యశాఖ అసిస్టెంటు సర్జనులకు శిక్షణ యివ్వడానికి 1963_64 లో సరూరునగర్ (హైదరాబాదు) లో ఒక కేంద్రం మంజూరు చేయబడింది ఈ సంవత్సరంలో 147 మంది అసిస్టెంటు సర్జనులు, 135 మంది పశుగణాల ఇన్‌స్పెక్టర్లు, 31 మంది పశువైద్యశాఖ కంపౌండర్లకు కోళ్ళ పెంపకంలో శిక్షణ ఇవ్వబడింది ఆసక్తిగల రైతులకు కూడ యీ క్షేత్రాలలో 2 వారాలవరకు శిక్షణ ఇవ్వబడింది

మూడవ ప్రణాళికా కాలంలో రాష్ట్రంలో కోళ్ళ పెంపకం అభివృద్ధికి నిర్దేశించిన వివిధ పథకాల అమలుకు రెండుమూడు ప్రణాళిక పథకాల అమలును కొనసాగించడానికి వీలుగ 1962_63, 1964_65 సంవత్సరాలలో కోళ్ళ పెంపకం అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని పటిష్ఠవంతం చేయడం జరిగింది. ఈ కార్యాలయంలో ఒక కోళ్ళ పెంపకం అభివృద్ధి అధికారి, ఆయనకు సాంకేతిక సహాయకులుగా ఒక పశువైద్య అసిస్టెంటు సర్జన్, 4 పశువైద్య కంపౌండర్లు, మినిస్టీరియల్ సిబ్బందిలో ఒక సూపరింటెండెంటు, 3 యు డి సిలు, ఒక ఎల్.డి.సి, ఒక స్టెనో ఒకటైపిస్టు పనిచేస్తున్నారు

తక్కువ గ్రుడ్లను ఉత్పత్తిచేసే 'దేశీ' కోళ్ళను విదేశీ కోడిపుంజులతో గ్రేడింగ్ చేసి మేలిరకం కోళ్ళుమార్చే పథకాన్ని అమలు జరుపుతున్నారు 1961_62, 1964_65 లలో యీ పథకాన్ని అమలుజరిపారు మార్పిడి పద్ధతిపైన 8,900 పుంజులను సరఫరాచేశారు

దేశీయ కోళ్ళను సహజమైన పద్ధతిలో గాక కృత్రిమ పద్ధతులలో పొదిగి, కోడి పిల్లలను పోషించడానికి ప్రైవేటు కోళ్ళ పెంపకందార్లకు రు. 100/- ల చొప్పున సబ్సిడీ అందజేయబడుతున్నది 1961_62లో 120 మంది పెంపకందార్లకు సబ్సిడీగా రు. 100/-ల విలువచేసే పొదుగుయంత్రాలు యితర పరికరాలు సరఫరా చేయబడినాయి

కోళ్ళ ప్రదర్శనలను నిర్వహించడానికి పంజరాలు అవసరం కావడంవల్ల 1961_62 లో 426 కోళ్ళ పంజరాలు, యితర అనుబంధ పరికరాలను కొనుగోలు చేశారు కోళ్ళప్రదర్శన లన్నింటిలో వీటిని ఉపయోగిస్తున్నారు

ప్రైవేటు కోళ్ళపెంపకం దార్లు ఒకరోజు వయస్సుగల కోడిపిల్లలను పోషించడాన్ని చేపట్టడానికి వీలుగా ఒకరోజు వయస్సుగల విదేశీ కోడిపిల్లలను కొనుగోలు చేయడానికి 1961_62లో 80మంది కోళ్ళపెంపకందార్లకు రు 100_ల చొప్పున సబ్సిడీఇవ్వబడింది

ప్రజల కోళ్ళ వినియోగ అవసరాలను ఆదుకోవడానికి పటిష్టవంతమైన యూనిట్లుగా పెంపొందింప జేయడానికి వీలుగా 1961_62లో సెలక్టు అయిన మూడు కోళ్ళ పెంపకం క్షేత్రాలకు అదనపు భవనాలు, పరికరాలు పోషక ఖర్చులను సరఫరా చేశారు 250 కోళ్ళ చొప్పున పోషించే విధంగా వీటిని సమాయత్తం చేయడం జరిగింది

"సత్వరాభివృద్ధి" కార్యక్రమం క్రింద తీవ్రతరంగా గ్రుడ్లు, కోళ్ళఉత్పత్తి చేపట్టాలని భారతప్రభుత్వం సిఫార్సు చేసింది దీనికి 50 శాతం సహాయం లభిస్తుంది. ప్రైవేటు రంగంలో కోళ్ళ పెంపకం సత్వరాభివృద్ధికి యిది నిర్దేశించబడింది గ్రుడ్లు, కోళ్ళ మార్కెటింగ్, శీతల గిడ్డంగులలో గ్రుడ్ల పరిరక్షణ, ఔషధాలు, కోళ్ళగ్రాసం సరఫరా, సాంకేతిక సహాయం వగైరా అందజేయబడుతుంది 1963_64 ఆఖరులో హైదరాబాదులో ఒక కేంద్రాన్ని నెలకొల్పారు 1964_65లో విశాఖపట్నం, విజయవాడలలో మరి రెండు కేంద్రాలను ప్రారంభించారు హైదరాబాదు కేంద్రంవారు 5,44,484 గ్రుడ్లను సేకరించి వినియోగదార్లకు పంపిణీ చేశారు ఇందుకుతోడు ప్రైవేటు కోళ్ళపెంపకందార్లకు రు 11,851ల విలువచేసే కోళ్ళగ్రాసం సరఫరా చేశారు మిగతా రెండు కేంద్రాలు ఇటీవలనే పనిని ప్రారంభించాయి

కాకినాడలో అసీల్‌జాతి కోళ్ళ పెంపకం పథకాన్ని అమలు జరుపుతున్నారు జాతి వంశ పరంపర సంతతి ప్రాతిపదికగా అసీలుకు చెందిన 13 రకాలలో "కాగర్" రకాన్ని పెంచడానికి-సెలక్టు చేయబడింది.

"ఇనెస్కో." "ఎఫ్ ఎ ఒ" సంస్థ అధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో సెలక్టు చేయబడిన 200 గ్రామాలలో విస్తృత పౌష్టికాహార పథకాన్ని అమలు జరుపుతున్నారు దశలవారీగా మూడు సంవత్సరాలలో యీ కార్యక్రమాన్ని అమలు జరుపుతారు ఈ పథకం క్రింద కోళ్ళ పెంపకంలో 525 మంది కోళ్ళపెంపకందార్లకు శిక్షణ ఇవ్వబడింది 497 కోళ్ళపెంపకం యూనిట్లను నెలకొల్పారు వీటిలో 7.36 లక్షల గ్రుడ్లు ఉత్పత్తి చేయబడినాయి పాఠశాలలకు వెళ్ళనున్న బాలలకు, బాలింతలకు, గర్భిణీస్త్రీలకు 5.5 లక్షల గ్రుడ్లను పంపిణీ చేశారు.

సమాజాభివృద్ధి కార్యక్రమంక్రింద 437 ప్రైవేటు కోళ్ళపెంపకం క్షేత్రాలు నెలకొల్పబడి, 2, 3 ప్రణాళికల కాలంలో 2 లక్షల విదేశీకోళ్ళను పంపిణీచేశారు. ✻

మన సైనికుల సమరపటిమ సువర్ణాక్షరాలతో లిఖించదగినది

మహోన్నత లక్ష్యాలకొరకు మనం పోరాడుతున్నాము

— మద్రాసులో ప్రధానమంత్రి ఉద్ఘాటన

భారత-పాకిస్తాన్ సంఘర్షణవల్ల ప్రజలలో ఒక గొప్ప చైతన్యం ప్రభవించిందనడానికి యీ అశేష ప్రజావాహినియే నిదర్శనం

స్వాతంత్ర్యం పొందడానికి పూర్వం తలెత్తిన మత విషయక సమస్యలను పరిష్కరించడానికిగాను పాకిస్తాన్ ఏర్పాటు చేయబడింది దేశ విభజనానంతరం ముస్లింలీగు అనుయాయులు పాకిస్తానును సంపాదించుకున్నతర్వాత ప్రశాంత పరిస్థితులను నెలకొల్పుకుని మతాలమధ్య సామరస్యాన్నీ, దేశాలమధ్య సుహృద్భావాన్నీ ప్రతిష్ఠించగలరనీ విశ్వసించడం జరిగింది అయితే పాకిస్తాను ఏర్పడినతర్వాత పైనచెప్పిన విశ్వాసానికి భిన్నమైన మార్గాన్ని అది అనుసరించడం ప్రారంభించింది మొదటినుంచి కూడా పాకిస్తాను భారతదేశంమీదా, భారత ప్రజలమీదా విద్వేషాన్ని పెంచుకుని దాన్నొక ఉద్యమంక్రింద నిర్వహించడం మొదలెట్టింది

ఇందుకుగాను అది పత్రికలను, రేడియోను ఉపయోగించుకొంటుంది - విద్వేషాన్ని పరమతద్వేషాన్ని ప్రచారం చేస్తోంది పాకిస్తానులో జరిగే ప్రతి విషయానికి భారతదేశాన్ని తప్పుపట్టుతూ వచ్చింది ఈ విధమైన విద్వేషపు ఉద్యమం భారతదేశంమీద పాకిస్తాను దురాక్రమణ చేయడానికి దారితీసింది మొదటిది 1947-48 లోనూ, రెండవది మొన్ననే ఏడు నెలల్క్రిందట కచ్‌లోని రాణ్ ప్రాంతంలోనూ, మూడవది కాశ్మీరులో జమ్మూ, కాశ్మీరుపైనా - యీ విధంగా మూడుసార్లు పాకిస్తాన్ భారత్‌పై దురాక్రమణకు తలపడింది సాధ్యమైనంతవరకు మనం పాకిస్తాన్‌యెడ స్నేహచిత్తంతో, శాంతి హృదయంతో, చక్కని పొరుగువానివలె వ్యవహరించాలని భావించినప్పటికీ, కచ్‌లోనీ రాణ్ ఒప్పందం జరిగినా కూడా, అది జరిగిన నెలరోజులు కూడా ఓపికపట్టక తిరిగి పాకిస్తాన్ జమ్మూ కాశ్మీరుపై దండెత్తి వచ్చింది ఈ దురాక్రమణను త్రిప్పికొట్టడంకన్న మరో కర్తవ్యం భారతదేశానికి లేదనిపించింది మొదటలో పాకిస్తాన్ రహస్యంగానూ, ఆపైన బాహాటంగానూ పూర్తిసాయుధబలంతో చాంబ్‌రంగంలో దురాక్రమణకు పూనుకొంది. దీనినిబట్టి అది, అంతర్జాతీయ సరిహద్దును అతిక్రమించిందనడానికీ, కాశీర్మురును కబళించడానికి నిశ్చయించుకున్నదనడానికీ స్పష్టమైన నిదర్శనం మన సాయుధబలాలు, పోలీసులు జమ్మూ, కాశ్మీరుల్లోకి చొచ్చుకొచ్చిన దుండగీంద్రకు తగువిధంగా బుద్ధి చెప్పారు చాంబ్‌రంగంలో బాహాటంగా పాకిస్తాన్ చేసిన దురాక్రమణ యింకా ముందుకు చొచ్చుకొని రాకుండా నిరోధించడానికి మన సాయుధబలాలు నిశ్చయించాయి. భారతదేశంకూడా అంతర్జాతీయ సరిహద్దును దాటివెళ్ళి లాహోర్, సియాల్‌కోటలవైపు పురోగమించవలసిన అవసరం ఏర్పడింది ఈ రెండురంగాలలోనూ యిరుదేశాల సైనికులకు భీకర సమరం కొనసాగింది పాకిస్తాన్‌కు ఆధునిక ఆయుధాలు వున్నాయి చక్కటి వైమానిక బలంవుంది ఆధునిక ఆయుధాలు పాకిస్తానుకు వున్నప్పటికీ మన జవాన్లు పాకిస్తాన్ బలంతో సాగించిన సంకులసమరం మిలటరీ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించవచ్చు

ఆధునిక ఆయుధాలువున్న సైన్యమే ఎప్పుడూ యుద్ధంలో విజయం పొందుతుందని భావించరాదు. ఈ రోజుల్లో యుద్ధం అతి క్లిష్టమై పోయింది ఆ ఆయుధాలను ఉపయోగించే మనుషులు సాంకేతికంగా సమర్థూలూ, శిక్షణపొందినవారూ అయివుండడం చాలా అవసరం. గత రెండున్నరసంవత్సరాలుగా సాయుధబలంలోనూ, వైమానికబలంలోనూ మన యువకులకు అత్యుత్తమ శిక్షణ గరపడానికే మనరక్షణ వ్యవస్థకృషి సాగించింది ఎందువల్లలో తెలియదుగానీ పాకిస్తాను వైమానికులు మన నగరాలమీదా, వైమానిక స్థావరాలమీదా బాంబులు కురిపించడానికి ప్రయత్నంచినప్పుడల్లా వాళ్ళ లక్ష్యాలు తప్పిపోతూవచ్చాయి. ఉదాహరణకు మొన్న నేను జోద్‌పూరులో వున్నాను ఆ జోద్‌పూర్ వైమానిక స్థావరంపై పాకిస్థాను, అనేకసార్లు బాంబులువేసింది సుమారుగా 204 సార్లు దాడిజరిపింది. ఇన్నిసార్లు అది ప్రయత్నాలు చేసినా ఒకే ఒకసారి - అదీ విమానాశ్రయంలో ఒక చిన్న భవనాన్ని పాడుచేయడంతప్ప వైమానిక స్థావరంలో అది మరే లక్ష్యంమీదా బాంబులు వేయలేకపోయింది. ఇది చూడడానికి చాలా ఆశ్చర్యంగానే వుంటుందిమరి

వాళ్లు వట్టినే తమ బాంబుల్ని ఖర్చు చేస్తున్నారనిపిస్తూంది నాకు మన సైనికులూ, మన వైమానికులూ విమానదాడి చేయడంలోనూ, శత్రువిమానదాడులను త్రిప్పికొట్టడంలోనూ అద్భుతమైన ప్రజ్ఞాపాటవాలను ప్రదర్శించారు

అమృత్‌సర్ పట్టణంపై పాకిస్తాను దాడిని ఎదుర్కొన్న కీలరుసోదరులను

గురించి మీరు వినేవుంటారు వారిద్దరూ యువకులే అగ్రస్థావరాలను సందర్శించడానికి వెళ్ళిన సందర్భంలో నేను వారిద్దర్నీ కలుసుకోవడం తటస్థించింది. వారిద్దరూ చాలా చిన్నవారైనప్పటికీ బాగా సుశిక్షితులు పాకిస్తాను సేబర్ జెట్లతో ముఖాముఖి పోరాటం సాగించడంలో చాలా చక్కగా, తెలివిగా వ్యవహరించారు. ప్రతిసారీ పాకిస్తాన్ సాబర్ జెట్లను చిత్తుచేశారు.

చెప్పుకోదగిన మరోవ్యక్తి రాజు. ఏడు పాకిస్తాన్ విమానాలను తునాతునకలను చేశాడు నిజానికి విమానదాడి సంకేతాన్ని యిచ్చినప్పటికీ అమృతసర్ పట్టణవాసులు ఇళ్ళల్లో దాగివుండక వీదుల్లోకి వచ్చి ఆకాశంలోకి చూస్తూ వుండిపోయేవారు. అందుకు కారణం రాజు ఏ విమానాన్నీ తిరిగి పాకిస్తానుకు వెళ్ళనివ్వకుండా నేలకూల్చగలడనీ వారికి తెలుసు అంతటి విశ్వాసంవారికి ఏర్పడింది. నిజానికి రాజుచేసిన సేవకు కృతజ్ఞతగా రెండు లక్షల రూపాయలు పోగుచేసి బహుమతిగా ఇవ్వాలనికూడా వారు అనుకున్నారు. అతను ఆడబ్బు అందుకున్నాడో లేదో నాకు తెలియదు. ఉద్యోగంలోని నిబంధనలు అందుకు అంగీకరించవుమరి. అగ్రస్థావరాలకు నేను ఎప్పుడు వెళ్ళినా అక్కడి మనజవాన్లు అధికారుల అతిక్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవలసి వచ్చినప్పటికీ వారిలో ధైర్యసాహసాలూ, దృఢవిశ్వాసం కనిపిస్తూ వచ్చాయ్‌నాకు అక్కడ దీపాలుండవు మంచాలు వుండవు భూమిలోపల – అంటే బంకర్లలో – వుండాలి వారు. అక్కడికి మీరు వెళ్ళితే మీకు అరడజనుమంది సైనికులే కనిపిస్తారు. కాని అక్కడ ఎలాంటి విషమపరిస్థితి ఏర్పడినా రెండుమూడు నిమిషాలలో వేలకొలది సైనికుల్ని చూడగలరు. వారందరూ చాలా ఉత్సాహంగానూ ఆనందంగానూ కనిపించారు.

పాకిస్తాను ఏమైనా దురాక్రమణమళ్ళీ చేస్తే దానిని ఎదుర్కోవడం, సమాధానం చెప్పడం – యిదే మనం చేసేది. అంతే, మనజవాన్లు చేసిన కృషికి మనం ఆనందించాలి అంటే సమస్యలను ముందు చూపులేకండా చూసి ఆయుధాలను సమకూర్చుకోవడంలోనూ, సైనికులకు శిక్షణ యివ్వడంలోనూ అలక్ష్యాన్ని చూపించడం కాదిది నిజానికి ప్రతిరోజూ ప్రతిగంటా మనకుచాలా విలువైనది. మనవైమానికబలం, సైన్యం ఇంకా స్వయం సమృద్ధం కాలేదు తమరక్షణ బలాన్ని పటిష్టం చేసుకోవడానికి అవి ఇంకా కృషిచేస్తున్నాయి. పాకిస్తాన్ తీవ్రమైన సన్నాహాలు చేస్తున్నది ఎందుకొరకో నాకు తెలియదు. కాని ఏమైనా, ఆయుధాలను మందుగుండు సామగ్రిని సంపాదించడానికి అది ప్రయత్నిస్తున్నది, అధికసంఖ్యాకులైన దుండగీండ్రకు పాకిస్తాన్ శిక్షణ ఇస్తున్న సంగతిగూడ అందరికి తెలిసిందే మనకుచెందిన కాశ్మీరు భూభాగంలో వేలమందికి శిక్షణ యివ్వబడుతున్నది ఇంతకుముందు చేసినట్లుగా, ఆయుధాల సరఫరాలో పాకిస్తానుకు సహాయం చేయడానికి అగ్రరాజ్యాలు ప్రయత్నంచేయడంలేదని నేను ఆశిస్తున్నాను, పాకిస్తానుకు సరఫరాచేయబడిన ఈ ఆయుధాలు చైనాకు వ్యతిరేకంగా కాకుండా భారతదేశంమీదనే ప్రయోగింపబడుతాయని మనం నిరసననుగూడ తెలిపాం ఇది నిజమైన విషయంగా నిరూపితమైంది గనుక ఒక వేళ అమెరికా పాకిస్తాన్‌కు తిరిగి సహాయం చేయడానికి ప్రయత్నించితే అది ఎంతమాత్రం సమంజసం కాబోదు నాకు తెలిసినంతవరకు, పాకిస్తాన్‌కు అమెరికా యేమీ సరఫరా చేయడంలేదు, ఇకముందుగూడా వారు యేమీ యీయరనే నేను గట్టిగా ఆశిస్తున్నాను ప్రస్తుతం యుద్ధవిరమణ జరిగింది, అయితే తరుచుగా యుద్ధవిరమణకు విఘాతం కలుగుతున్నప్పటికి మనం ఆ పరిస్థితిని యెదుర్కొనవలసిందే మన భూభాగంలోనికి పాకిస్తాను తిరిగి చొచ్చుకొని వస్తే మనం దానిని యెదుర్కొని వారిని త్రిప్పికొట్టవలసిఉంటుదన్న విషయంగూడ స్పష్టమైనదే. యుద్ధవిరమణకాలంలో ఏటువంటి సంఘర్షణలను, తగాదాలను మనం కోరడంలేదు, అందువలన మనదేశంలోనికి చొచ్చుకొని రాకుండా ఉండాలని పాకిస్తాన్‌కు విజ్ఞప్తిచేస్తున్నాను మనంచాలా విశ్వసనీయంగా యుద్ధవిరమణ షరతులకు కట్టుబడిఉంటాం మొదట యుద్ధవిరమణ స్థిరపడాలని తరువాత సేనల ఉపసంహారణ విషయం ఆలోచించాలని నేను ఇంతకు ముందు సూచించాను. ఈ దృష్టితోనె నేను ఉన్నత కార్యదర్శికి లేఖ వ్రాసాను కాని ఇటీవలి తీర్మానంలో భద్రతాసమితి వెల్లడించిన అభిప్రాయాలకు అనుగుణంగా, సేనల ఉపసంహారణ విషయంగూడ ఆలోచించి చర్చించడానికి మనం అంగీకరించాం

కాని, తిరిగి, ఇదంతా పాకిస్తాను వైఖరిమీద ఆధారపడి ఉంటుంది ఒక వేళ అది గనుక సహకరించి సహాయకారిగా ఉంటే మనం నిశ్చయంగా సహకరించి సహాయకారిగా ఉంటాం రెండుదేశాలకు సంతృప్తికరంగా సేనల ఉపసంహారణను గురించి చర్చించడానికి మనకు సాధ్యమైనంతవరకు ప్రయత్నం చేయగలం ఒకవేళ వాళ్ళుగనుక ఛాంబ్ సెక్టరునుండి ఉపసంహరించితే సహజంగానె లాహోరు, సియాల్‌కోట సెక్టర్లనుండి ఉపసంహరించే విషయం మనం ఆలోచించగలం- కాని ఛాంబ్ సెక్టర్నుండి పాకిస్తాను ఉపసంహరించదలచుకోకపోతే మనం యేం చేయవలసిందిమనకుస్పష్టంగా తెలుసు. మనకు సంబంధించినంతవరకు మనం లాహోర్, సియాల్‌కోట సెక్టర్లనుండి ఉపసహరించడం జరగదు.

సేనల ఉపసంహారణ ప్రశ్న క్లిష్టమైనది, ఈ క్లిష్టతను మరింత యెక్కువ చేసే విషయాలను వేటిని నేను చెప్పదలచుకోలేదు నేను మన పక్షాన చెప్పినట్లు

ఉపసంహారణ సమస్యను పరిష్కరించడానికి అవసరమయిన సహకారాన్ని మనం అందించగలం. కాని ఒకవేళ పాకిస్తాన్ గనక సరిగా వ్యవహరించకపోతే, నే నింతకుముందు చెప్పినట్లు, మనమార్గం స్పష్టమైనదే మరియు మనం యేకపక్ష చర్యను దేనిని తీసుకోలేం. ఇది పాకిస్తాన్, భారతదేశం రెండూ కలిసిచేయవలసినవని అంతాఒకేసారి చేయవలసినది

రాజకీయ చర్చలను గురించిగూడ మాటలు వినబడుతున్నాయి, అయితే, కనీసం ప్రస్తుతానికైనా, భద్రతామండలి తీర్మానం యిందుకొరకు ఒత్తిడిచేయడం లేదు రాజకీయ సమస్యకు సంబంధించినంతవరకు, మనం మన విధానాన్ని అసందిగ్ధంగా స్పష్టంచేశాం

దాదాపు ప్రతిరోజు సంఘర్షణలు జరుగుతున్నాయి ప్రజలమీద దాడులుజరుగుతున్నాయి. ప్రజలు చంపబడుతున్నారు. అయినా- నే నింతకుముందు చెప్పినట్లు యిదిలా ఉన్నప్పటికి మేం కలుసుకోవాలని సూచించితే - నేను కాదు అని అనని చెప్పాను, ఎందుకంటే ఒకరితో ఒకరు కలుసుకొనడాన్ని, మాట్లాడడాన్ని మనం కాదనగూడదు అయినప్పటికి జమ్మూ కాశ్మీరు ప్రశ్న — దాని రాజకీయ స్థానానికి సంబధించినంత వరకు జమ్మూ కాశ్మీరు భారతదేశంలోని అంతర్భాగమని, అది అంతర్భాగంగానె సర్వదా ఉండగలదని నేను సంపూర్ణంగా స్పష్టం చేశాను, తిరిగి చేస్తున్నాను. జమ్మూ కాశ్మీరుకు సంబంధించినంతవరకు, పాకిస్తాన్‌కు యీ విషయంలో యేమాత్రం ప్రమేయంలేదు జమ్మూ కాశ్మీరు భారతదేశంలోని అంతర్భాగం, అది మిగిలిన రాష్ట్రాలవలె అంతర్భాగంగా కొనసాగగలదు అంతరంగిక ఇబ్బందులు ఉండవచ్చు. కాని అంతరంగిక ఇబ్బందులు దాదాపుగా అన్ని రాష్ట్రాల్లోను ఉన్నాయ్. వివిధరాష్ట్రాల్లో మనం చర్య తీసుకోవాల్సి ఉన్నది కేరళలో యేదో వొకచర్య తీసుకోవలసి వచ్చింది అందువల్ల యే విదేశమో లేక అంతర్జాతీయ సంస్థోవచ్చి జోక్యం కల్గించుకొని పరిస్థితులను చక్కదిద్దాలని అర్థంకాదు. జమ్మూ కాశ్మీరు సమస్యకు సంబంధించినంతవరకు నేను భారతప్రభుత్వ వైఖరిని సుస్పష్టం చేశాను, ఈ సంగతి తెలిసిన తరువాత గూడ, యేదేశమైనా మమ్మల్ని కలుసుకొమ్మని, మాట్లాడుకొమ్మని సలహాయిస్తే నేను దానికి అభ్యంతరం చెప్పను అయితే ఫలితం యెలాగుంటుందో నేను ఖచ్చితంగా చెప్పలేను

ఈనాటి యీ నాగరిక ప్రపంచంలో, ఇస్లాం రక్షణకొరకు పాకిస్తాన్ ఒక మత పూరిత పోరాటాన్ని జరుపుతుండడము, ప్రొద్దుటినుండి సాయంత్రం వరకు మనను కాఫర్లని — మతరహితులు — దూషించుతుండడము దురదృష్టకరము, యిదే పరిస్థితి గనుక కొనసాగితే భవిష్యత్తులో మన సంబంధాలను బాగుపరచగల చర్యలను తీసుకోవడం యెలా సాధ్యమో నాకు తెలియదు పాకిస్తాన్ - భారత దేశాలమధ్యగల ముఖ్యమైన సమస్యల పట్ల మన దృక్పథాలలో నిజానికి ప్రాతిపదిక విభేదం ఉన్నది చైనా విషయంలో గూడ యిదే పరిస్థితి, బహుశ అందు చేతనే మనకు వ్యతిరేకంగా చైనా, పాకిస్తాన్‌లు చేతులు కలపగలిగినవి మన దేశంలో ఒక్కటి కాదు, దాదాపుగా పన్నెండు విభిన్న మతాలున్నవి, స్వాతంత్ర్యానికి ముందు, అటుపిమ్మట, అన్ని మతాలకు సమానవకాశాలు దొరకవలెనన్నదే మన విధానం అయి ఉన్నది విభిన్న మతాలలో విశ్వాసం ఉన్నవారంతా సమాన స్థాయికలిగిన పౌరులు, వారికి సమానమైన హక్కులున్నవి, వారంతా మన దేశపు అభివృద్ధిలో పాల్గొనాలి. కాని పాకిస్తాన్‌లో అల్ప సంఖ్యాక వర్గాలవారు రెండవతరగతి పౌరులుగా వ్యవహరించబడడము దురదృష్టకరము లక్షల మంది అల్పసంఖ్యాక వర్గాలు హిందువులేగాక క్రైస్తవులు, బౌద్ధులు వేలమంది తూర్పు పాకిస్తాన్ నుండి వచ్చినారు వారు కాందిశీకులుగా భారతదేశంలో జీవిస్తున్నారు.

మన విభిన్న ఆదర్శాలవల్ల, విభిన్న ప్రభుత్వతీరులవల్ల చైనా చికాకు పడుతుతున్నది యుద్ధ నీతిలో నమ్మకం ఉన్న దేశం చైనా, తన ఆదర్శాలను యితర దేశాలపై రుద్దాలని వాంఛిస్తున్నది ఇది మనం అనుసరించే విధానాలకు వ్యతిరేకమైనది. అనేక విభిన్న విధానాలను అనుసరించే యు.ఎస్ ఎ, యు.ఎస్.ఎస్.ఆర్, వంటి దేశాలు సహితం పరస్పరం శాంతియుతంగా జీవించగలుగుతామనే నిర్ణయానికి వచ్చి, శాంతియుత సహజీవన విధానానికి రెండు దేశాలు దోహదం చేస్తున్నాయి

ఈ విధంగా చైనా రాజ్యవిస్తరణ కాంక్షతో వ్యవహరిస్తున్నది. భారత దేశం వారి జీవిత విధానాలను, కార్య విధానాలను అంగీకరించి వారిమార్గాన్నే అనుసరించాలని చైనా భావిస్తున్న పక్షంలో చైనా మనను బెదిరింపులతో భయపెట్టలేదనీ, మాకు యిష్టమైన రీతిలో మా పనులను నిర్వహిస్తామనీ మా జీవిత విధానాలను మేము రూపొందించుకుంటామనీ నేను స్పష్టంగా చెప్పదలచాను

చైనా సరిహద్దులోని తూర్పు రంగం లడక్‌లోను పశ్చిమ రంగం సిక్కింలోను కొన్ని సంఘటనలు జరుగుతున్నాయి. అదేవిధంగా పాకిస్తాన్ సరిహద్దులలో కూడ కొన్ని సంఘటనలు జరుగుతున్నాయి ఇవేమీ శుభసూచకాలుకావు. ఎటువంటి విపత్కర పరిస్థితి సంభవించినా ఎదుర్కోవడానికి మనం సర్వసన్నద్ధులమై ఉండాలి మనం మన దేశంలో ఆర్థిక పటిష్టతను సాధించాలి ఎందుకంటే సరిహద్దులలో మన సాయుధ దళాలు ప్రాణాలొడ్డి పోరాడడంతో సరిపోదు వారు బలిష్టులేకావచ్చు, అంత మాత్రాన దేశమంతా బలహీనంగా ఉన్నప్పుడు వారు బలిష్టంగా నిల్వలేరు, ఆహారం అతిముఖ్యమైన విషయం. మీ సమయాన్ని యింకా ఎక్కువ తీసుకోలేను ఆహారానికి సంబంధించినంతవరకు మనం అతిక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నాము. దేశమంతటా దాదాపు అనావృష్ట పరిస్థితి ఏర్పడింది ఈ క్లిష్టపరిస్థితిని ఎదుర్కోవడానికి సాధ్యమైనంత తీవ్ర కృషిచేసి

వ్యవసాయోత్పత్తులను అధికం చేయడానికి పాటుపడాలి.

ప్రతి ఒక్కరైతు అధికోత్పత్తికి కృషి చేసే విధంగా ప్రోత్సహించడం చాలా అవసరం ఉత్పత్తిని అధికం చేయడమే కాదు, మిగులు ధాన్యాలను గరిష్ట పరిమితిలో విక్రయించేలా చేయాలి

తగిన విధంగా సమానరీతిలో పంపిణీ జరగాలి యీ దృష్ట్యా బియ్యంమిల్లుల వారు, టోకువర్తకులు, రైతులు మొత్తం దేశం అవసరాలను దృష్టిలో ఉంచుకుని తమబాధ్యతలను నిర్వహించాలి

మనరక్షణ అవసరాలనిమిత్తం రూపాయలు, విదేశమారకం రూపంలో అవసరమైన నిధులను సమకూర్చుకోవాల్సి ఉన్నది రక్షణ అవసరాలకు సంబంధించినంతవరకు మనఖర్చులు పెరిగిన విషయం అందరికీ తెలిసిందే అందుకు తగిననిధులను కేటాయించాలి అందుకుమీరు అన్ని విధాల సహాయపడాలి సేవింగ్స్ రూపంలోను రక్షణరుణాలలోను, ఇతర పథకాలలోను ప్రతిఒక్కరూ మదుపుపెట్టాలి. పొదుపు ఉద్యమంద్వారా తగిన నిధులను సమకూర్చినందుకు ముఖ్యమంత్రికి, మద్రాసు ప్రభుత్వానికి నా కృతజ్ఞతలు తెల్పుతున్నాను, ఈ విషయంలో ఇంకా సువ్యవస్థిత మార్గాలను అవలంబించి విస్తృత ప్రాతిపదికపై అమలుజరుపాలి. ఇదికొద్దికాలంలో తీరేసమస్యకాదు దీర్ఘకాలిక ప్రాతిపదికపై వ్యవహరించాలి. సరే, ఇది మన రూపాయల వనరులకు సంబంధించిన విషయం అయితే నేను లోగా ప్రస్తావించినట్లు మనకు విదేశమారకం ద్రవ్యం చాలా అవసరం. మనకు ఎక్కడినుండి ఎటువంటి సహాయం లభించదు అంటే ఆయుధాలు, ఆయుధ పరికరాలు మనకు ఉచితంగా లభించవనే నేను చెప్పడం వాటికి మనం మూల్యం చెల్లించాల్సి ఉంటుంది డబ్బు చెల్లించినప్పటికీ ఇంతవరకు ఏదేశాలనుండి మనకూ ఆయుధాలు లభించాయో వారినుండి ఇప్పుడు అవి సరఫరా అయ్యే సూచనలులేవు

అందువల్ల ఇతరచోట్లనుండి కొనుగోలు చేయడానికి వీలుగా అధిక మొత్తంలో విదేశమారక ద్రవ్యం మనకు ఉండడం చాలా అవసరం సాధ్యమైనంతవరకు స్వశక్తిని పెంపొందించుకునే ప్రయత్నంచేయాలి ఇంతవరకు దిగుమతి చేసుకుంటున్న వస్తువుల స్థానంలో ప్రత్యామ్నాయవస్తువులనుకనిపెట్టడంలో మన విజ్ఞానశాస్త్రజ్ఞులు, సాంకేతికనిపుణులు తమ శక్తియుక్తులను వినియోగించాలని మనం కోరుతున్నాము ఈ కారణంగా బంగారం సేకరణ పథకాలను ప్రవేశపెట్టాము. మనం సేకరించే బంగారం ప్రాతిపదికగా ఇతర మార్కెట్లనుండి మనం కొనుగోలు చేయగలుగుతాము కాబట్టి ప్రతికుటుంబం యీ పథకాలలో సాధ్యమైనంత బంగారాన్ని మదుపుపెట్టాలని నేను కోరుతున్నాను. ఉదాహరణకు ఆవడిలో మనం టాంకులను తయారుచేయనున్నాము. బహుశా ఉత్పత్తి త్వరలోనే ప్రారంభం కావచ్చు అయితే ఇంకాకొన్ని భాగాలను, అనుబంధ పరికరాలను దిగుమతి చేసుకోవాల్సి ఉన్న పక్షములో మనం ఏం చేయాలి? మనం బంగారం యివ్వలేము కాబట్టి మౌనంగా యేమీ చెయ్యకుండా కూర్చుంటామా? ఆ పరిస్థితులలో రక్షణ ఉత్పత్తులు సాధించడం సాధ్యంకాదు మనం టాంకులను ఉత్పత్తి చేయలేనిస్థితిని అపాదించు కుంటామని నేను అనుకోవడంలేదు ఇటువంటి స్థితి దాపురించకుండా మీరు కృషిచేస్తారని నేనుభావిస్తున్నాను. ఈస్థితిని మీరు సహించరు విదేశమారక ద్రవ్యాన్ని సమకూర్చుకోవడానికి బంగారం ఎంత అవసరమో వివరించడానికే నేను యీ చిన్న ఉదాహరణను మీకు చెప్పాను.

నేను వెళ్ళిన ప్రతిచోటా భారతదేశమంతా ఒకటేననే భావం గోచరిస్తున్నది అంతేకాదు దేశస్వాతంత్ర్య సమగ్రతల పరిరక్షణకు ఎంతటి మూల్యానైనా చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని దేశప్రజలు ముక్తకంఠంతో తమ ద్రుఢ సంకల్పాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆ భావాన్నే యిప్పుడు యిక్కడ మద్రాసు ప్రజలలో నేను చూస్తున్నాను. వారందరికీ నా అభినందనలు తెలియజేస్తున్నాను.

పాకిస్తాన్ ఎంతో నిరాశతో కృంగిపోతున్నది దానికి నేను విచారిస్తున్నాను. అయితే మనం చేయగలిగిందేమీలేదు. భారతదేశంపై దాడిచేసిన మరుక్షణంలో యీదేశంలో అనైక్యత ప్రబలి ఛిన్నాభిన్న మౌతుందనీ, మనలోమనం తగువులాడుకుంటామనీ రాష్ట్రాలమధ్య కీచులాటలు కలుగుతాయనీ వారు భావించారు ఇది పూర్తిగా అసత్యమని రుజువు అయింది మన ఐక్యతను మనం కాపాడుకున్నాము వివిధ కులాలు వర్గాలు చేయి చేయి కలిపి ఒక్కమనిషిగా నిలిచినారు. మన సైనికదళాలు సంయుక్తంగా పరస్పర సహాయ సహకారాలతో వ్యవహరించినతీరును లాహోరు, సియాల్కోట రంగాలలో చూచి నేనెంతో సంతోషించాను మన సైన్యంలో హిందువులు, సిక్కులు, మహమ్మదీయులు, క్రైస్తవులు, పారశీకులు అన్ని వర్గాలకు, కులాలకు చెందినవారు అధికారులుగా, జవానులుగా ఉండి కలిసి కట్టుగా ఐక్యతతో తమ విధిని నిర్వహిస్తున్నారు దేశం మొత్తంలో కూడ అదే దృశ్యం కనిపిస్తున్నది దేశం యీవిధంగా చేసిందని నాకు తెలుసు ఇది మనందరికీఎంతో సంతృప్తిని, సంతోషాన్ని కలుగజేసింది. భవిష్యత్తులోకూడ యీ విధంగానే సమైక్యత్తో వ్యవహరిస్తామని నేను ఆశిస్తున్నాను

మనం దురాక్రమణ చర్యలు తీసుకోలేము భవిష్యత్తులో కూడ ఆవిధంగా చేయాలని తలచడం లేదు మహోన్నత లక్ష్యాలైన సత్యం, ధర్మంకొరకు మనం పోరాడుతున్నాము మన స్వాతంత్ర్య, సార్వభౌమాధికారాలను, దేశ సమగ్రతను కాపాడుకోవడం చాలా అవసరం దాని కొరకు మన జవానులు తమ విద్యుక్త ధర్మాన్ని నెరవేరుస్తారు. సరిహద్దులలో వారు తమ బాధ్యతలను నిర్వహిస్తున్నారు వారికి బాసటగా నిలిచి మన బాధ్యతలను మనం నెరవేర్చుదాము విజయాన్ని సాధించుదాము దేశగౌరవ ప్రతిపత్తులను యినుమడింపచేద్దాము. ✱

ప్రభుత్వ నిర్ణయాలు

* ఎస్టేట్లలో ఉన్న, ప్రభుత్వం తన స్వాధీనం చేసుకోనటువంటి, 1488 చిన్న చెరువుల - వాటిక్రింది ఆయకట్టు 26000 ఎకరాలు - మరమ్మతుకొరకు రూ. 10 లక్షలను కేటాయించడానికి నిర్ణయం జరిగింది.
* భూసార పరిరక్షణ కార్యక్రమాలకొరకు, ప్రత్యేకించి కాటక ప్రాంతాలలో, రూ. 10 లక్షలను యివ్వడానికి నిర్ణయించబడింది. ఇది సాధారణమైన బడ్జెటు మరియు ప్రణాళికా మొత్తాలకు - భూసార పరిరక్షణకొరకు — అదనంగా కేటాయించబడుతున్నది. భూసార పరిరక్షణ కార్యక్రమాలను సత్వరంగా అమలుపరచవలసినదిగా వ్యవసాయశాఖ డైరెక్టరును ప్రభుత్వం ఆదేశించింది.

ముఖ్య వార్తలు

రాష్ట్రంలో

నవం 25 ఆంధ్రప్రదేశ్ విధానసభ విశ్వ విద్యాలయ సవరణ బిల్లును ఆమోదించింది.

నవం 27 ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకం పన్ను సవరణ బిల్లును రాష్ట్ర శాసనమండలి ఆమోదించింది

డిశం 3 ఆంధ్ర విశ్వవిద్యాలయ వ్యవహారాల విచారణ సంఘం నివేదికను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శాసనసభ ఎదుట వుంచారు

డిశం 11 ప్రధాన మంత్రి హైదరాబాదు విచ్చేశారు రామచంద్రపురములోని భారత్ భారీ విద్యుత్పరికరాల కర్మాగారంలో హెవీపవర్ ఎక్విప్‌మెంట్ ప్లాంటుకు ప్రధాని ప్రారంభోత్సవంచేశారు

డిశం 12 ప్రధాని నాగార్జున సాగర్, రాజమండ్రి, విశాఖపట్టణాలను సందర్శించారు

డిశం 15 రాష్ట్రంలోని గ్రామీణ స్వచ్ఛంద సేవాదళ సభ్యుల తొలి శిక్షణ కేంద్రానికి బొలారంలోని ఇ ఎం ఇ కేంద్రంలో ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు

డిశం 16 నేపాలు రాజు మహేంద్ర, రాణి రత్న ఒక రోజుపాటు పర్యటించడానికై విశాఖపట్టణం విచ్చేశారు

డిశం 18 ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పేథాలజిస్ట్స 15వ వార్షిక సమావేశం గుంటూరులో ప్రారంభించబడింది

డిశం 20 ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ 31వ వార్షిక సమావేశానికి గవర్నర్ ప్రారంభోత్సవం చేశారు

భారత దేశంలో

నవం 21 కొత్తఢిల్లీ దగ్గరగల ఇంద్రపురి బారేజివద్ద సోనే నదిపై భారత దేశంలోకెల్ల పొడవయిన బారేజికి కేంద్ర హోంమంత్రి ప్రారంభోత్సవం చేశారు.

నవం 25 భారతదేశంలో 25 రోజులపాటు అధికార పర్యటన నిమిత్తమై విచ్చేసిన నేపాలు రాజదంపతులు కొత్తఢిల్లీ చేరుకున్నారు

1965 సం॥ పు ఇండియన్ స్టాంప్స (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లుకు రాష్ట్రపతి ఆమోద ముద్ర వేశారు

నవం 28 బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి బొంబాయిలో పరమపదించారు

నవం 30 కొత్త ఢిల్లీలో బాలల పుస్తక నిధి భవనానికి సంబంధించిన నెహ్రూ హౌస్‌కు రాష్ట్రపతి ప్రారంభోత్సవం చేశారు

డిశం. 10 లోకసభ నిరవధికంగా వాయిదా పడింది.

డిశం 16 భారత భూభాగంలోకి చొచ్చుకుని వచ్చిన పాకిస్తాన్ ఆస్టర్ విమానాన్ని ఒక ఐ ఏ ఎఫ్ విమానం అమృత్‌సర్‌కు నైరుతి దిశగా ఎనిమిది మైళ్ళ దూరములో కూల్చివేసింది

విదేశాలలో

డిశం 9 రష్యా అధ్యక్ష పదవికి అనాస్తస్ మికొయాన్ రాజీనామా చేశారు. నికొలాయ్ పోడ్ గోర్నీ రష్యా అధ్యక్షుడుగా పదవీ స్వీకారం చేశారు.

డిశం 10 స్టాక్‌హోమ్‌లో స్వీడన్ రాజు గస్టఫ్ అడాల్ఫ ఏడు నోబుల్ బహుమతులు ఇచ్చారు —

డిశం 15 అమెరికా వ్యోమగాములు జెమిని_6, జెమిని_7లలో తొలిసారిగా బైటి వాతావరణంలో నిర్ణయించుకున్న సంకేత స్థలంలో కలుసుకున్నారు.

తూర్పు పాకిస్తానులోని కాక్సెస్‌బజార్, చిట్టగాంగ్ తుఫానుదెబ్బకుగురయ్యాయి.

డిశం. 16 నైస్‌లో సోమర్‌సెట్ మామ్ కన్నుమూశారు

డిశం 17 ఇంగ్లండుతో దౌత్య సంబంధాలను యు ఎ ఆర్ తెగత్రెంపులు చేసుకుంది

డిశం 18 నికోసియాలో జనరల్ తిమ్మయ్య పరమపదించారు

డిశం 20 మూడురోజులపాటు అధికార పర్యటన నిమిత్తం ప్రధాని శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి రంగూన్ చేరారు.

ఫ్రాన్స అధ్యక్షుడుగా మరో ఏడేళ్ళ పాటు డిగాల్ ఎన్నికయ్యారు.

Edited & Published by the Director of Information and Public Relations, Andhra Pradesh, Hyderabad
Printed at YUVA PRESS, Public Garden Road, Hyderabad.

"ఆంధ్రప్రదేశ్" క్యాలెండరు-1966

శలవులు చిన్న అంకెలలో సూచింపబడినవి

	జనవరి					ఫిబ్రవరి					మార్చి				
ఆది	30	2	9	16	23		6	13	20	27		6	13	20	27
సోమ	31	3	10	17	24		7	14	21	28		7	14	21	28
మంగళ		4	11	18	25	1	8	15	22		1	8	15	22	29
బుధ		5	12	19	26	2	9	16	23		2	9	16	23	30
గురు		6	13	20	27	3	10	17	24		3	10	17	24	31
శుక్ర		7	14	21	28	4	11	18	25		4	11	18	25	
శని	1	8	15	22	29	5	12	19	26		5	12	19	26	

	ఏప్రిల్					మే					జూన్				
ఆది		3	10	17	24	1	8	15	22	29		5	12	19	26
సోమ		4	11	18	25	2	9	16	23	30		6	13	20	27
మంగళ		5	12	19	26	3	10	17	24	31		7	14	21	28
బుధ		6	13	20	27	4	11	18	25		1	8	15	22	29
గురు		7	14	21	28	5	12	19	26		2	9	16	23	30
శుక్ర	1	8	15	22	29	6	13	20	27		3	10	17	24	
శని	2	9	16	23	30	7	14	21	28		4	11	18	25	

	జూలై					ఆగస్టు					సెప్టెంబరు				
ఆది	31	3	10	17	24		7	14	21	28		4	11	18	25
సోమ		4	11	18	25	1	8	15	22	29		5	12	19	26
మంగళ		5	12	19	26	2	9	16	23	30		6	13	20	27
బుధ		6	13	20	27	3	10	17	24	31		7	14	21	28
గురు		7	14	21	28	4	11	18	25		1	8	15	22	29
శుక్ర	1	8	15	22	29	5	12	19	26		2	9	16	23	30
శని	2	9	16	23	30	6	13	20	27		3	10	17	24	

	అక్టోబరు					నవంబరు					డిసెంబరు				
ఆది	30	2	9	16	23		6	13	20	27		4	11	18	25
సోమ	31	3	10	17	24		7	14	21	28		5	12	19	26
మంగళ		4	11	18	25	1	8	15	22	29		6	13	20	27
బుధ		5	12	19	26	2	9	16	23	30		7	14	21	28
గురు		6	13	20	27	3	10	17	24		1	8	15	22	29
శుక్ర		7	14	21	28	4	11	18	25		2	9	16	23	30
శని	1	8	15	22	29	5	12	19	26		3	10	17	24	31

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార పౌరసంబంధాలశాఖ డైరెక్టర్ అభినందనలతో

